SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55. సంచిక 172

విజయవాడ, ఆదివారం 22—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం *** 10 పుటలు : 15 పైసలు



సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగులు అందరిపైనా కఠిన చర్యలు

శాశ్వతసిబ్బందిపైనుంకటిసర్వీసు రద్దు: తాత్కాలికోద్యోగులబర్తరఫ్

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం : మందకొడిగా పనిచేసే వారిపై కూడా చర్య

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21.

సెప్టెంబరు 19 వ తేదీన జరిగిన సమ్మె సమయంలో కార్యాలయాలకు హాజరు కానటువంటి తాత్కాలిక ఉద్యోగులపైనను, శాశ్వత ఉద్యోగులపైనా కఠినతర చర్యలు గైకొనాలన్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కేంద్ర మంత్రివర్గంలోని ఆంతరంగిక వ్యవహారాల ఉపసంఘం నేడు ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన జరిపిన ప్రత్యేక సమావేశంలో యీ తుది నిర్ణయం గైకొన్నారు.

మంత్రివర్గ ఉపసంఘం గైకొన్న నిర్ణయం ప్రకారం సమ్మెలో పాల్గొన్న శాశ్వతస్థానాలలో వున్న కేంద్ర ఉద్యోగులు యింతవరకువున్న సర్వీసును, తత్సంబంధమైన లాభాలను కోల్పోతారు. సమ్మెలో పాల్గొన్న తాత్కాలిక ఉద్యోగులకు ఒక నెల నోటీసుగాని జీతంగాని యిచ్చి బర్తరఫ్ చేస్తారు.

సమ్మెసమయంలో అరెస్టు అయిన ఉద్యోగులను సస్పెండు చేస్తారు లేదా ఆ యా శాఖలద్వారా చర్యలు తీసుకొంటారు.

విదేశాలైన ఉద్యోగులను ఆటంకపర్చిన వారిపైననూ, ఒత్తిడి తెచ్చినవారిపైనను కటినచర్య తీసుకొనాలని ఆ యా శాఖాధిపతులను ఆదేశించాలనిగూడా కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. వారిని సస్పెండు చేయుటానికీ, పోలీసులకు అప్పచెప్పటానికీ అధికారులకు అధికారం యిస్తారు.

ఇదివరకు యిచ్చిన ఆదేశాలను అధికారులు యథాతథంగా అమలు చేయాలని ఉపసంఘం నిర్ణయించినదని అధికారవర్గాలద్వారా తెలస్తున్నది. (యు. ఎన్. ఐ)

మందకొడితనం ఉద్యమంలో పాల్గొన్నా, యితరులను ప్రోత్సహించినా కటినచర్యలు తీసుకొనబడతాయని దేశవ్యవహారాలశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సు ప్రకారం అత్యవసర సర్వీసులలో ఏ ఉద్యోగి అయినా వోవర్‌టైమ్ పనిని నిరాకరించటం నేరం అవుతుంది. (యు. ఎన్. ఐ)

—:o:—

కామనెల్తు ప్రజల వలస సమస్య

బ్రిటిష్ విదేశాంగ మంత్రితో ప్రధాని ఇందిరాగాంధి చర్చలు

లండన్, సెప్టెంబరు 21: భారతప్రధాని శ్రీమతిఇందిరాగాంధి న్యూయార్క్‌వెడుతూ యిక్కడకు వచ్చారు. ఇక్కడ హీత్రో విమానాశ్రయంలో రెండున్నర గంటల సేపు ఆగి నప్పుడు శ్రీమతిఇందిరాగాంధి బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ మైకేల్ స్టీవర్ట్‌తో 30 నిముషాలసేపు చర్చలు జరిపారు.

"ఇవి లాంచన ప్రాయమైన చర్చలు కావు. ఏ విషయాన్ని గురించీ మేముతొలుగా చర్చించలేదు" అని వారు అన్నారు.

కశ్మీర్ సమస్యనుగురించి చర్చించారా అని అడుగగా లేదన్నారు.

వలస సమస్య గురించి చర్చించారా అని అడుగ్గా పూరకే ప్రస్తావించా మన్నారు.



బందరు సమీపంలో బస్సు చెట్టుకుఢీకొనినలుగురిమృతి

పిల్లలు సహా 50 మందికి గాయాలు : మరో నలుగురి పరిస్థితి ప్రమాదకరం

(స్వకీయ విలేఖరి)

బందరు, సెప్టెంబరు 21: నేటి మధ్యాహ్నం 2 గంటలకు గూడూరు నుండి బందరు కోటకు వస్తున్న సిటీబస్సు, స్టీరింగ్‌రాడ్ వూడి చెట్టుకు గుద్దుకొనడంతో బస్సులోని ప్రయాణికులంతా రక్తమడుగులో స్పృహ తప్పి పడిపోయారు. ప్రమాదం జరిగినవోట ఒక స్త్రీ చనిపోయింది.

బందరు పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వై.వి. రాఘవరావు నాయకత్వంలో యువకులు వచ్చే బస్సును ఆపి, క్షతగాత్రులను బందరు ఆస్పత్రికి సంపారు. బందరునుంచి అంబులెన్సు కూడా తెప్పించి, ప్రమాద పరిస్థితిలో ఉన్నవారిని ఆస్పత్రికి చేర్చారు. ఆస్పత్రిలో మరో ముగ్గురు పురుషులు చనిపోయారు.

ఇద్దరు విద్యార్థులతోసహా నలుగురు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు.

క్షతగాత్రులలో 15 మంది స్త్రీలు, 30 మంది పురుషులు, 8 మంది బాలికలు, 6 గురు బాలురు ఉన్నారు. వీరిలో గూడూరు ప్రభుత్వఆరోగ్య కేంద్రం డాక్టరు మహమ్మద్ అబ్దుల్ సమ్మద్ కూడా ఉన్నారు. క్షతగాత్రులంతా తీవ్రగాయాలకు లోనైనవారే.

ఆస్పత్రిలో చేర్చుకోబడిన వారిలో చాలా మంది స్పృహలో లేరు. స్పృహలో ఉన్నవారు మూలుగుతూ బంధువులకోసం ఎదురు చూస్తున్నారు. స్పృహలో ఉన్న బాలబాలికల ఆక్రందనలతో తల్లిదండ్రులకోసం ఎదురు చూస్తున్నారు.

ఇలాంటి సంఘటన బందరు చరిత్రలోనే ఎరగనిది చెబుతున్నారు.

ఆస్పత్రిలో చేర్చుకోబడ్డవారు 50 మంది అని ఆస్పత్రి అధికారి డా. ఫెయిజు చెప్పారు.

క్షతగాత్రులను చూచేందుకు వచ్చేవారి సంఖ్య పెరిగిపోయి, వైద్యులు చికిత్స చేయడానికి అంతరాయం కలుగుతున్నందున పోలీసుకాపలా ఏర్పాటు చేశారు.

బస్సు కెపాసిటీ డ్రైవరు, కండక్టరులో సహా 43 మందే. కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, జిల్లా పోలీసు అధికారి శ్రీ ఆర్. ప్రభాకరరావు, ఎం. ఎల్. ఎ. శ్రీ బి. నిరంజనరావు, ఎం. ఎల్. సి. శ్రీ గుంటూరు బాపనయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీ సన్నాం వేణుగోపాలరావు, ఆస్పత్రికి వచ్చారు.

నవంబరు 17న బెంగాల్లో ఎన్నికలు

ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 21 : పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు వచ్చే నవంబరు 17వ తేదీ ఆదివారం నాడు జరుగుతాయని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ వర్మ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన తర్వాత వచ్చే నవంబరులో ఎలాంటి ఇబ్బందినడ నవసరం లేకుండా ఎన్నికలు నిర్వహించవచ్చునని తాను బహిరంగా అభిప్రాయ పడ్డానన్నారు.

రాష్ట్రాల మధ్య బియ్యం రవాణాపై ఆంక్షలు

వచ్చే ఏడాది కూడా కొనసాగే సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

బియ్యం అంతరరాష్ట్ర రవాణాకు సంబంధించి, ప్రస్తుతం ఉన్న నిర్బంధాలు కనీసం మరో ఏడాదిపాటు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అధ్యక్షతను యీ నెల 23, 24 తేదీలలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో యీ విషయంపై చర్చ జరుగుతుంది.

1968—69 ఖరీఫ్ పంటల ధరల విధానానికి సంబంధించి, వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణయిక సంఘం నివేదికను పరిశీలించడంతోపాటు యీ సమావేశం ప్రస్తుత ఆహార విధానాలను సమస్యలను సమీక్షిస్తుంది.

ప్రస్తుత ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నందువల్లను, అవాంతర నిల్వల లక్ష్యాన్ని పూర్తిగా సాధించ లేక పోయినందువల్లను నిర్బంధాలను సడలించే విషయమై కేంద్ర ఆహార శాఖ యిప్పుడు తిరోగమన దృక్పథాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ ఏడాది కనీసం పాక్షికంగానయినా ఈ నిర్బంధాలను సడలించాలని క్రిందటి ఏడాది ఆహార శాఖ భావించింది.

తమ తమ ప్రయోజనాల దృష్ట్యా చాలా రాష్ట్రాలు యీనిర్బంధాలను కొనసాగించడానికి సుముఖంగా ఉన్నందున, ప్రస్తుత ఏకరాష్ట్ర ఆహార మండలాలకు సంబంధించి ఎలాంటి సడలింపునూ యీ సమావేశం సిఫార్సు చేయక పోవచ్చు.

పైగా, గత మార్చిలో పంజాబ్, హిమాచల ప్రదేశ్, కాశ్మీర్, హర్యానా, ఢిల్లీ, రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన విస్తృత గోధుమ మండలాన్ని విడగొట్టాలని పంజాబ్ కోరనున్నట్లుచండీగఢ్ నుంచి వార్తలు వస్తున్నాయి. ఈ విస్తృత మండలం వల్ల తమ రాష్ట్రంలో యిటీవల గోధుమ ధర పెరిగిందని పంజాబ్ భావిస్తోంది.

పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌ల నుంచి మొక్కజొన్న, జొన్న, తెల్లజొన్నరవాణాపై గల నిర్బంధాలన్నిటినీ గత మార్చిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో తొలగించారు. ఇప్పుడీ ధాన్యాలపై ఇతర రాష్ట్రాలకు గల నిర్బంధాలను ఆ రాష్ట్రాలు కోరితే తొలగించవచ్చు.

ఈ ఏడాది ధాన్యాల సేకరణకు సంబంధించి జరిగే చర్చలో మండలాల నిర్బంధాల ప్రస్తావన వస్తుంది. ఈ ఏడు ఖరీఫ్ - రాబీ పంటలలో మొత్తం 80 నుంచి 90లక్షల టన్నుల ధాన్యాలను సేకరించాలని వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం సిఫార్సు చేసింది. మండలాల విధానానికి సంబంధించి యీ సంఘం ఏమీ సిఫార్సు చేయలేదు.

తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్య: ప్రభుత్వగుర్తింపుకోసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 : జాతీయ తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్యను, దానికి అనుబంధంగా ఉన్న తొమ్మిది యూనియన్లకు గల గుర్తింపును భారత ప్రభుత్వం ఉప సంహరించుకున్నది.

చట్ట విరుద్ధమైన సమ్మెలో ఈ సమాఖ్య పాల్గొన్నందుకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన ఏవిషయాన్ని గురించి అయినా ప్రభుత్వంతో మాట్లాడే హక్కును ఈ సమాఖ్య పోగొట్టుకున్నది.

రేవు కార్మికుల సమ్మె ప్రయత్నం

విరమించాలని కేంద్రమంత్రి వి. కె. ఆర్. వి. రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: సెప్టెంబరు 24వ తేదీ అర్ధరాత్రి నుంచి రేవు కార్మికులు తలపెట్టిన సమ్మెను విరమించాలని అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్యకు కేంద్ర రవాణా, నౌకా వాణిజ్య శాఖా మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు విజ్ఞప్తి చేశారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శికి మంత్రి ఒక టెలిగ్రాం పంపుతూ వేతన నిర్ణయిక సంఘం నివేదికపై తుది నిర్ణయం తీసుకొనడానికి ముందు అఖిల భారత స్థాయిలో రేవు కార్మికుల ప్రతినిధులలో ప్రభుత్వం చర్చలు జరపగలదని లోగడ తాను ఇచ్చిన హామీని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ నివేదిక వల్ల ఎదురయే సమస్యలపై పరస్పర ఆమోద ప్రదమైన పరిష్కారంసాధించడానికి ప్రభుత్వం ప్రయత్నించ గలదని కూడా ఆయన చెప్పారు.

రేవు కార్మికుల వేతన నిర్ణాయిక సంఘం నవంబర్‌లో నివేదిక సమర్పిస్తుంది.

—:o:—

అస్సాం అసెంబ్లీ నుంచి ప్రతిపక్షాల వాకౌట్

షిల్లాంగ్, సెప్టెంబర్ 21 : గురువారం నాడు సమ్మె చేసిన కేంద్ర ఉద్యోగులపై అత్యాచారాలకు నిరసనగా అస్సాం రాష్ట్ర శాసనసభనుంచి నేడు ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు.

లాటిన్ అమెరికాతో 'మైత్రికై పర్యటన'

3 వారాలపాటు సౌహార్ద యాత్రకు బయలుదేరుతూ ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబరు 21

'లాటిన్ అమెరికన్ దేశాలకు తాము అనేక రంగాలలో అనేక రంగాలలో సహకారం మైత్రి పెంపొందించు నే ఆశయంతో వెళ్తున్నామని' గత అర్ధరాత్రి తర్వాత ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి విమానం ఎక్కుతూ స్రకటించారు.

ప్రధాని లాటిన్ అమెరికా దేశాలలో మూడు వారాలపాటు సుదీర్ఘాన పర్యటన చేస్తారు. లాటిన్ అమెరికన్ దేశాలలో పర్యటిస్తున్న తొలి భారత ప్రధాని యీమెయే.

"నేను యీ పర్యటనను అవగాహనకోసం స్నేహం కోసం చేస్తున్నాను" అని ఆమె విలేఖరులకు చెప్పారు.

"మన దేశానికి యితర అభివృద్ధి చెందుతున్న దేశాలకో బాగా కొంచెం సంబంధాలున్నాయి. లాటిన్ అమెరికా దేశాలతో మనం సంబంధాలు ఏర్పరుచుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు.

శ్రీమతిగాంధి ఆమె క్యాబినెట్‌సహచరులు, దౌత్య ప్రతినిధులు, యితర ప్రముఖులు వీడ్కోలు చెప్పారు.

ఆమె బ్రాజిల్, ఉరుగ్వే, అర్జెంటీనా, పెరూ, పెరూ, కొలంబియా, వెనిజులా, ట్రినిడాడ్, టోబాగోలను సందర్శిస్తారు. అటు తర్వాత ఆమె న్యూయార్క్‌కు వెళ్లి అక్టోబర్ 14 వ తేదీనాడు సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తారు.

అక్టోబర్ 18 న తిరిగి భారత్‌కు వస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లాటిన్ అమెరికా దేశాలకువెళ్తూజర్మనీ ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఆగినప్పుడు విమానాశ్రయంలోనే ఆమెపశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీబ్రాన్‌డిట్‌తో నేడు చర్చలు జరుపుతారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రితో చర్చలు

లాటిన్ అమెరికా దేశాల పర్యటనకువెళ్తూ ఉన్న ప్రధాన మంత్రి శ్రీమతి యిందిరాగాంధి త్రోవలో లండన్ విమానాశ్రయంలో ఆగినప్పుడు ఒక గంటసేపు బ్రిటిష్‌విదేశాంగమంత్రి మైకేల్ స్టీవర్ట్‌తో చర్చలు జరుపుతారు.

—:o:—

శ్రీనగర్, సెప్టెంబరు 21 : తాను శ్రీనగర్‌లో ఏర్పాటు చేయ తలపెట్టిన సదస్సుకు ఆక్రమిత కాశ్మీర్‌నుంచి 47 మంది ప్రతినిధులు హాజరుకావడానికి అనుమతించవలసిందిగా షేక్ అబ్దుల్లా, కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బందరు సమీపంలో బస్సు చెట్టుకుఢీకొనినలుగురిమృతి

గుంతకల్ డివిజన్‌ను ఎస్. సి. రైల్వేలో చేర్చాలి

బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి : తిరుపతి రేణిగుంట బ్రాడ్‌గేజికి ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) తిరుపతి సెప్టెంబర్ 21 :

నేడుగాని, రేపుగాని గుంటూర్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వేలో చేర్చితీరాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం యిచ్చట అన్నారు.

ఈ కోర్కెకు న్యాయమైనదీ సమంజసమైనదీ అని కూడా ఆయన ఉద్ఘాటించారు.

గంతకల్ డివిజన్ ఆంధ్రప్రదేశ్‌లో వున్నదనికాక అది ఆంధ్రప్రదేశ్‌లో లేక పోయిన అదిదక్షిణ మధ్య రైల్వేలో వుండాలని తాను కోరివుండేవాడినని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ విషయం త్వరలో లోక్ సభలో చర్చకు రాగలదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు తిరుపతి—రేణిగుంట బ్రాడ్‌గేజి మార్గానికి ప్రారంభోత్సవం చేశారు.

ఉత్తరాది యాత్రికుల సౌకర్యార్థం ఢిల్లీ నుంచి తిరుపతికి బాలాజీ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలనీ, అదే విధంగా హైదరాబాద్ నుంచి వెంకటేశ్వరాఎక్స్‌ప్రెస్‌ను నడపాలని ఆయన యీ సందర్భంలో కోరారు.

ఈ సభకు కేంద్ర రైల్వేమంత్రి శ్రీ పూనాచా అధ్యక్షత వహించారు.

తంతి, తపాలా ఉద్యోగులపై హైదరాబాద్‌లో 577 మంది తాత్కాలికోద్యోగులకు ఉద్వాసన

తంతి, తపాలా అధికారులచర్య

హైదరాబాద్, సెప్టెంబర్ 21 : గురువారంనాడు జరిగిన సమ్మెలో పాల్గొన్నందుకుగాను ఇక్కడ తంతితపాలాశాఖలోని 577 మంది తాత్కాలికోద్యోగులకు రిట్రెంచిమెంట్ నోటీసులు జారీఅయ్యాయని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

మరినలుగురు ఉద్యోగుల సర్వీసులను రద్దుచేశారు. 17 మందిని సస్పెండ్ కావించారు. 19 మంది రైల్వే ఉద్యోగులను కూడా సస్పెండ్ చేసినట్లు రైల్వే అధికారులద్వారా తెలియవచ్చింది.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ఎ. జి. కార్యాలయంలో ఏడుగురు తాత్కాలికోద్యోగులకు సర్వీసు రద్దు నోటీసులు జారీఅయ్యాయని తెలిపారు.

తంతి, తపాలా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి, రిజర్వుబ్యాంకి ఉద్యోగులు భీమా ఉద్యోగులు సభలు జరిపి పోలీసు కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. (యు. ఎన్. ఐ)

హైదరాబాద్‌లో నేడే ప్రదర్శన

హైదరాబాదు, సెప్టెంబరు 21 : అవసరాలు ప్రాతిపదికగా కనీస వేతనాలు సాధించటానికై కేంద్రఉద్యోగులు సమీకృతం చేయటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం రేపు బ్రహ్మాండమైన ప్రదర్శన జరుపాలని నిర్ణయించింది.

సంయుక్త కార్యాచరణ సంఘం నేడు ఒక ప్రకటన జారీచేస్తూ, యీ నెల 19వ జరిగిన సమ్మె తమ పోరాటానికి ప్రారంభ దశ మాత్రమేనని పేర్కొన్నారు.

నేటి రాత్రి జరుగనున్న సమావేశంలో సెప్టెంబరు 19 సమ్మె పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమంపై సంయుక్త కార్యాచరణ సంఘం ఒక నిర్ణయం గైకొంటుంది.



మా తండ్రిగారైన

శ్రీ యర్రమనేని కోటేశ్వరరావుగారు

(డైరెక్టరు: ఇండియా టుబాకో కం. ప్రయివేటు లిమిటెడ్, గుంటూరు)

ది 18-9-68 న మమ్ములను, ఆశేష బంధుమిత్రులను దుఃఖసముద్రంలో వదలి పరమపదించారు.

పెద్దకర్మ 2-10-68 న

గుంటూరులో మా స్వగృహమందు జరుపబడును

ఇట్లు,

యర్రమనేని నాగసంజీవప్రసాద్

కిలారు సులోచనాదేవి

యర్రమనేని పద్మావతి

కీ॥ శే॥ యర్రమనేని కోటేశ్వరరావుగారు

జననం : 1-3-1915

మరణం : 18-9-1968

ఆకాశవాణి

సోమవారం, సెప్టెంబరు 3

హైదరాబాద్ ఎ

405.4 మీ

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 7.15 వి. విమలం 7.30 సంస్కృత పాఠం 7.45 వాద్య సంగీతం 7.55 సూక్తి ముక్తావళి 8.30 వయోలిన్.

మ. 11.45 పాటశాలకు 12.30 శ్రమికుల కార్యక్రమం 1.00 గానమధు 1.40 చిత్రసీమ 2.00 అతిథి సంగీతం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 ఆత్మకథ 7.30 చిత్ర సీమ 7.45 నిజాం తరంగిణి 8.00 తరుణ భారతి 8.30 వయోలిన్ 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 "కన్నడ" 10.40 జన గణ మన.

హైదరాబాద్ బి

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

283. మీ

మ. 2.00 ఇయోల్ 2.20 సుగం సంగీత్ రా. 7.30 ఇయోల్ 8.40 ఇయోల్ 9.00 చిత్రపటోసే 10.00 జన గణ మన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 సుప్రభాతం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాంచ పదులు 7.30 సంస్కృత పాఠం 7.45 సంగీత శిక్షణ

మ. 11.45 పాటశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి 2.00 వాద్య సంగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 జెన్నవారి పాటలు 6.45 గాంధీజీ ఆత్మకథ 7.15 పంటసీమలు 7.45 విశాఖ తరంగిణి 8.00 తరుణ భారతి 8.10 గానమధు 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 "కన్నడ" 10.35 జన గణ మన.

మద్రాసు ఎ

416.7 మీ

ఉ. 6.00 సుప్రభాతం 6.55 నాద స్వరం 7.30 వయోలిన్ 8.45 చిత్ర గానం 9.00 సంగీత మంజరి 10.00 నాదస్వరం

మ. 12.30 సుందరీ రామకృష్ణుల 1.00 స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.35 చిత్రగానం.

సా. 5.30 సంగీత పాటం 5.45 పి. లీల 360 గోటువాద్యం 6.45 చిత్రగానం 8.00 నేయర్ నిలయం 8.45 క్లారినెట్ 8.55 ఎ. పి. కోమల 9.45 రాగం, తానం, పల్లవి 11.00 జన గణ మన.

శ్రీ మోహన్ దీక్షగారి

పాకెట్ సైజు పుల్ క్యాలికో వెల రు. 2-25

శ్రీ మోహన్ స్వాన్ 'కీ' లు

3 నుండి 10 వ తరగతి వరకు

అన్ని సబ్జక్టులకు లభించును

శ్రీ మోహన్ బుక్ డిపో

సామరంగం చౌక్, విజయవాడ-1.

వాయిదాల చెల్లింపు పైట్రాన్సిస్టర్లు

రు. 320 వెలగల ప్రఖ్యాత (ప్రఖ్యాత) విండ్సర్ హిట్రాన్ 3 బ్యాండ్ ఆల్ వేవర్ట్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నకు రు: 10 వంతున చెల్లించే పద్ధతిన పొందండి. వివరములకు: Swiss Television Co., (APDM-10) P. O. Box 1320, Delhi—6.

మెదక్ జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలిమిటెడ్

Reg No. T. R. 247

సంగారెడ్డి

తేది 12—9—68

టెండరు నోటీసు

బొంబాయి, మద్రాసు, విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం వగైరా రేవులనుంచి రపాయిని ఎరువులను మా గోడవున్నకు లేక ఈ జిల్లాలో నిర్ణయించిన స్థలములకు రవాణా చేయుటకు సుస్థిరపడ్డిన రవాణాసంస్థల నుంచి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కాంట్రాక్టు కాల పరిమితి 1—10—68 నుంచి ఒక సంవత్సరము. సాధారణ షరతుల ననుసరించి ఈ క్రింద తెలిపినవి సీల్డు టెండర్ల తోపాటు పంపవలెను.

1. రవాణాగల రు. 15000-00 (పదిహేనువేల రూపాయలుమాత్రము) అనుభవి మెదక్ జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కారాం సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మీద డ్రాచేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో టెండర్ల పరిశీలనార్థము ముందుగ టెండరుకు అనుభవ్ పంపవలెను. టెండరును అంగీకరించిన యెడల సదరు మొత్తమును ఇవ్వబడును.
2. ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ జతపర్చవలెను.
3. తగిన అధికారులచే జారీ చేయబడిన ఒక లక్ష రూపాయల విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను జతపర్చవలెను.
4. రవాణా పనులలో పూర్వానుభవ మున్నట్లయితే తెలియపర్చవలెను.
5. వివిధ రేవులందు గల గిడ్డంగులు లేక గిడ్డంగి సదుపాయములను తెలియపర్చవలెను.
6. లభించగల లారీల వివరములు తెలియపర్చవలెను.
7. సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ నెంబరు, తేది ఉదహరించవలెను.
8. టెండరు అంగీకరించినప్పుడు ఈ సొసైటి వద్దరు. రు. 25,000—00 (ఇరవై అయిదువేలరూపాయలుమాత్రం) లను వడ్డీ లేకుండా కాంట్రాక్టు కాల పరిమితి ముగిసిన తర్వాత ఆరు నెలల వరకైనను సెక్యూరిటీగ వుంచుటకుతమ అంగీకారము తెలియపర్చవలెను.
9. రేవులవద్దకు స్టాకులు వచ్చిన ఒకవారం రోజుల లోపల జిల్లాలోని నిర్ణీత ప్రదేశములకు ఎరువులను రవాణా చేయుగల మని ఒక అగ్రిమెంటు పత్రము జత పర్చవలెను.
10. ఒక రిజిస్టర్డు సంస్థ లేక ఏజన్సీ లేక వ్యక్తిచే ఒక టెండరు మాత్రమే దాఖలు చేయవలెను. ఒకే సంస్థనుంచి వివిధ వ్యక్తులు లేక వివిధపేర్లెక్కల టెండర్లు దాఖలు చేసినప్పుడు, తక్కువమొత్తమున కైన టెండరులో నవో ఆ సంస్థనుంచి లేక వ్యక్తులనుంచి వచ్చిన అన్ని టెండర్లు నిరాకరించబడగలవు.
11. పై నిబంధనలను మరియు ఇతర సాధారణ షరతులను అంగీకరించగల రవాణా సంస్థలు తమ లోయస్టు కొటేషనును ఏ రేవునుంచిగాని, కిలోమీటరు ఒకటికి, ఒక మెట్రిక్ టన్నుకు నిర్ణీత ప్రదేశమునకు రవాణా చేయుటకు రేటు తెలియపర్చవలెను. ఈ లోయస్టు కొటేషను రేటు అన్ని రేవులకు వర్తించును.

సదరు సీల్డు టెండర్లు ఈ కార్యాలయమునకు 25—9—68 తేదీ, ఆలోగా చేరవలెను. పై తెలిపిన 1 నుంచి 11 నిబంధనలు పాటించని టెండర్లను మరియు 25—9—68 తేదికిమించి వెనుకగు టెండర్లు నిరాకరించబడును. ఏ కారణమును తెలియపర్చక, ఏ టెండరునుగాని లేక అన్నింటిని నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపు దారునిచే రిజర్వు చేసుకొనబడినవి.

ఎల్ సిరసే,

(డిప్యూటీ రిజిస్ట్రార్)

పార్ట్ టైమ్ ఆఫీసర్—ఇన్—ఛార్జి.

గ్రంథము

సూక్తి ముక్తావళి

2 వేల సంస్కృత శ్లోకములు తెలుగు తాత్పర్యంతో వెల రు.10/—పోస్టేజి రు.1—50

కాశీనాథుని నాగేశ్వరరావు, సత్యనారాయణ. వి.గ.

రబ్బరు స్టాంపులు

మీ అడ్రసు రబ్బరు స్టాంపు రూ. 2—50 బుక్‌పోస్టు, రిజిస్టర్డు వగైరాలు 14 స్టాంపుల సెట్ రూ. 3—50. ఏజెంట్లు కావలెను. విజయ ప్రింటింగ్ ప్రెస్, గుంతకల్లు

చదువదగిన నవలలు

(1) ఐదువేల కట్నం— ఏడువేల నష్టం వెల రు2—50 (2) ఉత్తముడు వెల రు2—50 (3) బహుపాత్రధారి— ప్రతీకారం వెల రు3—00

రచన: అల్లవర్తి రుద్రాణి శంకర్

ప్రతులకు:

మా తో పబ్లికేషన్స్

అవనిగడ్డ, దివి తాలూకా, కృష్ణాజిల్లా (A.P.)

ఏజెంట్లు కావలెను

వెలకు రూ. 100 నుండి రూ. 500 వరకు సంపాదించుటకు పార్ట్‌టైమ్ వర్కర్లు కావలెను. పెరిలిన్ సూటింగులు, షర్టింగులు మరియు శాలువలఉచితశాంపిల్సుకు వ్రాయండి. వివరములకు: Nanda Industries, Madhopuri, Ludhiana-1.

కావలెను

మా కంపెనీలో మాచే తయారు చేయబడు శంకర్ రేడియోలను తయారు చేయుటకు క్వాలిఫైడ్ రేడియో టెక్నీషియన్లు, లేక S.S.L.C. వరకు చదివిన స్త్రీ అభ్యర్థినులు కావలెను. క్వాలిఫైడ్ వారికి (స్త్రీలు) జీతము వెలకు రు. 125/—లును, టెక్నీషియనులు కాని వారికి నెల ఒకటికి రు. 30/— లు స్టాయిఫండ్ చొప్పున 6 నెలల తదుపరి ట్రయినింగు పూర్తియైన పిదప జీతము నిర్ణయించబడును. వివరములకు:—

శ్రీ శంకర్ ఎలక్ట్రానిక్సు

బోస్‌రోడ్ — తెనాలి.

గుంటూరు మునిసిపాలిటి

(ప్రకటన

(Under Rule 52 of The A.P.T.P. Act Rules)

ఇందుమూలముగా ప్రకటించడ మేమనగా జి. సుబ్బరామయ్య అను నన్ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు G.O.NO 756M.A. Dtd.26—8—68లో గుంటూరుమునిసిపాలిటీ నగరంపాలెం టవున్ ప్లానింగు స్కీముకు సంబంధించి ఆర్‌బిట్రేటరుగా నియమించినారు గాన, నేను యీ నెల అనగా సెప్టెంబరు 16 వ తేదీనుంచి గుంటూరు మునిసిపల్ ఆఫీసులో నా పనులను నెరవేర్చగలను. సదరు నగరంపాలెం—టవున్ ప్లానింగ్ స్కీముకు సంబంధించిన వృత్తర ప్రత్యుత్తరములు యీ క్రింది చిరునామాకు పంపినచో సదిగా యిందు మూలమున కోరడమైనది.

జి సుబ్బరామయ్య,

మునిసిపల్ ఆఫీసు, గుంటూరు 12—9—68 } ఆర్‌బిట్రేటరు, నగరం పాలెం టవున్ ప్లానింగ్ స్కీము.

"నా బిడ్డలారా! బుద్ధిమంతులు ఈ జీసుక్రీస్తు మనకిచ్చు సందేశమెరుగరేనా?"

ఉచిత ప్రతులకు యిప్పుడే వ్రాయండి

పోస్టు బాక్సు నెం. 1588

సికింద్రాబాదు—3

ఏజెంట్లు కావలెను

నూనెలు, కారం, కర్పూరాలు, సబ్బులు మరియు టెక్సటైల్సు వస్త్రాలకు అర్డర్లు సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు: The Prakash Textiles Bhavani Post, S. India

కావలెను

చీరాల సహకార నూలుమిల్లులో పనిచేయుటకు అనుభవముగల రీలర్లు మరియు డ్రాయింగ్, స్పిన్నింగ్ రోలింగు టెంటర్లు కావలెను. 30—9—68 తేదీ లోపుగా మేనేజింగ్ డైరెక్టరుగారికి దరఖాస్తులు చేరునట్లుగా తమ అనుభవము తెలుపుమనవలెను.

(సం.) ఆర్. కుప్పురావు,

మేనేజింగ్ డైరెక్టరు.

హెచ్చరిక నోటీసు

పుంగనూరు తాలూకా పూటుపల్లి గ్రామానికి చెందిన వారిపల్లిలో వుండు వెంకటస్వామిరెడ్డి కుమారుడు నీరబల్లి సిల్రెడ్డి నాపై వచిత్రారులతో జరుగుచుండిన వ్యాజ్యము మాకు కావలెనని నాపేర blank తెల్లకాగితములలో స్టాంపు కాగితంమీద చేత్రాలు చేయించుకొని అతని పేరనే పెట్టుకొని వున్నాడు అని తెలుస్తూ వున్నది. కాన నేను స్వహస్తంగా వ్రాయకుండ ఏ రికార్డు కాని డస్తావేజుగాని వ్రాయించు కొన్న అది చెల్లనేరదు.

వీరబల్లి నారాయణరెడ్డి, తేది 16—9—68.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదించ నందిక్కులగుటకును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీశైలం ప్రాజెక్టు ఎలక్ట్రికల్ హైటెన్షన్ మెకానికల్ సర్కిల్.

నెం:TP/42/68 టెండరు నోటీసు

కాలము పొడిగింపు

"శ్రీశైలం ఆనకట్టకు కేబుల్—వేస్, స్విచ్లు, ఎర్తింగ్ మరియు కమిషనింగు" పనులకై పిలువబడిన టెండర్లు అందుకొనుటకు నిర్ణయించబడిన ఆఖరు తేదీ యిప్పుడు 27—12—1968 తేది మ॥ 3 గంటల వరకు పొడిగింపబడినది. టెండర్లు అదేరోజు సా॥ 4 గంటలకు తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు మరియు యితర డాకుమెంట్లు యీ ఆఫీసునుండి ఆఫీసు పనివేళలలో తేది 16-10-68 నుండి 27-12-68 మ॥ 1 గం॥ వరకు పొందవచ్చును.

ఎస్. జి. మాధవన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

పిడబ్ల్యుడి, మెకానికల్ సర్కిల్,

శ్రీశైలం ప్రాజెక్టు, కాలనీ.

రు. 15/- వంతున వాయిదాలలో చెల్లించి పొందండి



ఫిలిప్స్ మాస్టర్ (ట్రాన్సిస్టర్ (సరికొత్త నమూనా నైట్‌ల్యాంప్, ఆల్‌వేవ్ 3 బ్యాండ్, 8 (ట్రాన్సిస్టర్ గ్యారంటీతో ధర రు. 37½ పంపబడును. వేడే మీ అర్డరు పంపండి.

PHILCO INDIA (128)

Post Box No. 1420, Delhi-6.

మీ ఇంటికి ఆనందం!

వెలకు రు.20 చెల్లించి స్టాండర్డ్ 70 (ట్రాన్సిస్టర్ పి ఇంటర్ కనెక్టెడ్ బడును. 3 బ్యాండ్స్ డబుల్ స్పీకర్స్, 8 (ట్రాన్సిస్టర్స్ గలది. పిజెంట్ కావలెను. నేడే వ్రాయండి ధర రు. 325

U. S. TRADERS (128)

P. B. No. 1480, Delhi 6.

జిల్లా పరిషత్తు, అనంతపురం

ఉద్యోగముల ఖాళీలు

అనంతపురం జిల్లా పరిషత్తులోను జిల్లాలోని వివిధ పంచాయితీ సమితులలోను దిగువ ఖాళీలున్న ఉద్యోగములకు తేది 5—10—1968 (శనివారము) సాయంత్రము 5 గం. వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతగల అభ్యర్థులు పిలువబడినప్పుడు జిల్లా పరిషత్తు ఆఫీసువద్ద జిల్లా సెలెక్షన్ కమిటీ ముందు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చుమీద హాజరగుటకు సిద్ధపడి వుండవలయును. సెలెక్టు కాబడిన అభ్యర్థులు ఎప్పుడు పిలువబడినవో అప్పుడు నిర్ణీత శిక్షణ పొందవలసి యుండును.

దరఖాస్తులు సాదా తెల్ల కాగితముపైన అభ్యర్థుల స్వంత దస్తూరిలో ఈ క్రింద తెలుపబడిన వివరములతో పంపవలెను. నిర్ణయించిన తేది, సమయము దాటిన తరువాత చేరునట్టి దరఖాస్తులు నిరాకరింపబడును.

ఉద్యోగము కొరకు దరఖాస్తు

1. దరఖాస్తు దారుని పూర్తిపేరు (సిటి అక్షరములతో)
2. తండ్రి పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. పుట్టిన తేది, మరియు స్థలము.
5. విద్య మరియు సాంకేతిక విద్యార్హతలు.
   (ఎ) సాధారణ విద్యార్హతలు (పరీక్షిత సబ్జక్టులతో)
   (బి) వృత్తి లేక సాంకేతిక విద్యార్హతలు.
6. అభ్యర్థి షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందినవాడా?
7. ఉత్తరములు పంపుటకు విలాసము.
8. ఇదివరకు ఉద్యోగము చేసియున్నయెడల దాని వివరములు.
9. రూ. 5/—జిల్లా పరిషత్తు, అనంతపురం ఫండ్సుకు కట్టిన చలానా నెంబరు లేక పోస్టలు ఆర్డరు నెంబరు.
10. స్కూటింగు, ఎస్. సి. సి., లేదా ఎ. సి. సి., వగైరా యితర అర్హతలు.
11. గత మదు సంవత్సరములలో ఒక సంవత్సరముకంటే ఎక్కువ కాలము అభ్యర్థి నివసించిన అడ్రసు.
12. ఇంతకు ముందు అభ్యర్థి డి. ఎస్. పి. ఎదుట హాజరయ్యెనా? ఐనచో ఇంటర్వ్యూ తేది, ఇంటర్వ్యూ జరిగిన ఉద్యోగము — వివరము.
13. అభ్యర్థి సంతకము (లేదేతో)

దరఖాస్తులు సెక్రటరీ జిల్లా పరిషత్తు, అనంతపురం పేర పలానా ఉద్యోగమునకు దరఖాస్తు.....అని కవరుపై కూడ వ్రాసి పంపవలయును. దరఖాస్తుతో సర్టిఫికెట్లు, మార్కుల మెమొరాండం, యోగ్యతా పత్రములు నకళ్ళు మాత్రము గెజిటెడ్ ఆఫీసరు గారిచే ధృవపరచబడినవి తప్పక జతపరచి పంపవలెను.

ఉద్యోగమునకు నిర్ణయించ అర్హతలు మరియు జీత బత్తెములు ఒక్కొక్క ఉద్యోగమునకు వెనుకగల విషయములో తెలుపబడినవి. అభ్యర్థుల వయో పరిమితి 1—10—1968 తేదినాటికి 18 సం.లు పూర్తి కాబడి 30 సం.లకు మించకుండ వుండవలయును. షెడ్యూల్డు కులము, షెడ్యూలు తరగతులకు చెందిన వారికి వయోపరిమితి 35 సం.ల వరకు సడలింపడగును. ఉపాధ్యాయ ఉద్యోగముల కొరకు దరఖాస్తు పెట్టువారు 1—10—1968 తేది నాటికి 18 సం. వయస్సు పూర్తి కాబడి 55 సం.లలోపు వయసుగలవారై వుండవలయును. మరియు రూరల్ మెడికల్ (ప్రాక్టిషనర్సు) ఉద్యోగములకు దరఖాస్తులు పెట్టువారి వయస్సు 60 సం.ల లోన వుండవలయును. అభ్యర్థులు ఒకటికంటె యెక్కువ ఉద్యోగములకు దరఖాస్తులు పంపుకొనదలచినచో వేరు వేరుగ దరఖాస్తు రుసుము కట్టి, ప్రత్యేక కవర్లలో దరఖాస్తులు పంపుకొనవలయును. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు రూ. 5/— రుసుము కట్టు నవసరములేదు. అట్టి అభ్యర్థులు ఆయా కులమునకు, తెగలకు చెందినవారని తెలియజేయు సర్టిఫికెట్లు, డిప్యూటీ తహశీల్దారు హోదాకు తక్కువ కాని ఆఫీసరు నర్మనుండి వారి పరిశీలనము, ఆఫీసు రికార్డులో పొంది దరఖాస్తులందు జత పరచి పంపవలయును.

ప్రతి దరఖాస్తుదారు రూ. 5/— (అయిదు రూపాయలు) రుసుము (ఫీజు) అనంతపురం జిల్లాలోని యేదైన గవర్నమెంటు ట్రెజరీలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని "జిల్లాపరిషత్తు జనరల్ ఫండ్స్, అనంతపురంకు" జమకట్టి, అట్లు చెల్లించిన గుర్తుగల చలానను, దరఖాస్తుతో జతపరచి పంపవలెను. కార్యదర్శి, జిల్లా పరిషత్, అనంతపురం పేరట క్రాస్ చేయబడని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా కూడ ఫీజు చెల్లించి, సదరు పోస్టల్ ఆర్డరును దరఖాస్తు వెంట పంపవచ్చును. ఎట్టి పరిస్థితిలోను మనియార్డరు ద్వారాగాని, తపాలా బిళ్లలు పంపుట ద్వారాగాని చెల్లించు రుసుము అంగీకరించబడదు.

ప్రస్తుతము ఉద్యోగములో నున్నవారు తమ దరఖాస్తులను ఆయా ఆఫీసరు ద్వారా నిర్ణీత సమయమునకు చేరునట్లు పంపవలయును. ఇంతకుముందు సెలెక్టుకాబడిన అభ్యర్థికి సెలెక్టు చేసిన తేది నుండి ఒక సంవత్సరములోగ ఉద్యోగము చూపబడని యెడల మరల సెలెక్టు కాబడనిదే ఉద్యోగమునకు అర్హత ఉండనేరదు. అందువలన జిల్లా సెలెక్షన్ కమిటీ ముందు ఇంతకు ముందు హాజరై యుండి ఉద్యోగము ఇవ్వబడనివారు కూడా ఇప్పుడు దరఖాస్తులు పెట్టవచ్చును.

పై తెలిపిన విధముగ పూర్తిచేసి పంపని దరఖాస్తులు అంగీకరించబడవు. నిరాకరింపబడినట్లు కూడ తెలుపబడదు.

విషయ పట్టిక

పరుసు నెం.	ఉద్యోగము పేరు, జీతము	ఖాళీల సంఖ్య స్త్రీలు	స్త్రీలు, పురుషులు	కనీసపు విద్యార్హతలు.
1	2		3	4
1.	లెక్కలు—యల్.టి. ఉపాధ్యాయులు. రు. 130-5-155-7½-200-10 250	6	47	లెక్కలు ప్రధానముగాగల పట్టభద్రులు, బి. టి.గాని, బి. ఇడి., గాని ఉత్తీర్ణులై పుండవలయును.
2.	సైన్సు—యల్.టి. ఉపాధ్యాయులు. రు. 130—5—155—7½—200—10—250.	3	34	సైన్సు ప్రధానముగాగల పట్టభద్రులు, బి. టి. గాని బి. ఇడి. గాని ఉత్తీర్ణులై పుండవలయును.
3.	సోషల్‌స్టడీస్ యల్.టి. ఉపాధ్యాయులు రు. 130—5—155—7½—200—10—250. (స్త్రీలుమాత్రమే)	3	—	ఎకనామిక్సు, పొలిటిక్సు చరిత్ర ప్రధానముగా గల పట్టభద్రులు, బి. టి. గాని బి. ఇడి. గాని ఉత్తీర్ణులై యుండవలయును.
4.	డ్రైయింగ్ రు. 125—5—160—7½—200.	—	1	పట్టభద్రులై డ్రైయింగ్ సైన్సునందు డిప్లొమా పొంది యుండవలెను.
5.	తెలుగుపండితులు, గ్రేడ్ I. రు. 130—5—155—7½—200—10—250	6	74	తెలుగు భాష ప్రధానముగా గల పట్టభద్రులు, బి. టి. గాని, బి. ఇడి., గాని ఉత్తీర్ణులై యుండవలెను. లేక తెలుగు భాషయందు హోరియంటల్ టైటిల్ కలిగి పండితుల ట్రైనింగ్‌కాని సెకండరీ గ్రేడు లేక హయ్యర్ గ్రేడుకాని ఉత్తీర్ణులై యుండవలెను.
6	తెలుగు పండితులు, గ్రేడు II. రు. 100—5—150	9	114	తెలుగుభాష ప్రధానముగాగల పట్టభద్రులు బి.టి.గాని బి.ఇడి.గాని ఉత్తీర్ణులై వుండవలెను. లేక తెలుగుభాషయందు హోరియంటల్ టైటిల్ కలిగి పండితుల ట్రైనింగ్‌కాని—సెకండరీ గ్రేడు లేక హయ్యర్ గ్రేడు కాని ఉత్తీర్ణులై యుండవలెను.
7.	ఫిజికల్ ఎడ్యుకేషను ఉపాధ్యాయులు—హయ్యర్ గ్రేడు.రూ. 110—4—130—5—150—7½—180	3	2	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారే నిర్వహించిన వ్యాయామ కళాశాలలో హయ్యర్ గ్రేడు ట్రైనింగ్‌నందు ఉత్తీర్ణులై వుండవలయును.
8.	ఉర్దూ మున్షీ, గ్రేడు I రూ. 130—5—155—7½—200—	—	2	ఉర్దూభాషయందు (శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, ఆంధ్ర లేక మద్రాసు విశ్వవిద్యాలయము వారిచ్చిన హోరియంటల్ టైటిల్ కలిగి పండితుల ట్రైనింగ్‌కాని సెకండరీ గ్రేడు లేక హయ్యర్ గ్రేడుకాని ఉత్తీర్ణులై యుండవలెను.
9.	కన్నడ పండితులు— గ్రేడు I రూ.130—5—155—7½—200—10—250	—	1	కన్నడభాష ప్రధానముగాగల పట్టభద్రులు బి. టి., గాని బి.ఇడి., గాని ఉత్తీర్ణులై యుండవలయును. లేక కన్నడభాష యందు హోరియంటల్ టైటిలు కలిగి పండితుల ట్రైనింగ్‌కాని, సెకండరీ గ్రేడు లేక హైయర్ గ్రేడు కాని ఉత్తీర్ణులై వుండవలయును.
10.	డ్రాయింగ్ మిస్ట్రెస్ రు. 80—4—100—5—150	1	—	ప్రభుత్వ టెక్నికల్ పరీక్ష హయ్యర్ పాస్టైలోయర్ గ్రేడ్‌నందు ప్రభుత్వ టెక్నికల్ ఉపాధ్యాయుల సర్టిఫికెట్ పొంది యుండవలయును.
11.	సంగీత ఉపాధ్యాయులు—గ్రేడు II రూ.80—4—100—5—150	1	—	హైయర్ గ్రేడు సంగీత అధ్యాపకుల ప్రభుత్వ టెక్నికల్ పరీక్ష పాస్టై, ప్రభుత్వము వారిచ్చిన లోయర్ గ్రేడు టి. టి. సి. పొంది వుండవలయును.
12.	కార్పెంటరీ ఉపాధ్యాయులు గ్రేడు II రూ.80—4—100—5—150	—	1	ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై యుండి ప్రభుత్వము వారిచ్చిన లోయర్ గ్రేడు టి. టి. సి. పొంది యుండవలెను.
13.	హిందీ పండితులు రూ.130—5—155—7½—200—10—250	—	4	గ్రూపు 'ఎ' లో ఏడైన ఒక విద్యార్హత గ్రూపు 'బి'లో ఏడైన ఒక ఉపాధ్యాయుల ట్రెయినింగు అయివుండవలయును.**

** గ్రూపు 'ఎ'

1. హిందీ భాష ప్రధానముగా గల పట్టభద్రులై యుండవలయును.
2. ఉస్మానియా విశ్వవిద్యాలయములో బి. ఓ. యల్. డిగ్రీ హిందిలో పొందియుండవలెను.
3. ఆంధ్ర విశ్వవిద్యాలయములో భాషా ప్రవీణ సర్టిఫికేటు హిందూస్థాన్‌లో పొంది యుండవలెను.
4. మద్రాసు విశ్వవిద్యాలయములో విద్వాన్ బిరుదు లేక విద్వాన్ 2 (ఎ) హిందీ భాషలో లేక విద్వాన్ 2 (బి) హిందీ భాషతో లేక విద్వాన్ 2 (డి) హిందీభాషలో పొంది యుండవలెను.
5. మద్రాసు, దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారిచ్చిన విశారద డిప్లొమా పొంది యుండవలయును.
6. దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారిచ్చిన ప్రవీణ సర్టిఫికేటు.
7. హిందీ ప్రచారసభ హైదరాబాదు వారిచ్చిన, హిందీ భూషణ లేక విద్వాన్ డిప్లొమా.
8. హిందీ సాహిత్య సమ్మేళన్ అలహాబాదు వారిచ్చిన విశారద డిప్లొమా.
9. హిందీ విద్యాపీఠ్ డోగార్ వారిచ్చిన సాహిత్యభూషణ్ డిప్లొమా.
10. హిందీ విద్యాపీఠ్ డోగార్ వారిచ్చిన సాహిత్యాలంకార్ డిప్లొమా.
11. కాశీ విద్యా పీఠ్ జెనారస్ వారిచ్చిన హిందీ కోవిద్ డిగ్రీ.
12. అఖిల హిందీ పరిషత్, అగ్రా వారిచ్చిన భారతీయ హిందీ పరంగత్ డిప్లొమా.
13. కేంద్రీయ హిందీ సంస్థాన్ లేక సెంట్రల్ హిందీ ఇన్‌స్టిట్యూట్ వారిచ్చిన హిందీ శిక్షణ్ ప్రవేశ్ లేక హిందీ శిక్షణ్ పరంగత్ లేక హిందీ శిక్షణ్ విశారద్.
14. రాష్ట్రభాషా ప్రచార సమితి వార్ధా వారిచ్చిన రాష్ట్ర భాష రత్న.

**గ్రూపు 'బి'

1. గుర్తింపబడిన విశ్వవిద్యాలయము వారిచ్చిన యల్. టి, బి. టి. లేక బి. ఇడి.,
2. హిందీలో కమిషనర్ ఆఫ్ గవర్నమెంటు ఎగ్జామినేషన్, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు వారిచ్చిన పండితుల ట్రెయినింగ్ సర్టిఫికెట్.
3. కమిషనర్ ఆఫ్ గవర్నమెంటు ఎగ్జామినేషన్, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు వారిచ్చిన సెకండరీ గ్రేడ్ (మెట్రిక్ ట్రెయిన్డ్) లేక హైయర్ ఎలిమెంటరీ గ్రేడు ట్రెయినింగ్ (మిడిల్ స్కూల్) సర్టిఫికెట్.
4. దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ, మద్రాసు వారిచ్చిన ప్రచారక్ ప్రవీణ కూడ డిప్లొమా.
5. హిందూస్థాన్ ప్రచార సభ, వార్ధా వారిచ్చిన ప్రచారక్ డిప్లొమా.
6. అఖిల భారతీయ హిందీ పరిషత్, అగ్రా వారిచ్చిన శిక్షణ కళా ప్రవీణ డిప్లొమా.
7. హిందీ ప్రచారక్ సభ, హైద్రాబాదు వారిచ్చిన హిందీ సిద్ధాంత హిందీ విద్వాన్ కలసి డిప్లొమా.

1	2	3		4
14.	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు (తెలుగు) సమితి పాటశాలలలో పనిచేయుటకు రు. 80—4—100—5—150	7	80	సెకండరీ గ్రేడు ట్రెయినింగ్ లేక సీనియర్ బేసిక్ ట్రెయినింగ్ నందు ఉత్తీర్ణులై యుండవలయును.
15.	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు (ఉర్దు) సమితి పాటశాలలలో పనిచేయుటకు రు.80—4—100—5—150	—	2	సెకండరీ గ్రేడు ట్రెయినింగ్ లేక సీనియర్ బేసిక్ ట్రెయినింగ్‌నందు ఉత్తీర్ణులై యుండవలెను.
16.	హైయర్ గ్రేడ్ (తెలుగు) ఉపాధ్యాయులు రు.65—2—95	14	116	హైయర్ గ్రేడు ట్రెయినింగ్ లేక బేసిక్ ట్రెయినింగ్‌నందు ఉత్తీర్ణులై వుండవలయును.
17.	హైయర్ గ్రేడ్ (ఉర్దు) ఉపాధ్యాయులు రూ. 65—2—95	4	12	హైయర్ గ్రేడు ట్రెయినింగ్ లేక బేసిక్ ట్రెయినింగ్‌నందు ఉత్తీర్ణులై వుండవలయును.
18.	సీడ్ స్టోరుగుదాస్తులు రూ.80—4—100—5—150	—	2+1	యస్. యస్. యల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష యందు ఉత్తీర్ణులై వుండవలయును. షరా:— ఎన్ను

వైద్యము

వత్తియిందా ఉ. సూరత్‌కరి అంటే "స్టామర్ పిల్" వాడి చ్చుకా చూడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant bros. 480 Shanwarpeoth, Poona-2 మరియు ఇంగ్లీషులో వ్రాయవలయును.

దీర్ఘ రోగులకు చికిత్స

మేలోగడ్డైనను యెంతకాలముగా నున్నను మాసలహాలతో ఆరోగ్యమును పొందండి

ప్రతి రోగాన్ని అనుకూల ప్రజ్ఞ విశేషములతో నివారింపగలము.

కవిరాజ్ మోహన్.

బాంబే

BOMBAY
IS.694
TYPE SIZE LENGTH
ALLUMINIUM CONDUCTOR
CABLES
BOMBAY CABLE CO. PVT. LTD.
P.V.C & RUBBER INSULATED

కేబుల్స్

సోలే సప్లయిదారులు: M. బాలసుబ్రహ్మణ్యం
బాలసుబ్రహ్మణ్యం బిల్డింగ్, విజయవాడ-1.

రేవు కార్మికుల నిరవధిక సమ్మె

ఈ నెల 24 నుంచి ప్రారంభం: భారత రేవుకార్మికుల సమాఖ్య అధ్యక్షుని వెల్లడి

పిఠాపురం, సెప్టెంబర్ 21: [illegible] సంఘం [illegible] కార్మికులను అమలు చేయాలన్న కోర్కెను సాధించడానికి నిరవధిక సమ్మెకు పూనుకోవలసినదిగా దేశంలోని ఎనిమిది పెద్దరేవులలోని కార్మికులను అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి కోరారు.

ఈ సమ్మె ఈ నెల 24 వ తేదీ అర్ధరాత్రి ప్రారంభంకాగలదని ఆయన ప్రకటించారు.

ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో గంధవాళ్ళ సిటీ రేవు కార్మికుల సభలో గతరాత్రి శ్రీ కులకర్ణి మాట్లాడుతూ, సమ్మె నోటీసు ఆయా ఇదివరకే పంపినట్లు తెలిపారు. సమ్మె కాలంలో సమీపరేవులు జరిగిన పోడలను రేవు కార్మికులు బహిష్కరిస్తారన్నారు.

రేవు కార్మికుల డెమొక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఫిగాయోరిజెల్లో ఈ సభకు అధ్యక్షత వహించారు.

రేవు పరిశ్రమలో వచ్చిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా తమ విదేశ పర్యటనను వాయిదా వేసుకోవలసిందని రవాణాశాఖ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావును సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ పిల్ హెల్లా కోరారు. (యు. ఎన్. ఐ.)

హైదరాబాద్, సెప్టెంబర్ 21: నేటి అర్ధరాత్రి కొయిలా ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు, ఇక్కడి భూకంపాల పరిశోధనాలయంలో రికార్డయింది.

ఖాదీ గ్రామోద్యోగ సిబ్బంది సంఘం

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ సంఘం ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశంలో 1968—69 సంవత్సరానికి యీ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు. అధ్యక్షుడు: శ్రీ వేదుల జగన్నాథరావు, ఉపాధ్యక్షులు: శ్రీ కె. నారాయణరెడ్డి, శ్రీ ఎస్. సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు, కార్యదర్శులు శ్రీ టి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ సి. సుబ్బయ్య, కోశాధికారి: శ్రీ సి. అంజయ్య.

రు. 4.84 కోట్ల అదనపు పద్దులు

కాశ్మీర్ శాసనసభ ఆమోదం

శ్రీనగర్, సెప్టెంబర్ 21: 1963—64 సంవత్సరానికిగాను 4.84 కోట్ల రూపాయల మేరకు అదనపు గ్రాంట్లకు సంబంధించిన పద్దులను కాశ్మీర్ శాసనసభ నేడు ఆమోదించింది.

1964—65 సంవత్సరానికి సంబంధించిన 4.01 కోట్ల రూపాయల అదనపు గ్రాంట్ల పద్దులను కూడా శాసనసభ ఆమోదించింది.

రు. 84 వేల బియ్యం, ధాన్యం పట్టివేత

కాకినాడ, నిడుకుదురులలో నిఘా విభాగంవారి దాడి

కాకినాడ, సెప్టెంబర్ 21: నిఘా విభాగం ఇన్స్పెక్టర్ శ్రీ నివాస్, సోమేశ్వరరావు అనే వ్యక్తులతో మొన్న స్థానిక కోపరేటివ్ స్టోర్సును తనిఖీచేసి 44 వేల రూపాయల విలువగల 447 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనపరచుకొన్నారు.

17 వ తారీఖున నడుకుదురు గ్రామంలో ఒక రైతువద్దనుండి 40 వేల రూపాయల విలువగల 212 క్వింటాళ్ళ బియ్యాన్ని 369 క్వింటాళ్ళ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

అక్రమ నిల్వదారులను అరెస్టుచేసి కేసులు నమోదు చేశారు. (స్వ. వి)

సికింద్రాబాద్ బ్యాంకులో చోరీ

ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 21: నేడు స్థానిక బ్యాంకి ఒక దానిలోనుంచి అయిదువేల రూపాయలను కాజేసి, తప్పించుకునిపోయిన యిద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

ఆ యిద్దరూ సికింద్రాబాద్‌లోని ఒక బ్యాంకులో ప్రవేశించి కాషియర్ దృష్టిని మరల్చి, కౌంటర్‌లోనుంచి అయిదువేల రూపాయలను చేర్చుగా అపహరించారు.

అయితే ఒక రిక్షావాలా యిచ్చిన అచూకీని పురస్కరించుకొని ఆ యిద్దర్నీ పోలీసులు అరెస్టు చేశారు. (యు. ఎన్. ఐ)

ప్రయివేటు కాలేజీల స్థాపనపై ఆంక్షలు

రాష్ట్రప్రభుత్వం ఆలోచన: నెల్లూరు సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రప్రభ" ప్రతినిధి) నెల్లూరు, సెప్టెంబరు 21:

ప్రయివేటు కాలేజీలలో అక్రమనియమాలు, నిర్వహణా పద్ధతులను గురించి అరోపణలు వినవస్తున్నందున, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రయివేటు కాలేజీల స్థాపనకు అనుమతి ఇవ్వాలా లేదా అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వ యోచనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంకాలం ఇక్కడ శ్రీమతి దొడ్డ కొమరయ్య ప్రభుత్వ స్త్రీల కళాశాల కొత్త భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో యిలా అన్నారు: "ప్రతి కళాశాలకు కొత్త భవనాలు కట్టేందుకు 20 నుంచి 25 లక్షల రూపాయలను పెట్టించేస్థితిలో ప్రభుత్వం లేదు. కనీసం ఒక దశాబ్దం కాలంపాటు యీ పరిస్థితులకు అనుగుణంగా మనం సర్దుకుని పోవాలి. స్త్రీ విద్యా వ్యాప్తివల్ల సమాజానికి లాభం చేకూరుతుంది.

"విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం ప్రభుత్వానికి ఆందోళన కల్గిస్తోంది. విద్యార్థులలో ఈ క్రమశిక్షణారాహిత్యాన్ని నివారించడానికి తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర వహించాలి. పిల్లలను తీర్చి దిద్దే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలి. విద్యాబోధనపట్ల పరీక్షలలో ఉత్తీర్ణతపట్ల ఎలా ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది విద్యార్థులు 90 శాతం మార్కులను కూడా తెచ్చుకుంటున్నారు. ఇది విద్యాబోధనా? చేత తారు మారు చేయడమా? విద్యా రంగంలోయిలాంటి అవాంఛనీయమైన వాతావరణం విద్యకు, సమాజానికి కూడా ప్రతిబంధకమే. విద్య సక్రమంగా వున్నట్లయితే ఇతరులకంగా ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడదు.

"ప్రయివేటు కళాశాలల్లో ప్రవేశాలు, నిర్వహణ లోపభూయిష్టంగా వున్నాయని చెప్పబడుతోంది. వచ్చే విద్యా సంవత్సరంనుంచి ప్రయివేటు కళాశాలలకు ప్రారంభించేందుకు అనుమతి యివ్వాలా వద్దా అన్న విషయాన్ని సమీక్షించి ప్రభుత్వం పరిశీలిస్తోంది."

అంతకు ముందు విద్యాశాఖ డైరక్టర్ శ్రీ టి. సుబ్బయ్య ఒక నివేదిక చదివారు. కళాశాల గురించి శ్రీ దొడ్డ సుబ్బమ్మ, ఉపన్యసించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహుమతులు అర్పించారు.

కాకినాడ-రేణిగుంట ప్యాసెంజర్ రైళ్ళు

22 వ తేదీనుంచి తిరుపతి వరకు నడుపుతున్నట్లు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 21: కాకినాడ రేణిగుంట ప్యాసెంజర్ రైళ్ళను (నం. 73, 74) 1968 సెప్టెంబర్ 22వ తేదీ నుంచి తిరుపతి స్టేషన్‌వరకు నడుపుతున్నట్లు, విజయవాడ డివిజన్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఏ. ఎ. శాస్త్రి ప్రకటించారు.

73వ నంబరు ప్యాసెంజర్ తిరుపతిలో 22—40 గంటలకు బయల్దేరి 23.25 గంటలకు రేణిగుంట చేరుతుంది. 23—40 గంటలకు రేణిగుంట నుంచి బయల్దేరి గూడూరు చేరుతుంది. 74వ నంబర్ ప్యాసెంజర్ గూడూరులో 4—20 గంటలకు బయల్దేరి 7—55 గంటలకు తిరుపతి చేరుతుంది.

మాజీ పోలీసుకు రెండేళ్ళ శిక్ష

సికింద్రాబాద్, సెప్టెంబర్ 21: కైరతాబాద్‌కు చెందిన మాజీపోలీసు కానిస్టేబుల్ బందారి ఈశ్వరయ్య రైల్వే పార్సిల్ కార్యాలయం నుంచి ఎస్ట్రేల పార్సిల్‌ను దొంగిలించినందుకుగాను సికింద్రాబాద్ రైలు ప్రత్యేక రైల్వే మేజిస్ట్రేట్ శ్రీ అల్లాడి సోమయ్య నేడు నలభైనాలుగు రెండు సంవత్సరాల శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నిందితుడు 1968 జనవరి 18వ తేదీన పార్సిల్ కార్యాలయం నుంచి ఒకానొక అనామకుడికి రైల్వే లగేజ్ ఎక్కించేందుకు తాను గేటు వేయలేదని నిందితుడు పేర్కొన్నాడు. ప్రాసిక్యూషన్ ఎనిమిది మంది సాక్షులను నిందితుని తరఫున ఇద్దరు సాక్షులను విచారించారు. జి. బాలయ్య, శ్రీ అనంతరావులు ప్రాసిక్యూషన్ నడిపారు.

వల్లభి గ్రామంలో హరిజనుల స్థితి

అరాజక భన్సాలీ కృషి.

ఖమ్మం, సెప్టెంబర్ 21: ఖమ్మం తాలూకా, వల్లభి గ్రామంలో అత్యాచారాలకు గురిఅయిన హరిజనులకు పునరావాసం కల్పించడానికి కృషిచేస్తున్న అరాజక భన్సాలీ, భయంతో యిరవై ప్రాంతాలలోవున్న హరిజనులను తెలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. హరిజనుల ఉద్ధరణ జరిగేవరకు తాను అవిశ్రాంతంగా కృషి సల్పుతానని తెలిపారు.

జిల్లాకలెక్టర్ శ్రీ ఆనంద్ అతిథిగా, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ జనరల్ తదితర అధికారులు కూడా ఆ గ్రామాన్ని సందర్శించి, తగినచోటుకు వెళ్ళవలసిందిగా సూచించారు.

శ్రీ భన్సాలీ వెంట ఆంధ్రప్రదేశ్ హరిజన సేవకసంఘం కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు, కమలాబాయ్, శ్రీ జాపెల్లి లింగారావు ప్రభృతులు వున్నారు.

జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ హీరాలాల్ మౌరియా, శ్రీయుతులు ఆర్. భువనసుందరరెడ్డి, సీతారామయ్య, కృష్ణమూర్తి, పెండ్యాల సత్యనారాయణ, కొమ్మినేని అనంతరావయ్య మొదలైన నాయకులు కూడా వల్లభి గ్రామాన్ని సందర్శించి అక్కడి హరిజనులను పలకరించారు. (స్వ. వి)

సమ్మె ఉద్యోగులపట్ల ప్రభుత్వ విధానం

1, 2 రోజుల్లో నిర్ణయం

హ్యూస్టన్, సెప్టెంబరు 21: "సమ్మె చేసిన ఉద్యోగుల పట్లను, సమ్మెకు ప్రోత్సహించినవారి అరెస్టులను ఇరువురి పట్లను అవలంబించిన వలసిన విధానాన్ని ప్రభుత్వం మరి రెండు రోజులలో ఖరారు చేస్తుంది.

అంతరంగిక వ్యవహారాలకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం యీ విషయాన్ని పరిశీలించి చర్చించింది. కాని నిర్ణయమేమీ తీసుకోలేదు.

రక్షణశాఖ మంత్రి శ్రీ టివాన్ ఉపసంఘం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి తెలిపినట్లు, సమ్మె అనంతర పరిస్థితిని సమీక్షించి చర్చించారు.

ఈలోగా ఉద్యోగుల సంఘం నాయకుల తదుపరి చర్యలను గురించి కూడా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తోంది. (యు. ఎన్. ఐ)

అల్బేనియాపై చేయివేస్తే చైనా సహించదు

రష్యా, అమెరికాలకు పెకింగ్ హెచ్చరిక

అండన్, సెప్టెంబర్ 21—బల్గేరియాలోని తన మిత్ర దేశమైన అల్బేనియాపై రష్యాగాని, అమెరికాగాని చేయివేస్తే, తాను సహించబోనని కమ్యూనిస్టు చైనా హెచ్చరించింది.

పెకింగ్ 'పీపుల్స్ డెయిలీ' పత్రికలో చదివిన ఈ హెచ్చరికను ప్రకటించింది. పెకింగ్ ప్రకటనను సోవియట్ వార్తా సంస్థ కూడా ప్రసారం చేసింది.

చెకోస్లావాకియాపై దండయాత్ర జరిగిన తర్వాత వార్సా కూటమినుంచి వైదొలగడానికి అల్బేనియా చేసుకున్న నిర్ణయం పట్ల చైనా హర్షం తెలిపింది.

చైనీస్ ప్రభుత్వం తన ప్రకటనలో క్రింది విధంగా తెలిపింది:

"అల్బేనియా ప్రజలు ఒంటరివారేకాదు. మావో ఆలోచన అనే ఆయుధం కలిగిన 70 కోట్ల మంది చైనీయులు అల్బేనియా ప్రజలకు అండగా వున్నారు. సోవియట్ పరిస్థితి సంభవించినట్లయితే, మేము, అల్బేనియా ప్రజలకు సహాయపడతాము. కనుక్కోగానే విషయాన్ని సాధిస్తాము."

చైనా చేసిన ఈ హెచ్చరిక అమెరికా, ఐరోపా దేశాలలో ఉద్వేగం కలిగించింది.

"అమెరికా సామ్రాజ్యవాదులు, సోవియట్ సంఘటనలు విదేశస్థులు, వారి తాబేదారులు గమనించి అల్బేనియాపై దాడిచేయడానికి సాహసిస్తే, వారు పోటుకోసం ఎదురు చూడక తప్పదు.

వార్సా సేనల అధినేత

బల్గేరియా రాక!

సోఫియా, సెప్టెంబర్ 21—వార్సాలోని రాజ్యాల సైన్యాధికారి సోవియట్ హర్షల్ యుకుబోవ్‌స్కీ నేడు ఫ్రాంకు నగరాన్ని బల్గేరియా వార్తా సంస్థ బి. టి. ఎ. ప్రకటించింది.

యుకుబోవ్‌స్కీకి బల్గేరియా ఎయిర్ ఫోర్స్ స్వాగతం చెప్పింది.

శ్రీశైలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

22 నుంచి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 21: శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున క్షేత్రంలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సెప్టెంబర్ 22 నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. 30 వ తేదీన మహాపూర్ణిమనాడు పూర్ణాహుతి ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని దేవాలయ నిర్వాహకులు తెలియజేశారు.

భక్తులకు క్షేత్రంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 20 వరకు శాశ్వతమే సత్రంలో ఉచితంగా ప్రత్యేక అన్నదానాలు ఏర్పాటు చేయనున్నారు. శ్రీ శృంగేరీ పీఠాధిపతి జగద్గురువులు, జగద్గురు శ్రీ శృంగేరీ విద్యారణ్య స్వామి సమక్షంలో నవరాత్రులలో ప్రతిరోజూ నిత్యహోమాలు, పారాయణాలు జరుగనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. (యు. ఎన్. ఐ.)

మెయిరాన్ లండన్ ప్రయాణం

జ్యూరిక్, సెప్టెంబరు 21: లండన్ వెళ్ళు, ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనబోవు ఇజ్రాయిల్ ప్రధాని లండన్ లో ఉన్న ఉపప్రధాని శ్రీ యిగాల్ అలోన్ తో ప్రముఖ పారిశ్రామిక వేత్తలను హాజరైన ప్రముఖులను కలుసుకోగలరు.

13 మంది సంస్థలు, 280 కార్మిక సంఘాలు, 50 కన్జర్వేటివ్ సంస్థలు సభ్యులుగా వుంటున్న బ్రిటిష్ పార్లమెంటు సభ్యులతో సమావేశమవుతారు శ్రీ మోషే దయాన్ గౌరవార్థం విందు చేస్తారు. ఆ తరువాత యిష్టాగోష్ఠి జరుగుతుంది. వెంబ్లీలో బ్రిటిష్‌లో భారత్ లాయరు శ్రీ శ్రీదరన్ రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. జా, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఐ. జి. పటేల్, ఫ్రాన్స్‌లో బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమింపబడిన శ్రీ మోహన్ కన్నులు పాల్గొంటారు.

సంగమవారలందు భారత, పాక్, బర్మా సంస్థల శ్రీ దేశాయ్ గౌరవార్థం విందు జరుపుతారు. ఆ విందు సందర్భంలోకూడా యిష్టాగోష్ఠి జరుగుతుంది. (యు. ఎన్. ఐ.)

పాడేరు ఏజెన్సీలో 10 వేల ఎకరాల్లో కాఫీ తోటలు

—తోట రామస్వామి ప్రకటన

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21: శ్రీకాకుళం జిల్లాలోని పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో 10 వేల ఎకరాలలో కాఫీతోటలు పెంచడంతోపాటు పండ్లతోటలు, ఆటవీశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు పేర్కొన్నారు.

కాఫీతోటల పెంపకానికి దీర్ఘకాలిక కౌలుకు భూమిని యివ్వజూపినందుగా కౌలుకు పట్టినవారు, పెట్టుబడి పేరిట రాష్ట్రంలోనుండి కూడా ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయని అయితే భూమిని రాష్ట్రప్రజలకే కౌలుకు యివ్వాలా లేక యితర రాష్ట్రాల వారికూడా యివ్వాలా అన్న అంశంపై రాష్ట్రప్రభుత్వం ఏ నిర్ణయమూ గైకొనలేదని విశాఖలోతో మాట్లాడుతూ శ్రీ తోట రామస్వామి అన్నారు.

అక్టోబరు 9 వ తేదీన కాఫీతోటల నిపుణులు పాడేరును సందర్శిస్తారు. ఆ ప్రాంతంలో కాఫీతోటల పెంపకాన్ని వారు పూర్తిగా పరిశీలించి ఒకపుడారు అని మంత్రి చెప్పారు.

కాఫీతోటల నిపుణులతోటి రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ నరసింహారావు ఆ ప్రాంతాలలో పర్యటిస్తారని శ్రీ తోట స్వామి అన్నారు.

కాఫీతోటలతో ఉద్యోగాలు యివ్వడంవల్ల గిరిజనులు నిరాశారహితులై పన్నుల కాపీటులు ప్రశాంతంగా యివ్వడంవల్ల వీరిలో పని చేయడంతో పాటుగా అని అన్నారు.

ప్రస్తుతం 1100 మంది భూమిలో కాఫీ తోటలు పెంచుతున్నారు.

భారత ప్రతినిధివర్గం నేడు మాస్కో పయనం

మ్యూనిక్, సెప్టెంబరు 21: 1969—74 పద్నాలుగు కాలంలో అమలు జరిపే ఆర్థిక ప్రణాళికలు భారత—సోవియట్ సహకారం మరింత విస్తృతం చేయడానికి చర్చలు జరిపేందుకు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ నాయకత్వాన గల భారత ప్రతినిధి వర్గం నేడు ఇక్కడి నుంచి మరలు మాస్కో వెళ్లనున్నది.

ప్రయివేటు కాలేజీల స్థాపనపై ఆంక్షలు

రాష్ట్రప్రభుత్వం ఆలోచన: నెల్లూరు సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రప్రభ" ప్రతినిధి) నెల్లూరు, సెప్టెంబరు 21:

ప్రయివేటు కాలేజీలలో అక్రమనియమాలు, నిర్వహణా పద్ధతులను గురించి ఆరోపణలు వినవస్తున్నందున, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రయివేటు కాలేజీల స్థాపనకు అనుమతి ఇవ్వాలా లేదా అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వ యోచనలో వుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంకాలం ఇక్కడ శ్రీమతి దొడ్డ కొమరయ్య ప్రభుత్వ స్త్రీల కళాశాల కొత్త భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో యిలా అన్నారు: "ప్రతి కళాశాలకు కొత్త భవనాలు కట్టేందుకు 20 నుంచి 25 లక్షల రూపాయలను పెట్టించేస్థితిలో ప్రభుత్వం లేదు. కనీసం ఒక దశాబ్దం కాలంపాటు యీ పరిస్థితులకు అనుగుణంగా మనం సర్దుకుని పోవాలి. స్త్రీ విద్యా వ్యాప్తివల్ల సమాజానికి లాభం చేకూరుతుంది.

"విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం ప్రభుత్వానికి ఆందోళన కల్గిస్తోంది. విద్యార్థులలో ఈ క్రమశిక్షణారాహిత్యాన్ని నివారించడానికి తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర వహించాలి. పిల్లలను తీర్చి దిద్దే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలి. విద్యాబోధనపట్ల పరీక్షలలో ఉత్తీర్ణతపట్ల ఎలా ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది విద్యార్థులు 90 శాతం మార్కులను కూడా తెచ్చుకుంటున్నారు. ఇది విద్యాబోధనా? చేత తారు మారు చేయడమా? విద్యా రంగంలోయిలాంటి అవాంఛనీయమైన వాతావరణం విద్యకు, సమాజానికి కూడా ప్రతిబంధకమే. విద్య సక్రమంగా వున్నట్లయితే ఇతరులకంగా ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడదు.

"ప్రయివేటు కళాశాలల్లో ప్రవేశాలు, నిర్వహణ లోపభూయిష్టంగా వున్నాయని చెప్పబడుతోంది. వచ్చే విద్యా సంవత్సరంనుంచి ప్రయివేటు కళాశాలలను ప్రారంభించేందుకు అనుమతి యివ్వాలా వద్దా అన్న విషయాన్ని సమీక్షించి ప్రభుత్వం పరిశీలిస్తోంది."

అంతకు ముందు విద్యాశాఖ డైరక్టర్ శ్రీ టి. సుబ్బయ్య ఒక నివేదిక చదివారు. కళాశాల గురించి శ్రీ దొడ్డ సుబ్బమ్మ, ఉపన్యసించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహుమతులు అర్పించారు.

కాకినాడ-రేణిగుంట ప్యాసెంజర్ రైళ్ళు

22 వ తేదీనుంచి తిరుపతి వరకు నడుపుతున్నట్లు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 21: కాకినాడ రేణిగుంట ప్యాసెంజర్ రైళ్ళను (నం. 73, 74) 1968 సెప్టెంబర్ 22వ తేదీ నుంచి తిరుపతి స్టేషన్‌వరకు నడుపుతున్నట్లు, విజయవాడ డివిజన్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఏ. ఎ. శాస్త్రి ప్రకటించారు.

73వ నంబరు ప్యాసెంజర్ తిరుపతిలో 22—40 గంటలకు బయల్దేరి 23.25 గంటలకు రేణిగుంట చేరుతుంది. 23—40 గంటలకు రేణిగుంట నుంచి బయల్దేరి గూడూరు చేరుతుంది. 74వ నంబర్ ప్యాసెంజర్ గూడూరులో 4—20 గంటలకు బయల్దేరి 7—55 గంటలకు తిరుపతి చేరుతుంది.

మాజీ పోలీసుకు రెండేళ్ళ శిక్ష

సికింద్రాబాద్, సెప్టెంబర్ 21: కైరతాబాద్‌కు చెందిన మాజీపోలీసు కానిస్టేబుల్ బందారి ఈశ్వరయ్య రైల్వే పార్సిల్ కార్యాలయం నుంచి ఎస్ట్రేల పార్సిల్‌ను దొంగిలించినందుకుగాను సికింద్రాబాద్ రైలు ప్రత్యేక రైల్వే మేజిస్ట్రేట్ శ్రీ అల్లాడి సోమయ్య నేడు నలభైనాలుగు రెండు సంవత్సరాల శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నిందితుడు 1968 జనవరి 18వ తేదీన పార్సిల్ కార్యాలయం నుంచి ఒకానొక అనామకుడికి రైల్వే లగేజ్ ఎక్కించేందుకు తాను గేటు వేయలేదని నిందితుడు పేర్కొన్నాడు. ప్రాసిక్యూషన్ ఎనిమిది మంది సాక్షులను నిందితుని తరఫున ఇద్దరు సాక్షులను విచారించారు. జి. బాలయ్య, శ్రీ అనంతరావులు ప్రాసిక్యూషన్ నడిపారు.

వల్లభి గ్రామంలో హరిజనుల స్థితి

అరాజక భన్సాలీ కృషి.

ఖమ్మం, సెప్టెంబర్ 21: ఖమ్మం తాలూకా, వల్లభి గ్రామంలో అత్యాచారాలకు గురిఅయిన హరిజనులకు పునరావాసం కల్పించడానికి కృషిచేస్తున్న అరాజక భన్సాలీ, భయంతో యిరవై ప్రాంతాలలోవున్న హరిజనులను తెలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. హరిజనుల ఉద్ధరణ జరిగేవరకు తాను అవిశ్రాంతంగా కృషి సల్పుతానని తెలిపారు.

జిల్లాకలెక్టర్ శ్రీ ఆనంద్ అతిథిగా, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ జనరల్ తదితర అధికారులు కూడా ఆ గ్రామాన్ని సందర్శించి, తగినచోటుకు వెళ్ళవలసిందిగా సూచించారు.

శ్రీ భన్సాలీ వెంట ఆంధ్రప్రదేశ్ హరిజన సేవకసంఘం కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు, కమలాబాయ్, శ్రీ జాపెల్లి లింగారావు ప్రభృతులు వున్నారు.

జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ హీరాలాల్ మౌరియా, శ్రీయుతులు ఆర్. భువనసుందరరెడ్డి, సీతారామయ్య, కృష్ణమూర్తి, పెండ్యాల సత్యనారాయణ, కొమ్మినేని అనంతరావయ్య మొదలైన నాయకులు కూడా వల్లభి గ్రామాన్ని సందర్శించి అక్కడి హరిజనులను పలకరించారు. (స్వ. వి)

సమ్మె ఉద్యోగులపట్ల ప్రభుత్వ విధానం

1, 2 రోజుల్లో నిర్ణయం

హ్యూస్టన్, సెప్టెంబరు 21: "సమ్మె చేసిన ఉద్యోగుల పట్లను, సమ్మెకు ప్రోత్సహించినవారి అరెస్టులను ఇరువురి పట్లను అవలంబించిన వలసిన విధానాన్ని ప్రభుత్వం మరి రెండు రోజులలో ఖరారు చేస్తుంది.

అంతరంగిక వ్యవహారాలకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం యీ విషయాన్ని పరిశీలించి చర్చించింది. కాని నిర్ణయమేమీ తీసుకోలేదు.

రక్షణశాఖ మంత్రి శ్రీ టివాన్ ఉపసంఘం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి తెలిపినట్లు, సమ్మె అనంతర పరిస్థితిని సమీక్షించి చర్చించారు.

ఈలోగా ఉద్యోగుల సంఘం నాయకుల తదుపరి చర్యలను గురించి కూడా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తోంది. (యు. ఎన్. ఐ)

ROCKFORT
DALMIA CEMENT
ఇప్పుడు
సులభంగా దొరుకుతోంది
డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్

ఇప్పుడు మీరు కొనవచ్చు
ట్రయాన్స్ రయాన్ నూలు
అనేక ఛాయలలో రంగు వేయబడినది



ఒకేరకమైన గట్టితనానికి పొగామన్నటానికి స్పన్‌డై విధానంలో రంగు వేయబడినది

ట్రయాన్స్ రంగు వేయబడ్డ నూలు ఆకర్షణంగా గట్టితనాన్ని మన్నికను కలిగి ఉంటుంది, నేత నేయుటకు సులభము. పునః కొట్టుట కనబడగలదు. సరసమైన ధరలలో లభిస్తుంది.

ట్రయాన్స్ రంగు నూలుతో మంచి మన్నికతనైన ఎక్కువ రంగు రంగు బట్టలను తయారుచేయండి త్వరగా అమ్ముడు మంది లాభాలను పొందండి.
75, 100, 120, 150, మరియు 300 డెనియర్స్.

మద్రాసు మరియు ఆంధ్రాలలో స్టాకిస్టులు
రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
61, శంభుదాస్ స్ట్రీట్, మద్రాసు-1.
ఫోను: 21641—తంతి: సెల్‌యారన్ (CELYARN)
బ్రాంచీలు: పో. బా. నం. 253 సేలమ్
పో. బా. నం. 134 మధురై
పో. బా. నం. 72 కోయంబత్తూరు

టెక్స్‌వెల్
ఆయిల్ ఇంజన్లు
వ్యవసాయమునకు
పరిశ్రమలకు తగినవి



TEXVEL
వేలుమని యింజనీయరింగు యిండస్ట్రీ
ఉదయలూర్ పోస్టు కోయంబత్తూర్-11
బ్రాంచీలు:
మద్రాసు, మదురై, సేలము, ట్రిచీ
విజయవాడ, సికింద్రాబాద్, బెంగుళూరు
Nalin-VE-129-TG-CBE

మేమందరము
వాడేది
నోటీస్ మంకీ బ్రాండ్
నల్లటూత్
పౌడరు...
అది మా యిగుళ్లను
ఆరోగ్యవంతముగా, దళ్లను
మెరిసేలా తెల్లగా చేస్తుంది.
సోలే సెల్లింగ్ సజంట్సు
నాగి సేల్సు కార్పొరేషను.
గ

సెలవు

సెప్టెంబర్ 22వ తేదీ మహాలయ అమావాస్య సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. 23 వ తేదీ గల పత్రికి సెలవుదినము.

కే. సజలు,
ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. అమావాస్య: 1968సం. సెప్టెంబరు 22 ఆదివారం
అది: అమావాస్య: సా. 4.48, నక్షత్ర: రా. 11.21, వర్జ్యం: ఉ. 7.15 మొదలు 8.47 వరకు.

1968సం. సెప్టెంబరు 23 సోమవారం
సూర్య: పాడ్యమి: సా. 2.36, నక్షత్ర: రా. 9.57. వర్జ్యం ఉ. 6.16 మొదలు 8.46 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనవలునకగుదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కల్పన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. అమావాస్య
ఆదివారం

ప్రధాన మంత్రి ప్రసంగం

—:o:—

దక్షిణ అమెరికా దేశాలకు బయలుదేరి పోతూ, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ తాము చేసిన రేడియో ప్రసంగంలో కొన్ని ముఖ్య విషయాలను తుండ బద్దలు కొట్టి చెప్పి వేశారు. అవసరాలను బట్టి జీతాలు నిర్ణయించడం అనే పద్ధతిని అవలంబించగల స్థితిలోకి ప్రభుత్వం గాని, దేశంగాని ఇంకా రాలేదని ఆమె విశదం చేశారు. అంతేగాక, కేంద్ర సిబ్బంది సమ్మె, పద్ధతి ఎంత విపరీతమైనదో గూడా వివరించారు. దేశంలో అన్నం లేక ఆలో లక్ష్మణా అని ఏడుస్తు ఉన్న జనం అసంఖ్యాకంగా ఉండగా, దేశంలో సర్వ కార్యకలాపాలను స్తంభింపచేసే సిద్ధాలి సమ్మెలు మొదలైనవి అభివృద్ధికి భంజకాలే గాక, దేశానికి హానికరాలని గూడా చెప్పవలసి ఉంది. ప్రభుత్వం తన సిబ్బంది వల్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ ఉంటే, అనుకోవచ్చు అటువంటిది ఎప్పటా కన్పించదు. కేంద్ర సిబ్బంది జీతనాతాల హెచ్చింపుమూలంగా, తాము నానా ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్రాలు గోల పెడుతూ ఉన్నా గూడా గమనించక, కేంద్రప్రభుత్వం తన సిబ్బందిని అంతఃకలహంతో మాస్తూ రావడం, చరిత్ర ప్రసిద్ధమైన విషయం. ఈ పరిస్థితి ఇట్లా ఉన్నందువల్ల, రాష్ట్రాలు గూడా తమకు తాహతు ఉన్నా, లేకపోయినా కేంద్ర సిబ్బందితో సమాన స్థాయిలో కరువు భత్యాలను తమ సిబ్బందికి కూడా సమకూర్చవలసిన స్థితిలో పడి, ఆ విధంగా చేశాయి. అయినా, సిబ్బంది ఇబ్బందులు కొన్ని అట్లానే ఉన్నాయి. ఆ విషయం గూడా ఆలోచించగలనని కేంద్రప్రభుత్వం అంటున్నది. ఈ పరిస్థితిలో లాంఛనపు సమ్మె జరిగింది. ఆ సమ్మె పరిణామాలను గురించి వివరించవలసిన పనిలేదు. అయితే ఇప్పుడు మందకొడి పని పద్ధతులను అవలంబించడానికి కొన్ని వర్గాల సిబ్బంది తలపెట్టిన ధోరణులు గోచరిస్తున్నాయి. అటువంటి ధోరణులను సహించేది లేదని ప్రభుత్వం హెచ్చరించింది. ఇప్పటికూడా అవసర సర్వీసుల అర్డినెన్స్ క్రిందనే చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ హెచ్చరికయొక్క సారాంశంగా వున్న ఈ ఆర్డినెన్స్‌లో "సమ్మె" అన్న పదం నిర్వచనం కిందకు పనిలో మందగతిని తెచ్చివేయడం మొదలైనవి గూడా చెప్పబడి ఉన్నాయి. పైగా ఈ సమ్మె వ్యవహారం "కార్మిక సంఘాలన్నీ ఒకేరకమైన దృష్టిలో లేవు ఇది ఇచ్చట ముఖ్యంగా గ్రహించవలసిన విషయం

కొంతమంది రాజకీయవేత్తలు ఈ ఆర్డినెన్సును రద్దు చేయాలని గూడా సూచనలు చేస్తున్నారు. కాని ప్రభుత్వం ఎంత ఆలోచించి ఈ ఆర్డినెన్సు ను తెచ్చిందీ వారు ఆలోచిస్తున్నట్లు కనిపించదు. శ్రీ సంబూద్రిపాద్ వారివంటివారు ఇటువంటి సమ్మెలు ఆర్డినెన్స్‌లతో పరిష్కారం కావని అంటున్నారు; నిజం కావచ్చు కాని కొంతకాలం క్రిందట కేరళలో ఇంజనీరింగ్ సిబ్బంది సమ్మె కొనసాగినప్పుడు ఆ సమ్మెను గురించి తమ ప్రభుత్వం వ్యవహరించిన పద్ధతిని శ్రీసంబూద్రిపాద్ జ్ఞప్తికి తెచ్చుకోవడం ఈ సందర్భంలో కొంత సందర్భశుద్ధిగల విషయం అనిపిస్తున్నది. ఇప్పటి కేంద్ర ప్రభుత్వ సిబ్బందిలో నేమి, రాష్ట్రప్రభుత్వ సిబ్బందిలో నేమి, ఉన్న ఆందోళన "సామాజిక, ఆర్థిక" కారణాల వలన ఏర్పడినదనుకొన్నప్పటికీ, ఆ సామాజిక, ఆర్థిక కారణాలు దేశంఅంతా చెల్లుబడి అవుతున్నాయి. దేశంలో అనేక కారణాలవలన ఆర్థిక రంగంలో తీవ్ర గడ్డ ఏర్పడింది. వరదలవల్లను, అనావృష్టి వలన, పంటలు దెబ్బతింటున్నాయి. ఆహార ధాన్యాలనుగూడా ఇతర దేశాల మీద ఆధారపడవలసి వస్తున్నది కొన్ని కొన్ని రాష్ట్రాలు ఇటువంటి విషయాన్ని గూడా "రాజకీయ దోరాటం" విషయంగా సంభావన చేస్తున్నాయి రాష్ట్ర కేంద్ర సంబంధాలతో ముడిపడుతున్నాయి ఇప్పుడు సిబ్బంది సమ్మె సందర్భంగా జారీ అయిన ఆర్డినెన్సును గూడా అటువంటి పరామర్శకు ఉపాస్కరం అయ్యేలు చెయ్యడం జరుగుతున్నదా అన్న ధోరణి గూడా అనిపిస్తున్నది. ఇదిచాలా ప్రమాదకరమైన ధోరణి అని చెప్పక తప్పదు.

మన రాజ్యాంగం ఫెడరల్ రాజ్యాంగం అని, ఇప్పటి కేంద్రం, రాష్ట్రాలతో సంప్రదించకుండా ఏదు చెయ్యరాదని అన్న పద్ధతిలో ఒకరికి మైనవాదం వెలయించబడుతున్నది. ఇది సరి అయిన వాదం కాదు. ఎందుచేతనంటే రాజ్యాంగంలో రాష్ట్రాలు, రాష్ట్రాల అధికారులు అంటూ గుర్తించబడినా ఈ రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగాలంటూ లేవు; పైగా రాజ్యాంగం సభల సమాఖ్యను సంకల్పించలేదు. "ఇండియన్ యూనియన్" అన్న మాటకు కేంద్రాయత్త అధికార ప్రాబల్యమే సూచికం అవుతుంది. రాష్ట్రాలు కేంద్రాన్ని ధిక్కరించడం రాజ్యాంగం సమ్మతించే విషయం కాదు. ఈ ధోరణి రాజ్యాంగం తగింది కాదు. ఇది దేశానికి క్షేమకరం కాదు అందుచే ఇప్పుడు కేంద్రం దేశం అన్న అభిప్రాయం ధర్మాన్ని పాలించవలసిన పరిస్థితి ఉంది.

ఉద్యోగులపై చర్య ఉపసంహరించాలి

తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:

ఆందోళన చేసిన ఉద్యోగులందరినీ వెంటనే విడుదల చేయాలనీ, సమ్మె సందర్భంగా ఉద్యోగులను ఎదవుల నుంచి తొలగిస్తూ జారీచేసిన నోటీసులను ఉపసంహరించుకోవలసిందనీ ప్రభుత్వానికి తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య విజ్ఞప్తిచేసింది.

సైన్యచర్యలు మాత్రమే తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడడానికి దోహదం చేయగలవని సమాఖ్య చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం వల్ల సర్వీసులలో యికముందు కలిగే అంతరాయాలకు ప్రభుత్వానిదే బాధ్యతకాగలదని కూడా తెలిపారు.

పోలీసుల చర్య. రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ఖండన

హైదరాబాద్ గురువారం నాడు జరిగిన సమ్మెలో కేంద్రప్రభుత్వఉద్యోగులపై పోలీసుల అత్యాచారాలను అఖిలభారత రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఖండించింది. పోలీసుల చర్యల ఫలితంగా పదిమంది మరణించారు. నలభైమంది ఉద్యోగులు అరెస్టు అయ్యారు.

సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనచేస్తూ, దేశంలో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్న సంఘాలకు పోలీసుల అత్యాచారాలు ఒక సవాలుగా ఉన్నాయన్నారు. ఉద్యోగుల సమ్మె హక్కును భగ్నం చేయడానికి అధికారులు కావాలని తమ కున్న శక్తి యంతా ఉపయోగిస్తున్నారు.

పోలీసు లాఠీలను ఖండిస్తూ అఖిలభారత తంతి తపాలా పోలనా సిబ్బంది సంఘానికి చెందిన పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయ శాఖవారు తీర్మానించారు.

అప్పాలలో మరో దోట పోలీసు కాల్పులు

అస్సాంలో గోల్‌పారా జిల్లాలోని ఒక ప్రధాన రైల్వేకూడలి అయిన బోంగాయ్‌గాన్‌లో నేటి నిన్న సమ్మెలోజరిగిన పోలీసుల కాల్పులు జరుపగా తొమ్మిదిమంది గాయపడ్డారు. రాళ్లు విసరడంవల్ల ఇద్దరు మేజిస్ట్రేట్లు, పోలీసులు పలుమంది, కొందరు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారని ఇక్కడికి నిన్న అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

నిన్న ఉదయం కూడా బొంగాయ్‌గాన్‌లో పరిస్థితి ఉద్రేకంగా ఉంది. అనేకమంది రైల్వే ఉద్యోగులు తోడ్యోగులను దుండగులు కొట్టారు.

అక్కడ—గౌహాటి ఎక్స్‌ప్రెస్‌ను ఆపులెట్టాలని ప్రయత్నించినట్లు సమ్మెచేస్తున్న రైల్వే ఉద్యోగులపై ఆరోపణ చేశారు. దవుర్జన్య చర్యకు దిగిన మూకను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

యు పి లో 600 మంది ఉద్యోగుల అరెస్టు

సమ్మె సందర్భంగా ఉత్తర ప్రదేశ్‌లో నిన్న సాయంత్రంవరకు సుమారు 600 మంది కేంద్ర ఉద్యోగులను అరెస్టు చేశారు.

లేఖనో పోలీసుల కాల్పులను ఖండిస్తూ, పిటిషన్ న్యాయ విచారణ జరపాలనీ, ఇందుకు బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండు చేయాలనీ కోరుతూ కాన్పూర్‌లోని వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడు యూనియన్లు విజ్ఞప్తి చేశారు.

అరెస్టు అయిన ఉద్యోగులు: డాంగే, నాథ్ పాయ్ పరామర్శ

ఢిల్లీలోని తిహార్ జైలులో ఉన్న కేంద్ర ఉద్యోగులను అఖిల భారత ట్రేడు యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే నిన్న పరామర్శించారు.

జైలులో పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని శ్రీ డాంగే అన్నారు.

ఆ తర్వాత ఆయన ఇంద్రప్రస్థ భవన్‌కు కూడా వెళ్లారు.

ఉత్తర రైల్వే ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ వాట్‌పాయ్ కూడ తిహార్ జైలుకు వెళ్లి, ఉద్యోగులను చూచారు. కనీస ఆరోగ్య సౌకర్యాలు అయినా లేకుండా వందలకొద్దిమంది ఉద్యోగులను జైలులో నిర్బంధించారని, మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా రెండు రోజులనుంచి రెండువేలమందికి పైగా ఉద్యోగులను జైలులో ఉంచారని శ్రీ వాట్‌పాయ్ ఆరోపించారు. వీరికి న్యాయసహాయం అందించడానికి కోరారు.

ఉద్యోగులకు సి. సి. సి. రావు అభినందన

కాకినాడ: ఉత్తరప్రదేశ్‌లో సమ్మెలో పాల్గొంటున్నందుకు అంతటివారు ఉద్యోగులను అభినందిస్తూ పోస్టుమాన్, సెలెక్షన్ గ్రేడ్ సర్కిల్ యూనియన్‌ల అధ్యక్షుడు శ్రీ సి.సి.కె. రావు ఒక ప్రకటన చేశారు.

కామత్ సూచన

దేశంలో ఉన్న వివిధ ప్రాంతాలలో జరిగిన అత్యాచారాలపై ఉన్నతాధికారి విచారణ జరపాలని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ సూచిస్తూ, ఢిల్లీలోని ఒక ప్రకటన చేశారు. ఈ విచారణ సంఘంలో ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు కూడా ఉండాలన్నారు.

సమ్మె విఫలం: రామానుజం ప్రకటన

మద్రాసు: అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామానుజం నిన్న ఒక ప్రకటన చేస్తూ, సమ్మె విఫలమైనదనీ, సమ్మెవల్ల పరిష్కారమైపోయిందని ఉద్యోగులు భావించరాదనీ, సమస్య యింకా అలాగే ఉన్నదనీ అన్నారు.

అర్డినెన్సువల్ల ఉద్యోగులు పనులోనికి వచ్చారని కేంద్రం భావించరాదంటూ, సమ్మె తమ శ్రేయస్సుకు తలపెట్టబడలేదని గుర్తించడంచేతను, ఉద్యోగులు దేశభక్తితో వ్యవహరించడంవల్లను వారు పనులలోనికి వచ్చారనీ అన్నారు.

జోషీ. నిరాహార దీక్ష: విరమణకు కృషి

తమ నిరవధిక నిరాహార దీక్షను విరమించవలసినదిగా ఎస్. ఎస్. పి. నాయకుడు, కేంద్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘ అధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. ఎం. జోషికి వివిధ కార్మికసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఉద్యోగుల కోర్కెలను అనుసరించగను, ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగాను ప్రజాభిప్రాయాన్ని దిద్దడానికి నిర్ణయించిన సంఘంలో ఉండవలసినదిగా శ్రీ జోషిని వారు కోరారు.

ఎగువకృష్ణా ప్రాజక్టు దశలవారీగా పూర్తి

మైసూరు నిర్ణయం: ప్రత్యేక సహాయానికి కేంద్రప్రభుత్వం విముఖంగా ఉన్నసూచన

బెంగుళూరు, సెప్టెంబరు 21: నీటి పారుదల సదుపాయాలు కేంద్ర సహాయం రాకపోవడంవల్ల, అందువల్ల యీపథకాలకు రాష్ట్ర ప్రణాళికలోనే ఏర్పాట్లు చేసికోవలసిందని మైసూరు ప్రభుత్వానికి కేంద్రం తెలియజేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

రు 140 కోట్లు ఖర్చుతో నిర్మించ దలచిన ఎగువ కృష్ణా ప్రాజెక్టును ప్రత్యేక సహాయానికై కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వంబిత్తిడి చేస్తున్నదనీ, కాని ఇంత వరకు కేంద్రం నుంచి ప్రోత్సాహకరమైన సమాధానంరాలేదనీ కూడా ఆయన చెప్పారు.

అయితే తమ తరువాతి చర్య ఏమియంటే యువజనుల శ్రేయస్సును ప్రధానంగా దృష్టితో పెట్టుకోవలసినదిగా ప్రభుత్వం సాయకులను కోరారు.

ఇంద్రప్రస్థ ఆఫీసులోని పి. పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు పోలీసుల హింసించడాన్ని అరు చేయించాలని కోరుతూ ప్రధానికి జనసంఘ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎల్. సోంధి నిన్న ఒక లేఖ వ్రాశారు. ఈ సంఘటన వల్ల పోలీసులలోను, మేజిస్ట్రేట్లలోను ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారనీ, యీ పరిస్థితిలో ఉద్యోగుల పట్ల న్యాయంగా వ్యవహరించవలసినదనీ కోరారు.

ఉద్యోగులకు సి. సి. సి. రావు అభినందన

కాకినాడ: ఉత్తరప్రదేశ్‌లో సమ్మెలో పాల్గొంటున్నందుకు అంతటివారు ఉద్యోగులను అభినందిస్తూ పోస్టుమాన్, సెలెక్షన్ గ్రేడ్ సర్కిల్ యూనియన్‌ల అధ్యక్షుడు శ్రీ సి.సి.కె. రావు ఒక ప్రకటన చేశారు.

కామత్ సూచన

దేశంలో ఉన్న వివిధ ప్రాంతాలలో జరిగిన అత్యాచారాలపై ఉన్నతాధికారి విచారణ జరపాలని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ సూచిస్తూ, ఢిల్లీలోని ఒక ప్రకటన చేశారు. ఈ విచారణ సంఘంలో ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు కూడా ఉండాలన్నారు.

సమ్మె విఫలం: రామానుజం ప్రకటన

మద్రాసు: అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామానుజం నిన్న ఒక ప్రకటన చేస్తూ, సమ్మె విఫలమైనదనీ, సమ్మెవల్ల పరిష్కారమైపోయిందని ఉద్యోగులు భావించరాదనీ, సమస్య యింకా అలాగే ఉన్నదనీ అన్నారు.

అర్డినెన్సువల్ల ఉద్యోగులు పనులోనికి వచ్చారని కేంద్రం భావించరాదంటూ, సమ్మె తమ శ్రేయస్సుకు తలపెట్టబడలేదని గుర్తించడంచేతను, ఉద్యోగులు దేశభక్తితో వ్యవహరించడంవల్లను వారు పనులలోనికి వచ్చారనీ అన్నారు.

జోషీ. నిరాహార దీక్ష: విరమణకు కృషి

తమ నిరవధిక నిరాహార దీక్షను విరమించవలసినదిగా ఎస్. ఎస్. పి. నాయకుడు, కేంద్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘ అధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. ఎం. జోషికి వివిధ కార్మికసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఉద్యోగుల కోర్కెలను అనుసరించగను, ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగాను ప్రజాభిప్రాయాన్ని దిద్దడానికి నిర్ణయించిన సంఘంలో ఉండవలసినదిగా శ్రీ జోషిని వారు కోరారు.

జకర్తా వద్ద 2 రైళ్ళ ఢీ

30 మంది మృతి

జకర్తా, సెప్టెంబరు 21: జకర్తాకు దక్షిణంలోని చెపాక్‌వద్ద నిన్న రెండు రైళ్లు ఢీకొన్న ఫలితంగా 30 మంది మరణించారని 150 మందికి పైగా గాయపడ్డారని చెపాక్‌లోని అముతలి అధికారులు తెలియజేశారు.

గాయపడినవారిలో 48 మంది పరిస్థితి తీవ్రంగా వున్నదని చెప్పారు.

చెపాక్‌వద్ద ఒకేసారి (జకర్తాకు 25 మైళ్ళు) ఒక ప్యాసెంజరు రైలులో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొన్నదనీ అనేక బోగీలు పట్టాలు తొలగి తలక్రిందులుగా పడిపోయాయి.

ఇండోనేషియాలో గత 20 సంవత్సరాలలోను ఇంత పెద్దగా రైలు ప్రమాదం సంభవించలేదు.

నిన్నటి ప్రమాదంలో అనేక ప్రయాణికులు రైలు పెట్టెల శిథిలాలలో ఇరుక్కుని పోయి వున్నారని అధికారి ఒకరు చెప్పారు.

టోక్యో, సెప్టెంబర్ 21—జపాన్‌లో 5 రోజులు పర్యటన అనంతరం లోక్‌సభ సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, నిన్న హాంకాంగ్ మీదుగా స్వదేశం బయలుదేరారు.

క్రీడారంగం

క్రిష్టన్, లాల్ ఫైనల్స్

మార్పు మండలం డేవిస్‌కప్ ఫైనల్స్

టోక్యో, సెప్టెంబరు 21: ఇక్కడ వారల్—ఎస్. ఎస్. సభ్య జరుగుచున్న టూర్నమెంటులో డేవిస్‌కప్ ఫైనల్స్ పోటీలో భారత్ నేడు జపాన్‌పై 2—0 మ్యాచ్‌లతో లభిక్యత పొందగలిగింది.

సింగిల్స్‌లో భారతీయులు చెందిన రామనాథ్‌కృష్ణన్ జపాన్ ఆటగాడు కోజేవతంబెను 6—2, 3—6, 6—3, 6—2 స్కోరుతో వోడించాడు.

అంతకు ముందు పోటీలో ప్రేమ్‌జిత్ లాల్ జపానుకు చెందిన కిషిరోయానగిరిని 6—2, 1—6, 6—4, 6—3 స్కోరుతో వోడించాడు.

ఈపోటీలో గెలిచినజట్టు పశ్చిమ జర్మనీతో పోటీ చేయాల్సి వుంది.

—:o:—

కేంద్రంపై కేరళ ధిక్కారం

రాష్ట్ర గవర్నర్ నివేదిక కోసం ఢిల్లీ నిరీక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా జారీ చేయబడిన అర్డినెన్సును పాటించవలసిందిగా తాను చేసిన సూచనను కేరళ ప్రభుత్వం ఖాతరు చేయని విషయమై, కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథన్ పంపే నివేదిక కోసం కేంద్ర ప్రభుత్వం వేచిచూస్తుంది.

అత్యవసర సర్వీసుల అర్డినెన్సు క్రింద చర్యలు తీసుకోబోదానికి కేరళ ప్రభుత్వం నిరాకరించడమేగాక ప్రభుత్వ కార్యకలాపాలకు అవరోధం కలిగే విధంగా ఉద్యోగులు వ్యవహరించకుండా ఉండేందుకు ప్రభుత్వ ఆస్తి పన్నులకు నష్టం వాటిల్లకుండా చూడగలని కేంద్రానికి తెలిపింది.

పార్లమెంటు ఆమోదించిన శాసనాలను అమలు పరచాలని రాజ్యాంగంలోని 256 వ అధికరణాన్ని ఏ రాష్ట్రమైనా ఉల్లంఘిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ కేంద్రం ఉత్తర్వులు పంపే అధికారాన్నికలిగి ఉన్నది. ఈ ఉత్తర్వును కూడా నిరాకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే రాజ్యాంగంలోని 365వ అధికరణాన్ని పురస్కరించుకొని దానిపై రాష్ట్రపతిపాలన పెట్టవచ్చును.

ఇది కేంద్రానికి సంబంధించిన వ్యవహారమైనప్పటికీ, కేరళ గవర్నర్ నివేదిక కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.

కేరళ ప్రభుత్వం, కేంద్రం అర్డినెన్సు బహిరంగంగా తిరస్కరించినందుకు కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది.

—:o:—

పెద్దపులిగా మారిన పెద్దపులి

గౌహతి, సెప్టెంబరు 21: గోయల్పారా జిల్లాలోని మందార్ గ్రామం సమీపంలో పరుగుమళ్లిన ఒక పెద్ద పులి "పవిత్రమైన పెద్దపులి"గా మారిపోయింది.

దానాను 40 సంవత్సరాల ఎదుట్టు ఉంటుందని భావించబడుతున్న ఈ పెద్దపులి గోలో కొండల జిల్లా సమీపిస్తూతోనే ఒక దేవాలయానికి ప్రదక్షిణ చేయడం ఉంటుంది. దేవాలయం నుంచి అది కాస్సేపు మోకాళ్లపై ఆ తర్వాత అడవుల్లోకి వెళ్లిపోతూ ఉంటుంది.

దేవాలయం పూజారి యిచ్చే ప్రసాదాన్ని ఆ పులి అప్పుడప్పుడు స్వీకరిస్తూ ఉంటుంది. ఆ పూజారి ఆ పులికి "పవిత్రమైన పెద్దపులి" అని పేరు పెట్టారు.

పులి ప్రసాదాన్ని స్వీకరించిన అనంతరం గుడిలోని దేవతకు మోకరిల్లి మొక్కి వెళ్లిపోతుంది. (యు. ఎన్. ఐ)

—:o:—

మాస్కో, సెప్టెంబరు 21: ప్రస్తుతం సోవియట్ యూనియన్‌తో పర్యటిస్తున్న పశ్చిమ పాకిస్తానీ గవర్నర్ నవాబ్‌జాదా మూసా నిన్న రష్యా ప్రధాని కొసిగిన్‌ను కలుసుకున్నారు. పరస్పర ఆసక్తికరమైన సమస్యలపై వీరు సుదీర్ఘంగా చర్చించినట్లు టాస్ తెలిపింది.

దినఫలం

సూర్యోదయ వ్యవహారాలు: సెప్టెంబరు 22, ఆదివారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. 23 సోమవారం— మధ్యాహ్నం గం. 2.36 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: సెప్టెంబరు 22, ఆదివారం— తిథి మంచిది కాదు. నక్షత్రం సామాన్యం (మిత్రయోగం మంచిది) 23 సోమవారం మధ్యాహ్నం గం. 2.36 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (సిద్ధయోగం మంచిది కాదు.)
(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: సెప్టెంబరు 22—మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు కార్యరూపాన్ని ధరించే సమయంలో కొత్త సమస్యలు తలయెత్తగలవు. వృత్తిలో అనుకోని క్రమక్రమగురి కాగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారం బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో మార్పులకోసం ప్రయత్నం చేయడానికి యిది సమయం కాదు. ఉన్నత సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం అవసరం.

22.9.1968 ఆదివారం

శక సం. [illegible] ప్రజోత్పత్తి సం. 31

మేషం

ఈ దినం మీ కార్యక్రమాలకు అనుకూలమైన మార్పులు వస్తాయి. రాజకీయవ్యవహారాల్లో ప్రతిపక్షాల సంబంధం పెరుగుతుంది. అదిన బరంకోసం వ్యయం పెరుగుతుంది. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల ముందుముందు కూడా ఉపయోగం ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం

మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలుతగవుడి వకార్యాలు వెనకేరతాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తిలో అనుకూలమైన వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

ఈ దినం మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. చూతన విషయాలను తెల్సుకొంటారు. అనూరాధ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవచ్చు. ప్రయాణాలోచనలు చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. శతభిషా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

23_9_1968 సోమవారం

శక. సం. 1890 అశ్వయుజ మాసం 1

మేషం

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు మీద ఆధారపడియే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ప్రయాణాలోచనలు చేస్తారు. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తిలో మాతవావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ

నిష్కపటి, ఉదార స్వభావుడు ఎ. సి.

నెల్లూరులో కాంస్యవిగ్రహం ఆవిష్కరిస్తూ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి శ్రద్ధాంజలి

నెల్లూరు, సెప్టెంబరు 21:

స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డి అఖిలాంధ్ర కేశవరావుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు, నిష్కపటి అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో జోహారులు అర్పించారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నేటిసాయంత్రం ఇక్కడ సుబ్బారెడ్డి పార్కువద్ద, ఆయన కాంస్యవిగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ సభకు 50వేలమం దికిపైగా ప్రజలు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇలా అన్నారు: నెల్లూరు పట్టణంలో తెలియని ఎ. సి.ని గురించి నేను ఏమిచెప్పగలనని ముఖ్యమంత్రి చమత్కరించారు. 30 ఏళ్లు మీ జీవితాలతో పెనవేసుకున్న శ్రీ ఎ. సి.ని గూర్చి చెప్పడం కష్టమే. 40 ఏళ్లుగా మాకు మంచి స్నేహం. రాజకీయాలలో కూడా కలసి ఉండే వారం. తప్పుచేసినా, ఒప్పుచేసినా ఒకవ్యక్తినిపైకి ఎత్తినా, క్రిందకు దించినా కలసే చేసేవారం. ఎ. సి.తో స్నేహం చేసినా సరదాగానే ఉండేది. యుద్ధం చేసినా సరదాగానే ఉండేది. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆయన ప్రజాబంధువు. సహాయం అర్థించిన ప్రతివ్యక్తికి సహాయం చేసిన ధన్యజీవి ఎ. సి. మనిషి ఎంత ఆజానుబాహువో అంత విశాలమైన హృదయం కలవాడు. మనిషి అప్పుడప్పుడు కొంత మొరటుగా ఉండేవాడు. కపటంకూడిన మొరటు కాదు. ఆయనలో పెద్దలోపం ఏదైనా ఉన్నదంటే 25 ఏళ్లు మున్సిపల్ చైర్మన్ చేయడమే. పట్టణ ప్రజలు ముందుగా ఆయనను రాష్ట్రస్థాయికి పంపిపుంటే, ఆయన ఎక్కువ సేపటికి ఉండేవారు.

సుబ్బారెడ్డితో వచ్చిన ఎబేదలను ప్రస్తావించి, ముఖ్యమంత్రి ఇలా అన్నారు: 'మిత్రుల మధ్య బేధాభిప్రాయాలు రావడం దురదృష్టకరమైన తప్పనిసరి సంఘటన. ప్రజాస్వామ్యంలో అభిప్రాయబేదాలు వచ్చినా, వ్యక్తిగత సంబంధాలు తెగకుండా ఉండటం మంచి లక్షణం. మేము గట్టిగా బేధాభిప్రాయాలు ఉన్నరోజులలో కూడా వ్యక్తిగత సంబంధాలు పోగొట్టుకోలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు ఉద్ధతంగానే వ్యవహరించాం. నేను ఆయనను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకొనడం కొందరికి ఆశ్చర్యం కలిగించి ఉండవచ్చు. అయితే అందుకు ఎవరూ ఆభ్యంతరం చెప్పలేదు. రాష్ట్రానికి ఆయనసేవలు అవసరమనే దృష్టితో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఆయనను మంత్రిపదవి ఇచ్చినందుకు నేను ఒక్కరోజూ చింతించలేదు. ఆయన కూడా వాటా నమ్మకం చిస్తామన్నారు.

"రాజకీయాలలో అభిప్రాయబేదాలు వచ్చినప్పుడు సాధ్యమైనంతవరకు పామరత్వంగా చూచుకుపోతే మరింత పురోగమనం చెందగలమని నాకెద్దేకం. శ్రీ సుబ్బారెడ్డి 61 వ ఏటనే చనిపోయారంటే పెద్దవయస్సుకాదు. ఆయనఉంటే వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ సహాయం చేసేశక్తి ఉండేది. ఆయన సహాయ సహకారాలను నాకు ఇస్తామన్నప్పుడు అనేక ప్రజాసమస్యలను పరిష్కరించుకోగలమనుకున్నాం. ఆయన భవితుకిదేహం లేకపోయినా కాంస్యవిగ్రహంచేసి ఈ గౌరవం చేస్తున్నామంటే, మంత్రి చేశాడనిగాని, చైర్మన్ చేశాడనిగానికాదు. ప్రజల సమస్యలతో నిత్యం మమకగుతూ, తేలుతూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్నందున ఆయన వ్యక్తిత్వానికి ఇప్పుడు శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. ఆయన సిపల్లైన ప్రజానాయకుడు. మనిషికి ఉద్రేకం ఉండటం మంచిదే. అంతే ఎల్లప్పుడూ ఉద్రేకం ఉండటం మంచిదికాదు.

"ప్రజాహృదయాన్ని తెలుసుకొంటే కార్యక్రమాలు సాధించుకోగలం. ప్రకాశంవంటి ప్రజాహృదయాన్ని తెలుసుకుని వ్యవహరించే నాయకులు మనకు లోగడ ఉండేవారు. అందరూ ఏకోన్ముఖంగా కృషిచేసి, పురోభివృద్ధి సాధించాలి. ధైర్యం, సాహసం, మొరటుతనం, త్యాగం, అవ్యక్తవ్యక్తి శ్రీ ఏ. సి. వృతి మనకు పెద్దదిక్కులు" అని ముఖ్యమంత్రి శ్రద్ధాంజలి ఘటించారు.

సభకు అధ్యక్షత వహించిన కేంద్ర నీటి పారుదలశాఖా మంత్రి డా. కె. ఎల్. రావు మాట్లాడుతూ, దేశాభివృద్ధి కృషిలో స్వర్గీయ సుబ్బారెడ్డి చేసిన త్యాగం అపూర్వ మైనదని అభివర్ణించారు.

శ్రీ సుబ్బారెడ్డి పట్టుదల, ధైర్యం చాలా గొప్పవి. ఇతరులను ఉత్తేజపరచేవి అని కూడా డా. రావు పేర్కొన్నారు.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి సహాయమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నెల్లూరుబిడ్డలకు ఒక ప్రాముఖ్యత తీసుకువచ్చిన వ్యక్తి శ్రీ ఏ. సి. అని జోహార్లర్పించారు. ఆయన ఉదారహృదయం గల వాయకుడు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆదర్శాలతో దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

రాష్ట్రమంత్రి శ్రీ చెంచురామానాయుడు మాట్లాడుతూ, స్వర్గీయ సుబ్బారెడ్డి రాజకీయ దురంధరుడు అని ప్రస్తుతించారు.

నెల్లూరు పట్టణాభివృద్ధిలోను, రాష్ట్ర రాజకీయాలలోనూ ఆయన అద్వితీయమైన పాత్రను నిర్వహించారని శ్రీ చెంచురామానాయుడు శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్ర రహదార్లమంత్రి శ్రీ జి. వి. నరసింగరావు మాట్లాడుతూ, శ్రీ సుబ్బారెడ్డి దైర్యసాహసాలకు మారుపేరని అభివర్ణించారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు మాట్లాడుతూ మహనీయులు జీవన్ముక్తులు అనే విషయం శోకసభ జరుపుకోవలసినదిగా చేస్తాయన్నారు. శ్రీ సుబ్బారెడ్డి కారణజన్ములు. ఆయన సేవాకార్యాన్ని తాను గొప్ప విశేషంగా భావిస్తున్నానని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

శ్రీ నరసింహారావు ఇంకా ఇలా అన్నారు "శ్రీ సుబ్బారెడ్డి లోకోత్తర గుణములు కలవారు. హుందాతనంతో వ్యవహరించారు. ఆ హుందాతనాన్ని ఇతరులపై ప్రదర్శించారు. ధైర్యసాహసాలకు పెట్టింది పేరు. శ్రీ ఎ.సి. అని సాధారణంగా చెప్పుకుంటాం. నవరసాలు ఒలికించిన వ్యక్తిత్వం ఆయనది. నెల్లూరు ప్రజలకు ఆయన ప్రేరణ స్ఫూర్తి ఉంటుంది. నెల్లూరు ప్రజ హృదయాలలో గొప్ప స్థానాన్ని ఆక్రమించుకున్నారు. ఇక్కడ నెలకొల్పిన ప్రతిమ అక్షయమైనది. ఆయన దివ్య స్మృతికి, నవ్య స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను."

ఇరిగేషన్‌మంత్రి శ్రీ సిద్ధారెడ్డి మాట్లాడుతూ, శ్రీ సుబ్బారెడ్డి విశిష్టమైన వ్యక్తి అన్నారు. నిస్వార్థంగా విశిష్టలక్షణంగా ప్రజాసేవ చేసిన సహనీయుడు అని ప్రశంసించారు. అందుకే ఆయన ఎవరికీ తల ఒగ్గలేదు. ఏ.సి. వంటి వాయకులు అరుదు అని ఆయన వివరించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, శ్రీ సుబ్బారెడ్డి 25 ఏళ్ల ఏకైక నాయకుడుగా పరిపాలన చేశారని, 1960 లో ఎలక్షన్ కమిటీకి పోటీచేయడానికి శ్రీ సుబ్బారెడ్డి నిర్ణయించుకున్నారని, మంత్రి పదవిని వదులుకోడానికైనా అంగీకరించారు కాని, తమ నిర్ణయాన్ని మానుకునేందుకు అంగీకరించలేదని శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ సభకు దాదాపు లక్షమంది హాజరయినారు. శ్రీ నాన్లు శేషారెడ్డి ముఖ్యమంత్రికి నమస్కారం సమర్పించారు.

శ్రీ సుబ్బారెడ్డిగారి సంబంధిత కంచు విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ఆ ప్రాంతాన్ని అంతా దేదీప్యమానంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. శ్రీ వెంకటాచలస్వామి తదితరులు ఆలపించిన మధురగీతాలు కూడా ఆకట్టుకున్నాయి.

శ్రీ సుబ్బారెడ్డి గారి సమాధికి పూలదండలు వేశారు.

ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా 10 పేద కుటుంబాలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఎ. సి జీవిత విశేషాలు

1906 మార్చి 17 వ తేదిన రాజమండ్రిలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి జన్మించారు. పిలిగి పెద్దనారాయణ నెల్లూరు పురపాలక సంఘానికి 25 సంవత్సరాలు అధ్యక్షులుగా పని చేశారు.

నెల్లూరు పంచాయతీ కోర్టు మెంబరుగా, పర్మిషెంటు ఫీడ్ కార్యాలయం డైరెక్టరుగా, తాలూకా బోర్డు సభ్యుడుగా, కో—ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టరుగా, సహకార మార్కెటింగ్ సంఘం అధ్యక్షులుగా, జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగా, వి. ఆర్. కళాశాల కార్యదర్శిగా, తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర పురపాలక సంఘాల అధ్యక్షుల సంఘం అధ్యక్షులుగా ఆయన వ్యవహరించారు. నెల్లూరులోని వివిధములయిన సంస్థలకు ఆయన సేవా భాగ్యం లభించింది.

ఆయన జీవితంలో నెల్లూరు అంతర్భాగంగా కొనసాగిందనవచ్చు.

వారి శక్తి సామర్థ్యాలు నెల్లూరు పట్టణానికి, జిల్లాకు మాత్రమే పరిమితం కాలేదు. శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభుత్వం చేసిన మంత్రివర్గంలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి స్థానికి వ్యవసాయశాఖ స్వీకరించారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన మంత్రి పదవికి రాజీనామా సమర్పించి వచ్చారు.

1962 ఎన్నికలలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికైనారు. నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రిగా రాష్ట్రానికి ఆయన ఎనలేని సేవ చేశారు. ఆహార శాఖ మంత్రిగా కూడా వ్యవహరించారు. హోంశాఖ మంత్రిగా పనిచేస్తూ కాన్సర్ వ్యాధితో బాధపడి ఆయన మృతి చెందారు.

శ్రీ సుబ్బారెడ్డికి కళాశాల పట్ల అదరాభిమానం. విరోధినైనా ఘటంతట్టి సత్కరించి ఉపకారం చేయగల ఉదారులు.

1942లో నెల్లూరులో హిందూ ముస్లిం తగాదాలు జరిగినప్పుడు నాటి కలెక్టరు శ్రీ జె. తో తిరిగి శాంతి నెలకొల్పడానికి ఎంతగానో కృషి చేశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి తండ్రి జిల్లా పరిషత్ సూపరింటెండెంటుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. వీరి జ్యేష్ఠ సోదరుడు శ్రీ ఎ. రంగారెడ్డి (ఆసం సంజీవరెడ్డి ఎం. ఎల్. ఎ. తండ్రి) కూడా జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. వీరి తమ్ముడు శ్రీ ఎ. వెంకటరెడ్డి నెల్లూరు పురపాలక సంఘం అధ్యక్షులుగా ఉన్నారు.

ఇందుకూరుపేట మండల అధ్యక్షులు శ్రీ శ్రీ అంగం ఏకవత్సలరెడ్డి ఎ. సి. కుమారులు.

కాంగ్రెసు స్వాతంత్ర్యోద్యమంలో ఎ. సి. మూడు మాసాలు కారాగార అనుభవించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా, ఎ. ఐ. సి. సి సభ్యులుగా ఆయన వ్యవహరించారు.

బర్కత్‌ఫ్‌కు గురైన కేంద్ర సిబ్బంది

రక్షణకు భద్రత:

పీటర్ అల్వారిస్ హామీ

బొంబాయి, సెప్టెంబరు 21: బర్కత్‌ఫ్ నోటీసులు జారీచేయబడిన తంతితపాలాశాఖ ఉద్యోగులను రక్షించడానికి కేంద్ర సిబ్బంది సమిష్టి కార్యాచరణ మండలి చేయగలిగిన సహాయమంతా చేయగలదని, మండలి కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ నేడిక్కడ హామీ యిచ్చారు.

ఆయన ఒక పత్రికా ప్రకటనచేస్తూ, ఏ శాఖలో, ఎక్కడ సమ్మెలుగానైనా సంబంధించిన చర్యలు జరిపినా, కార్యాచరణ మండలి దానికి సమిష్టిగా బాధ్యుడు కాబట్టి ఫలితంగాని, అందుబాటులోవున్న అన్ని మార్గాలద్వారా దానికి వ్యతిరేకంగా పోరాటం జరపాలని నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు.

—:o:—

మందకొడిగా పనిచేస్తే చర్య

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: మందకొడిగా పనిచేయడానికి సంబంధించిన ఎట్టి గడువు అనుసరించే ప్రభుత్వోద్యోగులపై అత్యవసర సర్వీసుల ఆర్డినెన్స్ క్రింద చర్యగైకొనడం జరుగుతుందని, నేటిరాత్రి ఇక్కడ అధికారికంగా ఒక ప్రకటన ప్రకటన వెలువడింది.

ఈ మేరకు అమలుపరిచిన చర్యలు గైకొనవలసిందని తంతి, తపాలాశాఖ తన పర్యవేక్షక అధికారులకు ఆదేశించింది.

ఆర్డినెన్స్ ప్రకారం ఒక అత్యవసర సర్వీసులో చెప్పుకోదగ్గంతగా పని ఆగిపోడానికి, లేదా తగ్గిపోడానికి దారితీసే అవకాశంగల చర్య కూడా 'సమ్మె' గానే పరిగణించబడుతుంది.

—:o:—

'నిబంధనల ప్రకారం పని'

బొంబాయి కేంద్ర సిబ్బంది కార్యాచరణమండలి విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 21: "ఇటి నుంచి 'నిబంధనల ప్రకారం పని' చేయడం ప్రారంభించవలసిందని, బొంబాయిలోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమిష్టి కార్యాచరణమండలి, రైల్వే ఉద్యోగులలోనూ తన శాఖలన్నింటినీ కోరిందని, మండలి అధ్యక్షుడు శ్రీ శామ్యూల్ అగస్టైన్ చెప్పారు.

నిత్యావసర సర్వీసుల ఆర్డినెన్సుపై

కేరళ ప్రభుత్వ వైఖరి బాధ్యతా రహితం

—కేంద్ర న్యాయశాఖామంత్రి వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన విషయాలలో ఒక రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వహించలేకపోయినట్లయితే, "అది కేంద్ర ప్రభుత్వంతో సహకరించక దానిని ధిక్కరించినట్లు అవుతుంది. రాష్ట్ర ప్రజలకు బాధ్యతారహితంగా వ్యవహరించినట్లుకూడా అవుతుంది"ని కేంద్ర న్యాయ శాఖా మంత్రి శ్రీ పి. గోవిందమేనన్ నిత్యావసర సర్వీసుల నిర్వహణ విషయంలో జారీ అయిన ఆర్డినెన్స్ పట్ల కేరళ ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరిని ప్రస్తావించి నిన్న ఇక్కడి అన్నారు.

ఆర్డినెన్స్ విషయంలో కేంద్రం ఆదేశాలను ధిక్కరించాలని కేరళ మంత్రివర్గం నిర్ణయించుకున్నట్లుగా వెలువడిన వార్తల దృష్ట్యా రాజ్యాంగపరిధిలో ఉద్భవించిన సమస్యలు వ్యాఖ్యానించవలసినదని పత్రికా విలేకరుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ఆయనను కోరడం జరిగింది.

శ్రీ మేనన్ సమాధానం కు ప్రత్యుత్తరమిస్తూ, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సహకార పద్ధతిలో వ్యవహరించక పోయినట్లయితే రాజ్యాంగపరిధిలో నిరంతర సంఘర్షణ ఏర్పడే అవకాశం కలదన్నారు.

కేరళ ప్రభుత్వాన్ని ప్రత్యేకించి పేర్కొనకుండా, ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన విషయాలలో రాష్ట్రప్రభుత్వాలు కేంద్రంతో సహకరించాలని శ్రీ మీనన్ అన్నారు. అవి ఆ పని చేయనప్పుడు సహాయ నిరాకరణకు పాల్పడినవేగాక, ప్రజలకు హాని కలిగించినవి కూడా అవుతాయని ఆయన తెలిపారు.

తంతి తపాలా శాఖను శ్రీ మీనన్ ఈ సందర్భంలో ఉదహరిస్తూ, ఆ శాఖ కేంద్రప్రభుత్వ అధికారాన్ని విస్తరింపజేయడం కోసంకాక, ప్రజల కోసం ఏర్పడి నట్టిదని తెల్పారు. తంతి తపాలా శాఖలో పని నిర్వర్తిస్తూ, ఆ శాఖ కార్యకలాపాలను స్థంభింపజేయడానికి జరిగే ప్రయత్నాలను నిరోధించవలసిందని కేంద్రం జారీచేసే ఆదేశాలు పాటించబడనప్పుడు బాధపడేది ప్రజలేనని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవలసిన బాధ్యత ముందు రాష్ట్ర ప్రభుత్వంపై నున్నదని, అది అలా కాక బాధ్యతారహితంగా ప్రవర్తించినది కాగలదని శ్రీ మీనన్ వివరించారు.

కేంద్రం అర్డినెన్సును ధిక్కరించిన పక్షాన అలా చేయడానికిగాని, లేదా ప్రతిఘాతం చేయడానికిగాని నిరాకరించడం సూత్రమే కేరళ ప్రభుత్వం చేసిన పని అని ఒక విలేకరి మంత్రి దృష్టికి తెచ్చారు.

శ్రీ మీనన్ ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, ప్రత్యేకించి తంతి, తపాలాశాఖ రైల్వేల వంటి ముఖ్యమైన రంగాలలో సమ్మె చేయడం చట్టవిరుద్ధమని ప్రకటించడమే ప్రచురణదిబ్బలనకుండా చూడవలసిన బాధ్యత ఎలాంటి ప్రభుత్వానికైనా ఉంటుందన్నారు.

కొన్ని మాసాల క్రితం కేరళ ప్రభుత్వ సిబ్బంది జరిపిన సమ్మెను శ్రీ మీనన్ ఈ సందర్భంలో ప్రస్తావించి సవివాలయ సిబ్బంది సమ్మెలో పాల్గొనరాదని, అట్లా పాల్గొన్నవారి సీనియారిటీ రద్దు కాగలదని ఆ కేరళ ప్రభుత్వమే ఒక ఆర్డినెన్స్ జారీ చేసిందన్నారు. అలాంటి పరిస్థితులలోనే కేంద్రం దేశ ప్రజల సంక్షేమాన్ని కాపాడేందుకు ఒక అదేశం ఇచ్చినప్పుడు రాష్ట్రాలు దానిని పాటించాలన్నారు.

కేంద్రప్రభుత్వోద్యోగులకొరకిలపట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరినికూడా శ్రీ మీనన్ ఈ సందర్భంలో ప్రస్తావించారు. కరువుభత్యాన్ని ప్రాతిపదిక వేతనంతో కలిపే సమస్యను పరిష్కార్థ నిమిత్తానికి నిర్వేదించడానికి ప్రభుత్వం సంసిద్ధత తెల్పిందన్నారు.

అనంతరం ప్రాతిపదికగా కేంద్రప్రభుత్వోద్యోగులకు కనీస వేతనం ఇచ్చే సమస్యను ప్రస్తావించి, ఈ కోరికను ప్రభుత్వ సిబ్బంది విషయంలో మాత్రమే తక్షణం మన్నించే వీలులేదని ప్రభుత్వం భావించిందని, అయినప్పటికీ, అనంతరం ప్రాతిపదికగా కనీస వేతనం నిర్ణయం కావాలన్న కోరిక నిరభ్యంతరమైనదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారని వివరించారు.

నంబూద్రిపాద్ వ్యాఖ్య

కేంద్రప్రభుత్వ సిబ్బంది ఒక రోజు సమ్మె వంటి విషయాలను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాలను నిశ్చయంగా రాష్ట్ర ప్రభుత్వాలపై రుద్దుతున్నట్లయితే, కేంద్ర—రాష్ట్ర సంబంధాలు దిగజారిపోవడం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ విచ్ఛిన్న ప్రయత్నంతో పోల్చారు.

'కాంకిభద్రతల' రాష్ట్రాల అధికారానికి సంబంధించిన విషయాలు, ప్రాంతభద్రతల పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకార ప్రయోజనాలున్నప్పుడు పరస్పర సంప్రదింపులద్వారా మాత్రమే దాని పరిష్కారాలని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వ సిబ్బందిపట్ల కేరళ ప్రభుత్వ వైఖరికి సంబంధించి కేరళ పి. పి. పి. నాయకులు, అదితరులు రాజ్యాంగానికి, రాజకీయాలకు సంబంధించిన కొన్ని సమస్యలను లేవనెత్తారని, ప్రస్తుత విషమపరిస్థితి కేంద్రం సృష్టించినదని ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

సమ్మె జరగకుండా నిరోధించడానికి అరెస్టులు, ప్రాసిక్యూషన్‌లు జరపమని రాష్ట్రాలను 'సలహా' యివ్వాలన్న కేంద్రం అసాధారణ నిర్ణయంవల్ల కేరళలో శాంతిభద్రతలు దిగజారిపోవడమే సంభవిస్తుందని ఆయన అన్నారు.

కేరళలోని తన ఆఫీసుల 'రక్షణ'కు కేంద్ర రిజర్వు పోలీసులను నియోగించాలని కేంద్రం ఏకపక్షంగా నిర్ణయించడం రాజ్యాంగానికి విరుద్ధమని ఆయన విమర్శించారు.

—:o:—

కేంద్రానికి కేరళ ఐక్యసంఘటన తీవ్ర నిరసన

రిజర్వు పోలీసులను పంపడంపై

తిరువేంద్రం, సెప్టెంబరు 21: రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా కేంద్ర ప్రభుత్వం కేరళకు కేంద్ర రిజర్వు పోలీసులను పంపడంపై, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోవున్న వామపక్షసంఘటన తాలూకు సమన్వయ సంఘం "తీవ్రనిరసన" తెల్పింది.

కేంద్ర రిజర్వు పోలీసులను పంపడం "రాష్ట్ర పరిపాలనలో కేంద్రం జోక్యం చేసుకోవడమే"నని అభివర్ణిస్తూ, సమన్వయ సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కేంద్రప్రభుత్వోద్యోగుల లాంఛనపు సమ్మె విషయమై రాష్ట్రప్రభుత్వం అనుసరించిన వైఖరిని సమన్వయ సంఘం ఆమోదిస్తూ, రాష్ట్రప్రభుత్వ వైఖరి సరియైనదని దిరి మిలా సంభవించిన సంఘటనలు ఋజువుపరచినట్లు పేర్కొన్నది.

—:o:—

భారతీయులపై భూటాన్ ఆంక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: భారతీయులను నిరోధించుటగా ప్రకటిస్తూ, భూటాన్‌లోకి ప్రవేశించడానికి భూటాన్ ప్రభుత్వం జారీచేసిన గుర్తింపు కార్డులను వారు కలిగి వుండాలని ఆదేశిస్తూ జారీచేసిన నోటిఫికేషన్‌కు వివరణ తెల్పవలసిందని భారత ప్రభుత్వం భూటాన్ ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్రపాలిత ప్రాంతాలు

ఎ. ఆర్. సి. సభ్యులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:

[illegible] సంబంధాలు నిర్వహించడం [illegible] ఒడ్డిన సభ్యులు, కేంద్రపాలిత ప్రాంతాలు సమస్యలు [illegible] రాష్ట్రాలతో సమానంగా [illegible] సమకూర్చాలని, అవి [illegible] ప్రత్యేక రంగాలలో కేంద్రప్రభుత్వానికి కమిషను అయిన ఉండాలని పరిపాలనా సంస్కరణల పరిశీలన బృందానికి సూచన చేసింది.

శాసనసభను కల్గిన విషయంలోగల అధికారాల విషయంలో, సరియైన దామాసు సభ్యులకు సాధ్యమైనంత మేరకు ఉండాలని బృందం సూచించింది. అంతేకాక ఖ్యాతి పరిశీలనసభ ఆమోదించిన ప్రతి సమస్య రాష్ట్రపతి ఆమోదానికి పెట్టడానికి వీల్లేదు. అంతేకాక, పట్టణ చేయి చేయి మధ్య కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించవలసిన అవసరం ఉండదు.

మంత్రి మండలితో విబేదించడానికి వివాదగ్రస్తమైన అంశాన్ని నిర్ణయించేందుకు రాష్ట్రపతికి నివేదించడానికి పాలకునికి వీలు కల్పిస్తూగల నిబంధనలో మార్పు అవసరం లేకపోయినప్పటికీ, ఈ అధికారం వినియోగం అత్యంత అసాధారణ పరిస్థితులకు పరిమితం కావాలని బృందం భావిస్తున్నది.

E. L. & B. C. లో A. C. రేడియో

ఇండియాలో మొదటిసారిగా ప్రవేశపెట్టబడినది.



ఈ గొప్ప అవకాశమును ఉపయోగించుకొని తమ వ్యాపారమును అభివృద్ధి చేసుకొనవలసినదిగా రేడియో వ్యాపారస్థులందరిని కోరడమైనది. ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్ పదవికి, వర్తక వివరములకు దరఖాస్తు చేయండి. ఉచితముగా వివరములు పంపబడును. ఇంగ్లీష్ లేక హిందీలోనే ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయ కోరడమైనది.

SHASHI RADIO CORPORATION

A 8/30, Rana Pratap Bagh. DELHI-7.

గమనిక: మేము ఎమర్జెన్సీ & ఎలెక్ట్రికల్ లాంప్స్‌పార్మర్లను కూడా తయారుచేస్తాము.

ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసుల చర్యలు

దర్యాప్తుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో నిన్న పోలీసులు అత్యాచారాలు జరిపారని వచ్చిన వార్తలపై దర్యాప్తు జరపవలసిందని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎన్. రుధా నేడు డిప్యూటీ కమిషనరుకు ఆదేశించారు నిన్న అక్కడి పోలీసులు ఏదేపజి జరిపిన లాఠీచార్జీలు, బాష్పవాయి ప్రయోగాలవల్ల యిద్దరు మరణించడం, మూడువందలమంది గాయపడడం జరిగింది.

ఇంద్రప్రస్థ భవన్‌లో కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖ, ఢిల్లీ పాలక వర్గం కార్యాలయాలు ఉన్నాయి. నిన్నటి సంఘటనలకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, నిష్పక్షపాత ఉత్తర్వులను ధిక్కరించి నిరసన ప్రదర్శన జరుపుతున్నదని ఉద్యోగులు అనడంతో నేడు రోజంతా ఇంద్రప్రస్థ భవన్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడ్డింది.

ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఎ. డాంగే, కేంద్ర సిబ్బంది సమిష్టి కార్యాచరణమండల కార్యదర్శి శ్రీ ఎస్.జి. సరంజీవ్‌లు విజ్ఞప్తిని పురస్కరించుకుని ఉద్యోగులు నేటి సాయంత్రం శాంతియుతంగానే వెళ్లిపోయారు.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ యూ డిప్యూటీ కమిషనర్‌కు ఒక పత్రం పంపుతూ, నిన్నటి సంఘటనలపై పత్రికలలో వచ్చిన వార్తలు నిజమే అయితే తమకివి 'దిగ్భ్రాంతి కలిగిస్తున్నా'వని పేర్కొన్నారు. ఇతర చోట్ల పోలీసులు ప్రదర్శించిన యుక్తిని, సోర్మిని తాము ప్రశంసిస్తున్నామని, అయితే ఈ సంఘటనలు తమ మనసును కలవరపెడుతున్నవని ఆయన అన్నారు.

పొక్కుల వాంగ్మూలాలను తీసుకుని, సాధ్యమైనంత త్వరలో, నివేదిక సమర్పించవలసిందిగా లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. ఇంద్రప్రస్థ భవన్‌లోనికి పోలీసులు ప్రవేశించడం అనవసరమని, ఇండియులు, విశ్వాసనీయులైన ఉద్యోగులు, అధికారుల మధ్య మిత్రభావం చూపడం జరుగలేదా అన్న విషయం గురించి నివేదికలో ప్రత్యేకించి పేర్కొనాలని ఆయన కోరారు.

నిబద్ధ కమిగానే కృషిలో పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ సహకారం పొందవలసిందని ఆయన డిప్యూటీ కమిషనరుకు చెప్పారు.

విమానం కూలగా 12 మంది మృతి

ఫార్న్‌బరోలో దుర్ఘటన

ఫార్న్‌బరో, ఇంగ్లాండ్, సెప్టెంబరు 21: ఫ్రాంచి సంస్థకు చెందిన సూపర్‌సోనిక్ విమానం నేడిక్కడ అంతర్జాతీయ విమాన ప్రదర్శన భవనాలపై కూలిపోవడంతో 12 మంది మరణించారు.

పరికి తీయబడిన మృతదేహాలలో 5 శరీరాలు విమానంలోని ఫ్రాంచి సిబ్బందివని గుర్తించడం జరిగింది.

మిగతా మృతులు ఫార్న్‌బరో విమానాశ్రయంలోవున్న రాయల్ వైమానిక సంస్థ సిబ్బందివారని భావించబడుతున్నది.

ఏడుగురు వ్యక్తులు ప్రజల సమక్షాన తమవిమానం ప్రదర్శన జరుపుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

—:o:—

అజాత వాగాలతో సైన్యం ఘర్షణ

నాగ విద్రోహుల 'సి. ఎ. సి' మృతి

కోహిమా, సెప్టెంబరు 21: ఇక్కడికి 20 మైళ్ల దూరంలోవున్న ఖాన్‌హా గ్రామంవద్ద ఒక సైనిక గస్తీబృందానికి, నాగవిద్రోహుల బృందానికి మధ్య నేటి సాయంత్రం సంఘర్షణ జరిగిందని లుక్కడికి వార్త అందింది.

ఈ సంఘర్షణలో నాగవిద్రోహుల నాయకుడు 'మేజర్' హతుడైనాడని ఆ వార్త తెలిపింది.

ఆ మేజర్ ఎవరనున్నదులో పుట్టినవి నాగవిద్రోహుల సమ్మిళిత వర్గాలవారు చ

యేసు నీలువలో మన మేమి చూచెదము ?



1. మన దోషములబట్టి ... అయిన నలగగొట్టబడెను.
2. మన సమాధానార్థ ... మైన శిక్ష మనుభవించెను.
3. అతని రక్తము ప్రక ... శిక్షవలన నుండి మనలను విడిపించుటకు ... చేయును.
4. తొట్రిల్లకుండ మన ... ను కాపాడుటకును నిర్దోషులుగా నిలుచు ... జెట్టుటకును, శక్తిగల రక్షకు డాయెను.
5. పాపముల నిమిత్తమై ... దాకాలము నిలుచు ఒక బలిని అర్పించి సదా ... ఒక్క పరిచ్ఛేదము వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసివున్నాడు.

యేసు క్రీస్తు జీవిత చరిత్ర ఉత్తర ప్రత్యుత్తర రీతి యిచ్చిన ముగా చదువుకొనుటకు నీ కిప్పుడు గొప్ప తరుణము దొరికి వున్నది. చదువుకొన గోరుచున్నావా ?
అలాగైతే ఈ క్రింది అడ్రసుకు వ్రాయుము

జీవిత ప్రకాశ పాఠశాల
రామాయపట్నం, నెల్లూరు జిల్లా





ఆఫ్‌ఘన్ స్నో అలంకరణ సామగ్రి
ఏ వయస్సులో వున్న వారికైనా
చక్కగా వుపయోగిస్తాయి.

ఆఫ్‌ఘన్ స్నో ప్రత్యేకంగా విలువైన వస్తువులతో తయారైనది. మీ చర్మము తనకు తానే చెమ్మ కలిగించుకొనేట్లు చేస్తుంది. అందుచేత స్వాభావికంగా కఱకు దనాన్ని పన్నని గీతలను సరిచేసి, మృదుత్వము కలిగిస్తుంది. మీ చర్మము మృదువుగా, ఆకర్షణీయంగా తయారై, మీ ముఖమునకు నిత్యసౌందర్యమును, ఆరోగ్యమైన చర్మమును స్వభావసిద్ధంగా వుండేట్లు చేయగలవు.

ఆఫ్‌ఘన్ : ఫేస్ పౌడర్, క్రీమ్ కేక్ మరియు లిప్ స్టిక్ మీకు సుకుమారమైన అందమునిచ్చుటకై పాందికైన రంగులలో ఆఫ్‌ఘన్ నెయిల్ పాలిష్‌తోపాటు ఇవ్వబడును.

ఆఫ్‌ఘన్ స్నో అలంకరణ సామగ్రి

జి. ఎస్. వటన్‌వాలా, బొంబాయి-77 (ఇండియా)

వార ఫలాలు

1968 సెప్టెంబర్ 22వ తేదీ
మొదలు 28వ తేదీ వరకు

గ్రహ స్థితి

రవి—(కన్య) కుజ, గురువులు(సింహం) బుధ—శుక్రులు (తుల) వక్రశని (మేషం) రాహువు (మీనం) చంద్రుడు కన్య—పుష్కరం—ధనస్సు (మకర రాశి)

గ్రహరాశ్యంతర యోగములు

22 రవి - హర్షల్ (వృషభ) 24. బుధ—శుక్ర (తులా) 25 రవి. కుజ (ద్విర్ద్వాదశం)

వ్యాపార భవిష్యం

ఈ వారంలో నల్ల ధాన్యములూ—లవణ వస్తువులూ క్రమేణా పెరిగి వారాంతమునాటికి నిలబడి యుండును.

వర్జ యోగములు

22, 23 తేదీలు మేధాదంబలము ఎక్కువగా నుండును. 24 వర్జించును. 25 హస్త కార్తి ప్రవేశము. ఆ దినము వాతావరణ పరిస్థితులు గమనించదగినవి.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)

ఈ వారంలో రవి—గురులు అనుకూలురు. ఈ వారంలో పరిస్థితులు సుఖకరము ఫలితములు కలిగి యుండును. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మామూలుగానే వుండును. వ్యవహారముల నల్ల క్రమ కలుగును. సంఘ పరిస్థితులు కూడా సంతృప్తికరంగా వుండవు. చిన్నపిల్లల ఆరోగ్యము బాగా వుండదు. ఆర్థిక స్థితి బాగా వుంటుంది. పెట్టుబడులు లాభించవు. సంఘస్థితి బాగా వుంటుంది. చదువులకు ఆటంకాలు ఎక్కువ.

వారాంతంలో పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా వుంటవి.

కర్కాటకం :

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో బుధ—గురు—శుక్రులు అనుకూలురు. శుభ గ్రహస్థితి వృత్తిలో ఉత్సాహాన్నిచ్చినా ఇతర రంగాలలో ప్రతికూలతను ఎదుర్కొనవలసి వుంటుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగానే వుంటవి. సంఘస్థితి బాగా వుండదు. ఋణదాతల నత్తిడి ఎక్కువగా వుంటుంది. అలుసివారివల్ల ఇబ్బందులు ఎక్కువగా వుంటవి. విద్యారంగాలలో శ్రద్ధ చూపుతారు.

22 23 28 తేదీలు ప్రయత్నాలు అనుకూలించును.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు ఈ వారంలో అంతబాగా వుండవు. వాసావరణ పరిస్థితులు ఆరోగ్యాన్ని సరిగా వుంచవు. సంఘస్థితి మామూలుగా వుండును. పెట్టుబడులూ, ప్రయాణాలు లాభించవు. సంగీతం—నాట్యం—సాహిత్యాలలో ప్రవేశంగలవారు వాటిలో శ్రద్ధ చూపుతారు.

24 25 26 తేదీలు ప్రయత్నాలు అనుకూలించును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పాదాలు. హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో బుధ—శుక్రులు అనుకూలురు. సామాన్యమైన ఫలితం ఈ వారంలో జరుగుతుంది. ఎప్పటికప్పుడు ఇతరులపట్ల సహాయాలు. ఎదుటవారు చూడవలసి వుంటుంది వ్యవహార తొందరలు ఎక్కువగా వుంటవి. ఆర్థికంగా యిబ్బందులు కలగవు. ఉద్యోగవృత్తులలో కార్యభారం ఎక్కువగా వుంటుంది. పైకి అగపడకుండా అవకాశాలు చేసే వారుంటారు. చదువులలో శ్రద్ధ తగ్గుతుంది.

వారాంతంలో పరిస్థితులు కొంత మేలుగా వుంటవి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ—గురు—శుక్రులు అనుకూలురు. సుధాదిక మిశ్రమ ఫలితం ఈ వారంలో జరుగుతుంది. సంఘస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. వృత్తిలో మంచి మార్పులకు అవకాశం లభిస్తుంది. అభివృద్ధి ప్రయత్నాలు జయప్రదంగా వుంటవి. వివాహ శుభకార్యాలు నిశ్చయంగా నెరవేరుతవి. ఆస్తిఅభివృద్ధి ప్రయత్నాలు అనుకూలంగా వుంటవి.

24 25 26 తేదీలు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

వృశ్చికం :

(విశాఖ 4 వ పాదం.అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో రవి—శుక్ర—శనులు అనుకూలురు. బుద్ధి చురుకుగా వుంటుంది. మీ ఆలోచనలు కార్యరూపం పొందడానికి మరికొంత కాలం పట్టవచ్చు. ఉద్యోగవృత్తులలో కొంత శ్రమ ఎక్కువగా వుంటుంది. పెట్టుబడులు అనుకూలించవు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగా వుంటవి. చదువు సాగదు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపండి.

24, 25, 26 తేదీలు పరిస్థితులు గమనించడం అవసరం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ)

ఈ వారంలో రవి బుధ గురు శుక్రులు అనుకూలురు. గ్రహస్థితి పైకి ఆడంబరంగా లగనడినా ఫలితం సామాన్యంగానే వుంటుంది. ఉద్యోగవృత్తులు మామూలుగానే వుంటవి. తల్లి ఆరోగ్యం సరిగా వుండదు. కుటుంబ సమస్యలు ఎక్కువగా వుంటవి. ఆర్థిక యిబ్బందులు సవరించుకొని కలుగుతారు. పెట్టుబడులకు అనువైన సమయం.

23, 24, 25 తేదీలు ప్రయత్నాలు అనుకూలించును.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో బుధుడు మాత్రం అనుకూలుడు. ఆరోగ్యం సంతృప్తికరంగా వుండదు. బంధిహత ఎక్కువగా వుంటుంది. కుటుంబమునకు అభిప్రాయభేదములు ఎక్కువగా వుండును. భార్య ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం. లక్ష్యంలోని వారితో ఎక్కువగా వుంటుంది. తండ్రి ఆరోగ్యం సరిగా వుండదు. చదువులలో శ్రద్ధ చూపుతారు.

25, 26, 27 తేదీలు ప్రయత్నాలు అనుకూలమవుతవి.

కుంభం :

(ధనిష్ఠ, 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు—శుక్ర—శనులు అనుకూలురు. ఆర్థిక ఆరోగ్య పరిస్థితులలో చెప్పుకోదగిన మార్పులేమీ వుండవు. కుటుంబ పరిస్థితులు దిగాక కలిగించును. పిల్లల అభివృద్ధి ప్రయత్నాలకు ఆటంకాలేర్పడుతవి. తండ్రి ఆరోగ్యమునకు భంగము కలుగును. కుటుంబ ఖర్చులు పెరుగును. చదువులు సాగవు.

వారాంతంలో పరిస్థితులు ప్రోత్సాహకరంగా వుంటవి.

మీనం :

(పూర్వాభాద్ర 4వపాదం, ఉత్తరాభాద్రదేవతి)

ఈ వారంలో కుజ— బుధ— శుక్రులు అనుకూలురు. పెద్ద ఆలోచనలు చేసి శక్తి మించిన పాటికి ప్రయత్నిస్తారు. అందులో క్రమం ఎక్కువగా ఉంటుంది. పురోభివృద్ధికి మార్గాలు కూడా అగపడుతవి. పెట్టుబడులు లాభించును. ప్రయాణ ఎక్కువ. పోర్టు అవసరం. వ్యవహారాలలో—కంట్రాక్టులు మొదలైన వాటిలో అనుకూలత వుంటుంది. ఆరోగ్యం బాగా వున్నట్లు తోస్తుంది. కాని నిర్లక్ష్యంగా వుండరాదు.

వారాంతంలోపరిస్థితులు తులోంతమేలుగావుంటవి

మనస్పతి ఉత్పత్తి, పంపిణీపై కంట్రోలు

త్వరలో చట్టం ఉత్తర్వులు చేసే సూచన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి బ్యూరో, సెప్టెంబర్ 21

దేశమంతటా వనస్పతి ఉత్పత్తి, పంపిణీపై కంట్రోలు విధించే ఉత్తర్వును నిత్యావసర వస్తువుల చట్టం కింద త్వరలో ప్రకటించే అవకాశం వారం రోజులలో జారీ చేయగలదని నిన్న ఢిల్లీలో తెలియవచ్చింది.

దక్షిణ నైజీరియాలో వలె వనస్పతి విషయంలో కూడా వివిధ రాష్ట్రాలకు కోటాలు నిర్ణయించే ఉద్దేశంతో ఈ ఉత్తర్వు చేయబడగలదని తెలుస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన కోటాలోపలకు వనస్పతి ఉత్పత్తిదారులు తమ నిల్వలను విడుదల చేయవలసి వుంటుంది.

ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చిన తర్వాత వనస్పతి ఉత్పత్తిదారులు ఏ రాష్ట్రానికి తమ నిల్వలు వచ్చినా అంతటికీ ఎగుమతి చేయడానికి వీలుండదు.

వనస్పతి ఉత్పత్తిదారులు ఏకపక్షంగానే ధరలు పెంచివేసినందున, ప్రస్తుతి విధానంలో కూడా అనుకరణకలు జరుగుతున్నందున ప్రభుత్వం ఈ చర్య తీసుకోవలసి వచ్చిందని తెలుస్తున్నది.

దేశంలో 50 వనస్పతి ఫ్యాక్టరీలు సాలీనా వెయ్యి కోట్ల టన్నుల సరకు ఉత్పత్తి చేస్తున్నట్లు అంచనా వేయబడింది.

త్వరపడండి! రు 17 లు మాత్రమే

"విమాన విలాస యాత్ర"

కృష్ణా పుష్కర సందర్భములో 12-10-68 నుండి 23-10-68 విజయవాడ & పరిసర ప్రాంతాలు విమానం నుండి చూచి ఆనందించండి.
సన్నివేశం రాజమండ్రి నుండి పాకలపాలెం టిక్కెట్లు 12 రు. 17/- లు

సంధ్ ట్రావెల్స్ విలాస యాత్రల శాఖ
కాళేశ్వరావు ఎదురు ఏలూరు రోడ్, విజయవాడ-2
ఫోన్ నెం. 6876.



అక్టోబరు 11-10-68 విడుదల!
పాత్రతో కూడుకు సంబంధం కలదా?
వి.ఆర్.థియేటర్స్
నామరాజు
కలర్
వి.ఆర్.పిక్చర్స్ నిర్మించిన సస్పెన్సు చిత్రం
త్రేమువాగులో !

విజయవాడకు మొదటిసారిగ విచ్చేస్తున్న

భారత్ సర్కస్

(ఆసియాలో కెల్ల పెద్ద ప్రదర్శన)

కృష్ణా పుష్కరాలకు మరియొక ప్రత్యేకార్షణ

బాల గోపాలాని సమంజైన వినోదము

లబ్బీపేట - పశువుల ఆస్పత్రి సమీపమున



అనేకంగా వుం ... ల్ల ఆకర్షణలలో మచ్చుకు కొన్ని :

1. సర్కస్ చరిత్రలో మొదటిసారిగా ఒక బాలిక సింహములని ప్రదర్శించుట.
2. ప్రపంచ చరిత్రలో ప్రప్రథమంగా ఒక బాలికచే 40 అడుగుల జీపుజంప్ చేయించుట భారత్ సర్కస్ ప్రత్యేకత.
3. ఇంత వరకు ఎవరివేత కూడ మచ్చికకాని "ఆఫ్రికన్ హిప్పో" భారత్ సర్కస్ వారిచే మచ్చిక కాబడి ఒక బాలికచే ప్రదర్శింపబడుట.
4. అతి భయంకరమైన ఆఫ్రికా సింహాలు, బెంగాల్ పెద్దపులులు, విచిత్రమైన నల్లపులి, ఎలుగుబంట్లు, ఏనుగులు, సాధుజంతువులైన గుర్రములు, మేకలతో ఒకే వరుసలో కూర్చుని ఆహారం తీసుకొనుట మీకు ఆశ్చర్యమును కలిగిస్తుంది.
5. హైదరాబాద్ నుండరి కుమారి హ్రీనా అరింజో ఛాతీపైన ఏనుగును నడిపించుకొనుట తప్పక చూడదగినది
6. గాలిలో ఎత్తుగా ఆశ్చర్యము గొల్పు రాకెట్ విద్యైన.
7. అంతరిక్షంలో యువతీ యువకులు చేసే క్రాస్ ట్రయింగ్ విన్యాసాలు.

ఇంకా ఎన్నో విచిత్రాలు, వినోదాలు 10 000 ప్రేక్షకులకు నిమ్మలను ఆనందంతో కూర్చోబెడుతుంది.

కృష్ణా పుష్కరాలతో
12-10-68 సాయంత్రం 7 గంటలకు ప్రారంభము

"ఇప్పుడు నా చురుకుతనాన్ని చూచి అందరూ ఆశ్చర్యపడుతున్నారు!"

కాని, కొన్ని నెలల క్రితము నేను ఓపిక లేక నీరసంగా ఉండేవాడిని. అలసట వలన ఆఫీసు పని సరిగ్గా చేయలేక పోయేను. చివరకి ఒక డాక్టర్ని సంప్రదించాను.

"మీకు కావలసినంత పోషణ లభించలేదు", అని డాక్టర్ అన్నారు. "హార్లిక్స్ త్రాగండి. అది మీకు కావలసిన అదనపు పోషణ నిచ్చి మిమ్మలిని శక్తి, ఉత్సాహంతో ఆరోగ్యంగా ఉంచుతుంది", అన్నారు ఆయన.

ఆయన చెప్పినది ఎంత నిజం! హార్లిక్స్ త్వరలోనే నా అలసటను పోగొట్టి నాకు శక్తి ఉత్సాహములను కలిగించింది. ఇప్పుడు నేను ఓపికతో చురుకుగా పనిచేయడం చూచి అందరూ ఆశ్చర్యపడుతున్నారు!

హార్లిక్స్ వాడడం వల్ల శక్తి ఉత్సాహాలతో వున్నాను!

హార్లిక్స్
అదనపు శక్తిని కలిగించును!

సరైన పోషణ లేక పోవడం వల్ల చాల మంది జనులు శక్తి ఉత్సాహాలను కోల్పోతారు. దీని వలన ఎన్నో చిక్కులు కలుగుతాయి. కొన్ని సమయాల్లో ఉద్యోగమునకే హాని కలగవచ్చు. దీనికి ప్రతివిధిగా డాక్టర్లు హార్లిక్స్ సిఫార్సు చేస్తారు. హార్లిక్స్ అదనపు పోషణత్వాన్ని యిచ్చి శక్తి ఉత్సాహము, మంచి ఆరోగ్యము కలుగచేస్తుంది. హార్లిక్స్ సులువుగా జీర్ణమయ్యే సహజ ఆహార పదార్థములతో చెయ్యబడినది. పెద్దవారికీ పిల్లలకూ హార్లిక్స్ దివ్యమైన ఆహార పానీయము!

పూర్తి మీగడగల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీ పోషకవంతమైన సారమును చేర్చి తయారుచేయబడినది

Printed and Published for Nagaswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambha Prasad, Phone : Vijayawada 5667, 926.

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం సెప్టెంబరు 22, 1968

రామచంద్రాపురం భారీవిద్యుత్ కర్మాగారం



భారీ విద్యుత్ కర్మాగారంలో తయారయిన ఎయిర్‌బ్లాస్ట్ సర్క్యూట్ బ్రేకర్.

అయిదేళ్ల క్రితం అదొక విజన ప్రదేశం. అదే ఇప్పుడు ఒక సమృద్ధమైన, సుందరమైన, సంరంభమైన ఉజ్వల ప్రదేశం. ఆంధ్రప్రదేశ్ రాజధానీనగరం హైదరాబాద్‌నకు రామచంద్రపురం అనే కుగ్రామం ఇరవై మైళ్లు. అక్కడ ఇప్పుడొక ఆధునిక నగరం చూపరులకు అబ్బురపు గొలుపుతుంది. అక్కడ పది చతురపు మైళ్ల ప్రదేశాన్ని భారీవిద్యుత్ కర్మాగార స్థాపనకు రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సేకరించి ఇచ్చింది. చెకోస్లొవేకియా ప్రవీణుల సహకారంతో బాయిలర్లు, విద్యుదుత్పత్తికి భారీతరహా యంత్రాలు అక్కడ తయారు చెయ్యాలనుకున్నారు. కాని, తరువాత బాయిలర్ల పరిశ్రమను దక్షిణాదిన తిరుచినాపల్లికి తరలించాలని నిర్ణయించుకున్నారు. విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అవసరమైన భారీ యంత్రాల నిర్మాణము మటుకు ఇక్కడ మిగిలినది. 1971 నాటికి ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు దేశంలో థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాల్లో మూడవ వంతు ఇక్కడ తయారు కాగలవు. ఆవిధంగా 14 కోట్ల రూపాయిలు విదేశీ మారకద్రవ్యం పొదుపు అవుతుంది.

పెద్దనిర్మాణాలు

మనకిప్పుడు అక్కడ ఏమి కనిపిస్తుంది. కళ్లు తిరిగిపోయే పెద్ద పెద్ద— పది కర్మాగారాలు. దాదాపు వంద అనుబంధ భవనాలు. నాలుగువేల మందికి పైగా ఈ పరిశ్రమలో పని చేస్తున్నారు. రెండువేల మందికి పని వారికి పైగా నివాసానికి ఇళ్లు కట్టారు. ఈ భవనాల్లో నివసించడానికి వసతి దొరకని వారు మట్టుప్రక్కల్ల వూళ్ల నుంచీ, రాజధాని నుంచి బస్సుల్లో ప్రొద్దు న్న వచ్చి, సాయంత్రం వెడుతూ ఉంటారు. రైళ్ల ద్వారా గూడా రావడానికి రాకపోకల సౌకర్యాలు వృద్ధి చెయ్యడానికి ప్రాజెక్టు నిర్వాహకులు రైల్వే అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు చేస్తున్నారు. ఆదిలో ఈ ప్రాజెక్టు నిర్వాహకులుగా శ్రీ లప్సా ఉండేవారు. ఇప్పుడిది నిర్వాహకులు శ్రీ సి. బి. కరియప్ప. శ్రీ కరియప్పకు ఏడేళ్లాయి మంచి శిక్షణ ఉన్నది. మనదేశంలో గూడా బెంగుళూరులోని గ్యాస్ట్రిన పరిశ్రమలో దక్షిణాదిన ఉన్నది. రామచంద్రపురంలోనే భారీ విద్యుత్ కర్మాగారానికి ప్రక్కనే షిప్‌యార్డు నిర్మాణంతో వృద్ధిలోకి వస్తున్న షిప్‌యార్డు కర్మాగారానికి మొదటి మంచి అధ్యక్షుడు పిలించిన పేర్లు వాటువులు. అరమరికలేకుండా ఏ సమస్యైనా పరిష్కరించగల ప్రభావం, ప్రజ్ఞ గలవారు.

అద్భుతం

ఈ భారీ పరిశ్రమను రక్షణ ప్రాతిపదికగా నాల్గవ ప్రణాళికలో శ్రీ కరియప్ప వృద్ధి చెయ్య ఉద్యమించారు. స్విచ్‌గీర్ పరిశ్రమను బ్రిగేడియర్ శ్రీ ఎం. వి. రావు ఆధ్వర్యంలో దినదిన ప్రవర్ధమానంగా వస్తోంది. ఈ రెండు పరిశ్రమలు నన్నే చూడమంటే, నన్నే చూడమని అద్భుతంగా పైకి వస్తున్నాయి. ఈ పరిశ్రమలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రదేశం 6500 ఎకరాలు పెచ్చు అయినదనీ 4500 ఎకరాలు తిరిగి పుచ్చుకోమని వదిలేశారు. వదిలేసిన ప్రదేశం మటుకు అల్లాగే త్రిశంక స్వర్గంగా మిగిలి ఉండిపోయింది.

ఒకనాడు బంగారమే దేశ సందడుకు చిహ్నమైతే ఈనాడు విద్యుచ్ఛక్తి పని యోగమే భాగ్య చిహ్నమైనది. విద్యుత్ సమృద్ధిగా ఉత్పత్తి కావాలి. విద్యుత్ ఉత్పత్తి అయి పుష్కలంగా, దాన్ని వినియోగానికి, పరిశ్రమలకు అంద చెయ్యగలిగినప్పుడే ముందేశం పురోగామి గాగలదు. సంపత్తి వృద్ధంగా గలదు. విద్యుదుత్పత్తిలో మనది ప్రస్తుతం అగ్రస్థానంగాదు. అందుకే ప్రణాళికల్లో విద్యుత్ ఉత్పత్తి, ప్రసార పథకాలకు, కేంద్రం ప్రాధాన్యం ఇచ్చబడుతున్నది. ఇందుకు సంబంధించిన పరిశ్రమలను భోపాల్, హరిద్వారం, రామచంద్రపురం, తిరుచిరాపల్లిలలో స్థాపించినది. రామచంద్రపురంలో 12, 60, 110 మెగావాట్ల శక్తిని ఉత్పత్తి చెయ్యగల స్టీమ్ టర్బయిన్స్, టర్బో ఆల్టర్నేటర్స్—వాటికి కావలసిన



శ్రీ సి. బి. కరియప్ప.
(జనరల్ మేనేజర్)

అనుబంధ పరికరాలైన గొట్టాలు, కండెన్సర్లు, ఫీడ్‌వాటర్ హీటర్లు మొదలైనవి గూడా ఉత్పత్తి చేస్తున్నారు.

32 కోట్ల రూ. లు వ్యయం

రామచంద్రపురం భారీవిద్యుత్ కర్మాగారం నిర్మాణం వ్యయం అంచనా 32 కోట్ల 13 లక్షల రూపాయలు. క్రిందటేడు మార్చి ఆఖరుకు అయినఖర్చు 29 కోట్ల 91 లక్షల రూపాయలు డెఫర్డ్ రెవెన్యూఖాతాన మరో కోటి, 14లక్షల రూ.లు వ్యయం అయింది. ఇంతవరకువచ్చినమొత్తము రు2,48,81,952 సిబ్బందికి 2307 క్వార్టర్లు కట్టారు. భవనాలపై ఖర్చు పెట్టడం ఆ పందటి 1965లో ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసిన పూర్వ ప్రధానమంత్రి కీ. శే. లాల్‌బహదూర్‌శాస్త్రి ఇచ్చిన సలహా ప్రకారం నివాసభవనాలపై ఖర్చు నిలుపుదల చేశారు. అది ఒక విధంగా సిబ్బందికి ఇబ్బందే అయినా, దేశశ్రేయస్సు దృష్ట్యాకాలం కలసివచ్చే వరకు నివాస భవనాలపై ఖర్చు ఆపుచేశారు. 66—67లో 4 కోట్ల రూపాయలు విలువగల యంత్రాలు, పరికరాలు వెనకొచ్చారు. 159 లక్షల రూపాయలు నిలువగల పరికరాల ఉత్పత్తి జరిగినది.

రామచంద్రపురంలో ఉత్పత్తి అయ్యే మొదటిరెండు 60 మెగావాట్ల టెర్బో ఎల్టర్నేటర్ బయిలర్లు, అల్పపీడన యంత్రాలు ఉత్తరప్రదేశ్‌కు కేటాయించారు. 110 మెగావాట్ల మొదటి యంత్రం కొత్తగూడెం ఇరవయ్యవ్వరకు సరఫరా చేస్తారు. ఇక్కడ పనిచేసే ఇంజనీర్లు, టెక్నీషియన్లు శిక్షణ ఇవ్వడానికి ఇక శిక్షణాలయాన్ని నిర్మించి నిర్వహిస్తున్నారు. పిలవబోయే ఉద్యోగులందుకైన యువకులకిక్కడ శిక్షణ పొందుతారు. ఇంతవందలకొద్దీ శిక్షణ పొందుతున్నారు. ఇప్పుడు అదుకున్న ప్రకారం ఉత్పత్తి, యంత్రాల నిర్మాణము సాగితే 3500 మెగావాట్ల థర్మల్ విద్యుచ్ఛక్తి 1700 మెగావాట్ల జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు. భోపాల్, రామచంద్రపురం కేంద్రాల్లో అనుకున్న ప్రకారం ఉత్పత్తి సాగితే 1980—81 వరకు మన దేశానికి అవసరమయినటువంటి విద్యుత్ ఉత్పత్తి యంత్రాల నిర్మాణము జరుగుతుంది. ఇప్పుడు దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 130 లక్షల కిలోవాట్లు. అప్పటికి 5 కోట్ల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగలదు. తలచితే పని యోగం 300 కిలోవాట్ల గంటలు అవుతుంది. భారతదేశమంతటి ఆధునిక సందడ, విశాలదృక్పథము, అమేయమైన ప్రజల దేశానికి లక్ష్యానే కాగలదు. ఈ రామచంద్రపురంలోని విశేషమేమంటే కొన్ని యంత్రాలు విదేశాలనుంచి రెప్పించుకోవలసి వస్తున్నా, మన ఇంజనీర్లు, పరిశ్రమలు చక్కని అభివృద్ధిని చూపి, ఈ కేంద్ర అవసరాలకు సరిపడ పరికరాలు ఉత్పత్తి చేసుకోవడమేగాక, భోపాల్, వంటి ఇంతకుముందు బయలుదేరిన కేంద్రాలకు గూడా సమకూరాలు, పరికరాలుగూడ తయారుచేసి ఇస్తున్నారు. చివరకు విదేశాల నుంచి వచ్చే పరికరాల దిగుమతి పది శాతం వరకు తగ్గించాలని నిర్వహకుల లక్ష్యము. నిజంగా ఇక్కడ జరిగిన నిర్మాణాలను చూస్తే,

(IV వ పేజీ చూడుడు)

శ్రీ పి. వి. ఆర్. శర్మ

"త్యాగేనైకే అమృతత్వమానశుః"

ఆంధ్రవారపత్రిక బొంబాయినుంచి ప్రతి వారమూ వచ్చేది. గులాబిరంగు కాగితాలు ఎనిమిదిపేజీలు. సంవత్సర చందా రెండు రూపాయలు. పోస్టేజీతోనూ, 52 వారాలకు పోస్టేజీ 13 అణాలు. అదిపోతే అన్ని ఖర్చులకూ మిగిలేది 1 రూపాయి మూడణాలు. అందులో మొదటి సంపాదకీయములో ఈమాటలున్నవి:

"ప్రజలకు విద్యాభివృద్ధియు, ప్రపంచ జ్ఞానాభివృద్ధియు గావించుటయే మా ముఖ్యాభిప్రాయము. ప్రజల యోగ క్షేమాభివృద్ధికి దేశాభిమానము, స్వామి భక్తియు మిగుల సహకారులని మే ముద్ఘోషించుచుందుము.... ఆంగ్లేయ ప్రభుత్వమునకు లోబడిన ఇతర రాజ్యంలందు పరస్వకీయ పరిపాలనమును క్రమక్రమమున బొందుటయే మా స్వరాజ్యాదర్శము."

ఇందులో విద్యాభివృద్ధి, ప్రపంచ జ్ఞానాభివృద్ధి గమనించదగిన మాటలు. పత్రికలు ప్రారంభించే టప్పుడు వ్రాసే సంపాదకీయాలు ఎలెక్షన్ మాని ఫెస్టోలవలె జనాకర్షణముచేసి తరువాత పూర్తిగా మరచిపోయే పని మనకిప్పుడు పూర్తిగా తెలుసును. కాని ఆంధ్రవార పత్రిక సంపాదకీయములోని మాటలు అక్షరాలా నిజము. నాగేశ్వరులు వ్యాపారంలో కూడా నిజాయితీ పాటించేవారని పబ్లిషిగారు కూడా అన్నారు కదా! ఆంధ్రవారపత్రిక వారు ఆంధ్రులకు చేసిన మొదటి ద్విముఖదానము.

నాగేశ్వరులులమృతాంజనము జగద్వ్యాప్తము చేయుటములో చూపిన త్రిశ్రేణి వర్తక ప్రపంచచమురో అపూర్వమైనది. ప్రకటన విషయములో వారు మహా కవీశ్వరులు. ప్రకటన మాహాత్మ్యము తెలిసిన పాశ్చాత్య వర్తకులే ప్రకటనల మెలకువలు శ్రీ నాగేశ్వరుల వద్ద నేర్చుకొన్నారట! అమృత శబ్దము చేరే చూడండి! ఎంత ఆకర్షకమైనదో! మన పురాణ కథలన్నిటిలో అత్యద్భుతమైనది అమృత మథనము. ఆ తరువాత గరుడుడు అమృతాహరణము చేసిన కథ. అమృతశబ్దము మన ఇంటింటా వాడుక చేసేదయ్యె. రుచికి, దాహశాంతికి, స్వర్గ సుఖానికి దోహదానికి అదే మూలం. అమృతాంజనమనే పేరు పెట్టుటంతోలోనే నాగేశ్వరుల ప్రకటన సాదృశ్యమున్న జనమున్నది.

ఇంత ప్రదార సామర్థ్యము ఉన్నవారు నమ్మకే ఆంధ్రులకు విజ్ఞాన ప్రదానము చేయుదాపికి కూడా నాగేశ్వరులు పూనుకొన్నారు. అందులో కూడా సఫలు లైనారు. దాదాపుగా వారి గొప్పదనమిదియే. సంపాదనమునకు అమృతాంజనమూ— లోకోపకారానికి ఆంధ్రపత్రికయు నాగేశ్వరుల ప్రదానాలు. వారు తలచుకుంటే ఆంధ్రపత్రికను కూడా లాభసాటి చేయ కలిగే వారే. కాని తాను సాధించవలసిన పరోపకార సాధనగా మాత్రమే దానిని నడిపినారు. వారు పరమపదం చేరేదాకా ఆంధ్రపత్రిక నష్టము మీదనే నడుస్తూ వచ్చింది.

వారు పరమపదించిన వెంటనే కొంచెము ముందో వెనుకో పబ్లిషిగారు ఆంధ్రపత్రిక వ్యవహారాలు పరిశీలించి లెక్కలుచేసి అప్పటికి పత్రిక 800 మందికి ఉచితంగా పంపు చున్నారని అది చాలిస్తే ఆంధ్రపత్రికకు నష్టముండదని తేల్చినారు. నెలచందా రు 2. అనుకుంటే పోస్టేజీతో సహా లెక్కచేయగా నాకు23,575 రూపాయలు వాటికల్ల నష్టమని తేలింది. ఆర్థిక వ్యవహారాలలో నాగేశ్వరులు అమాయకులు కారు. అంతమాత్రము తెలియకదా. ఆ ఉచిత పత్రికలు ఎక్కువ భాగము గ్రంథాలయాలకు వెళ్లేవి. వాటివల్ల అధమ పక్షము 16000 మందికి విజ్ఞాన ప్రదానము జరిగేది. దానికోసం నాగేశ్వరులు సంవత్సరానికి— 23,375 నష్టపడడానికి ఒప్పుకొన్నారన్న మాట.

ఎవరైనా మంచిని చేశారంటే దానికి దురుద్దేశం కల్పించే దుర్జనులుంటారు. (అ. నాగేశ్వరరావు వ్యాపకస్థుడు, అమృతాంజన ప్రచారము కోసము ఆంధ్రపత్రిక పెట్టినాడు అన్నవారు లేకపోలేదు. కాని అమృతాంజనము (పేరుచ వ్యాప్తమైన మందు. దాని ప్రక్రియకోసము ఆంధ్రపత్రిక పెట్టవలసి వచ్చెనా? భాషలలో వారు పత్రికను పెట్టవలసి వచ్చేదో! అమృతాంజనానికి ఆంధ్రదేశంలో వ్యాప్తత తక్కువనుకొంటాను ఇప్పు ప్రమాణంగా తీసుకుంటే. 1899లో పుట్టిన అమృతాంజనము నీసాలు ఇంతవరకు మేము కొన్నవి అరదుసు కూడా ఉన్నట్లు నుక్కులేదు. కాని దేశ బహుకాలము నుంచీ ఆంధ్రపత్రిక పందాదారునే. పూర్వకాలపు పండితులైన మాతాత్రి గారు కూడా బొంబాయిలో ఆంధ్రపత్రిక తీసుకునే ఆంధ్రులకు వారు వారు చెప్పుచుండే సంవత్సరాది సంచికల అవసరాన్నిబట్టి ఇంకా కొన్ని వాక్యాలు ఉన్నాయి. అమృతాంజనము ప్రచారమైనే ఆంధ్రపత్రిక ఎక్కువ ఆదుకొనేదే. దానికేకాక మరుగు చివరివరకూ కూడా వారికి ఆంధ్రభాషలో కంటే ఆంగ్ల భాషలోనే ఎక్కువ సాధ్యమవుతుంది. ఇక్కడ ఉదహరించిన మాటలకు ప్రధాన ఉత్తరమేమి— 11—7—1930న తరువాతనుండి జైలు నుంచి ఆంధ్రపత్రిక నేనేపరుగారికి రాస పేరుకు ముందు దేశోద్ధారక, విశ్వదాత అనేదేని రాస్తుంది. ఇక్కడ ఉదహరించిన మాటలకు ప్రధాన ఉత్తరమేమి— 11—7—1930న తరువాతనుండి జైలు నుంచి ఆంధ్రపత్రిక నేనేపరుగారికి రాస పేరుకు ముందు దేశోద్ధారక, విశ్వదాత అనేదేని రాస్తుంది. ఇక్కడ ఉదహరించిన మాటలకు ప్రధాన ఉత్తరమేమి— 11—7—1930న తరువాతనుండి జైలు నుంచి ఆంధ్రపత్రిక నేనేపరుగారికి రాస పేరుకు ముందు దేశోద్ధారక, విశ్వదాత

శ్రీ నోరి నరసింహశాస్త్రి

పదములు వాడవద్దని వ్రాసిన ఉత్తరము కూడ ఇంగ్లీషులోనే ఉన్నది.

ఆంధ్ర వారపత్రిక ప్రారంభించదానికి పూర్వము వారు బొంబాయిలో ఆంధ్రుల సందర్శనకు నీకుముఖము చేయడానికి సమాచారాలు సేకరించి ఇచ్చేవారు. వారి ఇంటి పత్రిక అవిశ్రాంతము.

వార పత్రికతో వారున్న బాధలను గూర్చి 1912 వరిధాని సంవత్సరాది సంచికలో వారి మాటలే విందాము.

"దేశ భాషా పత్రికా నిర్మాణ మత్యంత కష్టసాధ్యము. ఆంధ్రులకు రాష్ట్ర మున్నను వాంధ్ర పత్రికా నిర్వహణము దుస్సాధ్యము. సామాన్యముగా తేలియ వార్తా పత్రికల నిర్వాహకులకు లాభము పూజ్యము. గౌరవము శూన్యము. ఖర్చు మధికము. విషయాభావము వలన విషయము ఉదేశము సమాజము. నిరుత్సాహము కలుగుచు నిర్భయము. విషయ, నిరుత్సాహములు రక్షింపవు. ప్రజా వాదములు నిరుపయోగములు. రంధ్రాన్వేషణము సుకరము. గుణ గ్రహణము దుష్కరము. చేసినది కొంచెము, చేయ నలిగినది మిక్కిలి. తప్పు లెక్కువ. ఒప్పులు తక్కువ. ఇరవై భాషలందు 2,000 చందాదారులుగల వార్తా పత్రికలను, దైనిక పత్రికలను ఉండగా నాంధ్ర భాషయందు మరొకటి వ్యాపకములగల వార్తా పత్రిక లేకుండుట శోచనీయము. ఇదియే ఢిల్లీ దర్బారునం దాంధ్ర పత్రికల పరాభవమునకు ముఖ్య కారణము. ఈ కొరతను తీర్చి ప్రజలిచ్చే వ్యవసరమును జేయుటకు ప్రార్థితులు."

నాగేశ్వరుల కృషిలో పత్రిక ఒక ఎత్తూ, వారి సంవత్సరాది సంచికలు ఒక ఎత్తూ. వార్షిక సంచిక ప్రచురించడమే ఆంధ్ర మందు వారి స్వకీయ సృష్టి.

ఆ రోజులలో సంవత్సరాది సంచికల్లు ఇళ్లలోనూ, గ్రంథాలయాలలోనూ నవనవత్వము పొందునూ చదివేవారు. మొదటి సారి ఆంధ్రదేశములోనూ, ఇతర ప్రపంచములోనూ ప్రసిద్ధులైన వారిని ఫొటోలతో సహా ఆంధ్రులకు పరిచయము చేసినారు. అందులో వాఙ్మయ, మత, సాంఘికవ్యాసాలు ప్రధానము. తరువాతి విలోధి సంచికలో సాంఘిక మత విషయాలు ముఖ్యము. వరిధావి (1912) ఢిల్లీలో జార్జి పట్టాభిషేక సంచిక. ప్రమాదిన (1913) రాజ్యాంగ వ్యాసాలు ఎక్కువ. ఆనంద (1914) లో భాషా విషయాలూ, మహా పురుషుల చరిత్రలూ, రక్షస సంచికలో (1915) ప్రపంచ యుద్ధానికి సంబంధించిన వివరాలన్నీ మారణాయుధాలతో సహా ఉన్నవి. వాటితోపాటు ఆంధ్రోద్యమం సంగతి కూడా విపులంగా ఉన్నది. ఇక 1916 నల సంచిక నాటికి వారికి కొంత తృప్తి కలిగి ఇట్లా వ్రాశారు:

"లోక వ్యాప్తమైన సూతనోత్సాహం మాంధ్ర ప్రపంచమును సైత మావరించినది. విద్యావంతులు, సామాన్యులు నూత్నోత్సాహ సమన్వితులు. ఆంధ్ర దేశాభిమానము, ఆంధ్ర భాషాభిమానము, ప్రజాభిమానము నావరించినవి—ఆంధ్ర దేశాభ్యుదయ సూత్రకములైన ఓజాయకులకు గోచరములు."

ఆంధ్ర వార పత్రిక ప్రారంభించిన నాటి స్థితి నరసయ్య నూర్ని మొదటి ఆంధ్ర దిన పత్రికలోని మాట చదివి: "బొంబాయి జనసమ్మేళనము మహాపార్శ్వమునకు బాగి గుణించి ప్రత్యేకమైన ఉద్యమము దెలిపిన, తెలుగు పత్రిక మహారాష్ట్ర దేశమునందు ప్రకటనము. రాయము కర్నూలు యుద్యమ మైనదని నాయకుల అంతఃకలహములు. గ్రామీణ పల్లెల, పురాణ అదోళనము. పాలకులకు భయ విషయములు, విదేశము నిండిన సమస్త సమయములందు బుట్టిన

(IV వ పేజీ చూడుడు)

కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు, శ్రీ కరియప్ప, మేజరు రంగస్వామి ప్రభృతులు.



60 మెగావాట్ల టర్బో ఆల్టర్‌నేటర్ తాలూకు స్టేటర్ పని జరుగుతున్న దృశ్యం



60 మెగావాట్ స్టీమ్ టర్బైన్.

** కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు **



కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని వధువారులకు తెలుపుతున్న చిహ్నం.

కుటుంబనియంత్రణకార్యక్రమాలు: అనతికాలంలో సత్ఫలితాలసాధన

దేశంలో సాంఘిక సంక్షేమాభివృద్ధిరంగంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. ఈ కార్యక్రమాలకు ఒక ప్రత్యేకత ఒక నిర్దిష్టత ఏర్పడ్డాయి. సాంఘిక వ్యవస్థలో నూతన పరిణామాలు తీసుకుని రావటానికి సాంఘిక సంక్షేమాభివృద్ధి సాధించడానికి ఈ కార్యక్రమాల మూలంగా దోహదం కలిగింది. ప్రజలకు వైద్య సహాయం అందచేయడానికి వీటి మూలకంగా కూడా అవకాశం కలిగింది. ప్రణాళికలు రూపొందించేందుకు ముందు వస్తుతప్ప స్థితిగతులను క్షుణ్ణంగా తెలుసుకోడం, మన అవసరాలు, వనరులు, లక్ష్యాలు తెలుసుకోడం ఆ యా కార్యక్రమాలు అమలు పరచడానికి ఎంత వ్యవధి కావాలో నిర్ణయించడం చాలా అవసరం. ఈ అంశాలన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించడం జరిగింది.

సంతానం కలగడానికి అవకాశం ఉన్న సుమారు 10 కోట్ల మంది దంపతులకు 20 కోట్ల మందికి మన కుటుంబ నియంత్రణ కార్యక్రమాల మూలంగా ప్రయోజనం కలగవలసిఉంది. దేశంలో వివిధ ప్రాంతాలలోని నగరాలలో మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ఈ ప్రజలకు ఈ కార్యక్రమం మూలంగా ప్రయోజనం కలిగించడం కష్టసాధ్యం. దీనికితోడు దేశంలో పరిదెల్పిన రవాణా సౌకర్యాలు లేవు. ప్రజలలో చదువుకున్న వారి సంఖ్య చాలా తక్కువ. ప్రజల ఆచార వ్యవహారాలు అలవాట్లు భిన్నమైనవి. వారు అంతా ఒకే భాష మాట్లాడేవారు కాదు. ఇటువంటి పరిస్థితులలో ఈ కార్యక్రమాలను అమలు పరిచడం సమస్యతో కూడుకున్నది.

ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి వివిధమైన ఆచారాలు, పాటించే, వివిధ భాషా వర్గాలకు చెందిన ప్రజలు నివసించే ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను కట్టుదిట్టంగా శీఘ్రంగా అమలు పరచడానికి ఎంతో శ్రద్ధ వహించవలసి వచ్చింది. విస్తృత ప్రాతిపదికపై ఈ కార్యక్రమాన్ని రూపొందించడమే కాకుండా ఈ కార్యక్రమాలపట్ల ప్రజలకు ఆసక్తి, శ్రద్ధ కలిగేలా చేయడానికి కృషి చేయవలసి వచ్చింది. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యవస్థల సంస్థలు ఈ రంగంలో కృషి చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహం కల్పించబడింది. ఫలితంగా ఈ కార్యక్రమాలు శీఘ్రంగా అమలు పరచడానికి వీలు కలిగింది.

ఈ రంగంలో కృషి చేస్తున్న వివిధసంఘాలు సంస్థలు, ప్రణాళికలు రూపొందించడంలోనే కాకుండా వాటిని అమలుపరచడంలో కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందచేయడం అవసరం. అంతకుపూర్వం వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెంపుదల నిమిత్తం అధిక కృషి జరిగింది. ఆ రంగాలలో అధికోత్పత్తి సాధనకై ఉద్యమాలు నిర్వహించడం అందరూ ఎరిగినదే. కుటుంబ నియంత్రణకు సంబంధించిన రంగంలో కూడా ఇటువంటి కృషి జరిగింది. ఉద్యమాల స్థాయిలో ప్రచారం కొనసాగింది. ప్రజలకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని విషయాలు సమగ్రమంగా తెలియచేయడం జరిగింది. కుటుంబ నియంత్రణ కేవలం వక్తిగత విషయం. వ్యక్తుల దృక్పథం మారడం కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఆమోదించేలా చేయడం తేలికైన పని ఏమీకాదు. కాని నిరంతర కృషి ఫలితంగా ఈ రంగంలో కూడా చెప్పుకోదగిన మన విజయాలు సాధించడం జరిగింది. పూర్వం మన దేశంలో ప్రజలు కుటుంబ నియంత్రణ గురించి, గర్భధారణ విషయాలను గురించి మాట్లాడుకోడానికి చాలా సంకోచపడేవారు. కాని ఇప్పటి పరిస్థితి వేరు. కుటుంబ నియంత్రణ వ్యవహారాలకు చేసిన కృషి ఫలితంగా భారతదేశంలో ప్రజలందరికీ కుటుంబ నియంత్రణమూలంగా కలిగే ప్రయోజనాలను గురించి ఈ కార్యక్రమాలను అమలు పరచవలసిన అవసరం గురించి పూర్తి వివరాలు తెలిశాయి. ప్రజలకు పూర్వపు సంకోచాలు పోయాయి. వారప్పుడు ఈ విషయాలు గురించి చర్చించుకొంటున్నారు. తెలియని అంశాలనుగురించి వైద్య అధికారులను, కుటుంబ నియంత్రణ శిక్షణలో పని చేస్తున్న ఇతర కార్యకర్తలను అడిగి తెలుసుకొంటున్నారు. ఫలితంగా బృహత్తరమైన మన సాంఘిక వ్యవస్థలో [illegible] క్రమంగా [illegible] వస్తున్నాయి. [illegible] కుటుంబ [illegible] కలిగే ప్రయోజనాలు వారు గుర్తించారు.

సాంఘిక ప్రాధాన్యంగల ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని అమలు పరచడంలో ఎంతో జాగ్రత్త అవసరం. ప్రయోగమేదో తలుగులుంటాని నిర్ధారణ అయిన శాస్త్రీయమైన సిద్ధాంతాలు మాత్రమే అమలు చేయవలసి వున్నది. సంతాన నిరోధాలు నిమిత్తం శస్త్ర చికిత్స, లూప్‌లు, తొడుగులు వాడడం, అర్హులకు చేయవలసి ప్రత్యామ్నాయ సిద్ధాంతాలను గురించి ప్రజలకు వివరించడం అవసరం. సంతాన నిరోధాల నిమిత్తం మాత్రలు వేసుకుంటే చాలు. ఇటువంటి మాత్రలు సమానావకాశాలు అమలుజరుగుతున్న వివిధకేంద్రాలలో ప్రజలకు ఉచితంగా కలుగుతుంది. కనుక ఈ అత్యావశ్యక నిర్ణీత కాలంలో సాధించడం అవసరం. ఇందుకు సత్వరమైన సన్నాహాలు కృషి జరగవలసి ఉంది. ఈ కార్యక్రమాన్ని అమలుపరచడానికి దాదాపు 1,25,000 మంది శిక్షణపొందిన ఉద్యోగులు కావాలి. ఇలా శిక్షణ యివ్వడానికి దేశంలో వివిధ ప్రాంతాలలో 46 కేంద్రాలు ఏర్పాటు అయినాయి. అందుకు సంబంధించి మరి నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయడం కూడా అవసరమే. ప్రస్తుతం దేశంలో ఈ రంగానికి సంబంధించిన 21 పరిశోధన కేంద్రాలు ఉన్నాయి. పరిశోధనా ఫలితాల మూలంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను శీఘ్రంగా అమలుపరచడానికి అవకాశం కలుగుతున్నది. దీనికితోడు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు దాన్నిబట్టి గురించి, కుటుంబ నియంత్రణ పద్ధతులను గురించి ఇప్పటికప్పుడు సమీక్షించడం కూడా జరుగుతున్నది. ప్రస్తుతం జరుగుతున్న కృషి మూలంగా 1976—77 జనాభా సంఖ్య బాగా తగ్గించడానికి ఏటా కోటి 25 లక్షల మేరకు జననాల అరికట్టడానికి వీలవుతుంది.

కుటుంబ నియంత్రణకు సంబంధించిన రంగంలో చెప్పుకోదగిన కృషి జరుగుతున్నది. కాని ఈ కృషి చాలదు, ద్విగుణీకృతమైన ఉత్సాహంతో ఇంతవరకు ఆశించే రెట్టు అధిక శ్రద్ధతో పురోభివృద్ధికి, అది నిర్దిష్టతాలలో లక్ష్యాలను సాధించవలసిన వస్తు కార్యక్రమాలను సమైక్య ఆలోచన విస్తారం కలుపుకుంటున్నారు.

మహారాష్ట్రంలో రెండుజిల్లాలలో గణనీయమైన కృషి

మహారాష్ట్రలో ఉస్మానాబాద్—భీర్‌జిల్లాలకు అనేక విధాలుగా చాలా దగ్గర పోలికలున్నాయి. ఇవి ఒకదాని ప్రక్కన ఒకటి ఉన్నాయి. ఈ రెండు జిల్లాలలోని ప్రజల సాంఘిక, ఆర్థిక జీవన పరిస్థితులు దాదాపు ఒకటే. ఈ జిల్లాలు రెండూ కూడా రైలు మార్గానికి చాలా దూరంగా రాష్ట్రం తోటట్టు ప్రాంతంలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో వర్షపు సంఖ్యలో చమురు మిల్లులు ఉన్నాయి. వీటిలో ఒకదానిలో వనస్పతి తయారవుతోంది. మిగతావన్నీ చాలా చిన్నవి. ప్రజలకు ప్రధానమైన జీవనాధారం వ్యవసాయం. ప్రజలలో ఎక్కువ మంది సొంత భూములు లేని వ్యవసాయ కార్మికులు. అందువల్ల ఈ రెండు జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలుగా పరిగణించబడ్డాయి. ఆర్థికాభివృద్ధి రంగంలో ఈ రెండు జిల్లాలు వెనుకబడినప్పటికీ కుటుంబ నియంత్రణకు సంబంధించిన రంగంలో అధిక అభివృద్ధి సాధించాయి. మొత్తం రాష్ట్రంలో వరుసగా రెండు సంవత్సరాలు కుటుంబ నియంత్రణకు సంబంధించిన కృషి విషయంలో ఈ జిల్లాలకు అగ్రతాంబూలం లభించింది. గత సంవత్సరం ఈ జిల్లాలలో లూప్‌ల వాడకం విషయమై పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. 1966—67 లో ఉస్మానాబాద్‌లో అనేక మంది కుటుంబ నియంత్రణ నిమిత్తం లూప్‌లు ధరించడం జరిగింది. ఇందుకుగాను ఈ జిల్లాకు కార్వే బహుమతి లభించింది. భీర్ జిల్లాలో కూడా గణనీయమైన కృషి జరిగింది.

1967—68 లో మహారాష్ట్రలో సంతాన నిరోధం నిమిత్తం శస్త్ర చికిత్సల విషయమై తీవ్ర కృషి జరిగింది. 1968 ఫిబ్రవరి నాటికి ఈ రెండుజిల్లాలలో శస్త్ర చికిత్సల విషయంలో చాలా వెనుకబడివున్నాయి. భూమియా, నాసిక్ జిల్లాలతో అధిక సంఖ్యలో ప్రజలు సంతాన నిరోధం నిమిత్తం శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కాని ఒక నెలలో ఈ పరిస్థితి మారిపోయింది. ఉస్మానాబాద్ జిల్లా వైద్య శాఖాధికారి పరిస్థితిని గుర్తించి ఈ జిల్లా ఇంతకు ముందు సంపాదించిన గౌరవ స్థానాన్ని నిలబెట్టాలని నిర్ణయించి తీవ్ర కృషి ప్రారంభించారు. ఆయన ఆ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించి అక్కడి వైద్యశాఖాధికారులను ఈ రంగంలో అభివృద్ధి సాధించడానికిగాను ఎక్కువ కృషి చేయవలసిందిగా ఉద్బోధించారు. ఈ రెండు జిల్లాలలోనూ మార్చి నెలలో వైద్యశాఖాధికారులందరూ నిరంతరంగా కృషి చేశారు. మారుమూల గ్రామాలకు వెళ్లి కుటుంబ నియంత్రణ నిమిత్తం శస్త్ర చికిత్స చేయిం

(III వ పేజీ చూడుడు)

గుజరాత్‌లోని డాంగేజిల్లాలోని అనాథబాలురువారితోను ఇటు ఎనియంత్రణం కచ్చితంగా అవలు అయింది

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల సాధన బాధలు

ఈ దేశంలో జనాభా పెరుగుదల సమస్యను గురించి చాలా మంది వేర్వేరు విధాలుగా వర్ణించి చెప్పారు. సమస్య అన్నవారి లోకి ఇది గొప్ప సమస్య అనీ, ఇది అన్నవారి లోకి అత్యంత ప్రధానమైన సమస్య అనీ, కేవలం సమస్య అనీ, ఇది గొప్ప విపత్తుగా పరిణమించటానికి అవకాశం వుందనీ దీన్ని గురించి వేర్వేరు విధాలుగా పేర్కొన్నారు. జనాభా మితిమీరి పెరగటమంటే అభివృద్ధి తగ్గటమనీ, అధిక సమస్యలు ఎదురు కావటమనీ ప్రధాన మంత్రి దీన్ని అభివర్ణించారు. మనం ఈ సమస్యను పరిష్కరిస్తే, మన ప్రణాళికలు విజయం అవుతాయనీ, మన దేశానికి ఉజ్జ్వల భవిష్యత్తు వుండగలదనీ అంటే దీన్ని గురించి మనం సరిగా వివరించి చెప్పినట్లే అవుతుంది.

ఈ రోజున మన దేశంలో జనాభా మీద మీద పెరిగిపోతున్నది. అయితే అదేవిధంగా దేశంలో వనరులు పెరగటం లేదు. తత్ఫలితంగా వనరులు క్రమక్రమంగా తక్కువవడం, ప్రజలకు అవి తక్కువగా, తక్కువగా అందుతుండటం జరుగుతున్నది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని దేశంలో వనరులను దృష్టియందు దుంచుకొని మాత్రమే కాకుండా దీనివలన సాంఘికంగానూ, సాంస్కృతికంగానూ కలిగే మార్పు అనూ, ఇతరత్రా విషయాలు మొదలైనవాటి నడుమతో యేర్పడే పరిణామాలనూ దృష్టియందు దుంచుకొని కూడా పరిశీలించాలి.

కుటుంబ నియంత్రణం కార్యక్రమం పరిణామం ప్రజల వైఖరిలోనూ నడవడికలోనూ మార్పు రావటం తప్పనిసరి. ఇది వ్యక్తి నడవడికి సంబంధించినది కాబట్టి దీనికి కొంత వ్యతిరేకతను వుండానికి వీలుంది. ఇది తప్పదు కూడాను.

ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమం వలన సాంఘికంగానూ, సాంస్కృతికంగానూ మార్పు రావచ్చు. చిన్న కుటుంబాన్ని ఆదరణలో నీలయ్యేట్టు చేస్తూ, దాన్ని బాగరికత చిహ్నంగా రూపొందిస్తూ, ఒక సాంఘిక సాంప్రదాయం యేర్పాటు కావటమే ఈ మార్పు. మరో విషయం కూడా వుంది. మన పరిసరాలలో ముదటిసారిగా, సంతానానికి సంబంధించినంతవరకు ఒక వ్యక్తిగతమైన ప్రవర్తన గురించి బహిరంగంగా చర్చించే అవకాశం యేర్పడుతుండటం. అంతేగాకుండా వ్యక్తిగత చర్యలవలన కలిగే సాంఘిక పరిణామాలను గురించి ప్రజలు క్రమక్రమంగా గ్రహిస్తున్నారు.

ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమం వలన ఇచ్చే మరో సూచనేమిటంటే, ఆలోచనల్లో సంక్షేమానికి సంబంధించిన సామూహిక కార్యక్రమం అవసరమనీ, అవసరమైన విషయమే. దేశంలో అన్ని ప్రాంతాలలోనూ రోడ్లు, రైళ్లు లేమికొన్నప్రాంతాలు అందుబాటులో లేవనీకూడా మనకు తెలుసు. దేశంలో మారు మూలనవున్న గ్రామాలు మరాలలో కూడా సంబంధాలు యేర్పాటు చేయటానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమంక్రింద మార్గాలు అన్వేషిస్తున్నారు.

అందుకుగాను మూతన సంభాలు త్రోక్కవలసి వుంటుంది. కుటుంబ నియంత్రణ కార్యక్రమ సందేశాన్ని జన బాహుళ్యానికి అందచేయటానికై జానపద కళను జానపద సంగీతాన్ని వినియోగించుకోటానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమంక్రింద కృషి జరుగుతున్నది. గాయకులు, సంగీత పాటకులు, తోలు బొమ్మల ఆటగాళ్లు, నాటక రచయితలు మొదలైనవారి బృందాలు ఏర్పాటు చేయటం దీని ఫలితమే. ఈవిధంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమ సందేశాన్ని ప్రజలకు తెలిపిన సాధనాల ద్వారానే వారికి అందచేయటానికి మేము కృషి చేస్తున్నాము.

దేశంలో ఆరోగ్య, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలవలన మనకూడే ఆర్థిక లాభాలను గురించి పరిపాలకులకు, ప్రణాళిక రచయితలకు వివరించడం జరగలేదు. అయితే దేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద వేర్వేరు స్థాయిలలో నిర్ణయించబడిన లక్ష్యాలు నిర్ణీతకాలంలో సాధించబడగలవని రూఢిగా తెలియచేయబడింది. పైగా కార్యకర్తలకూ, వారిని పనికి నియమించిన సంస్థలకూ దీనివలన మనకూడే ఫలితాలను పరిశీలించటానికి ఈ కార్యక్రమం క్రింద కృషి జరుగుతున్నది. అది చేయగలిగినన్నాడు మేము నూతన చరిత్రను సృష్టించినవారమవుతాము.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం దేశంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలన్నిటిలోకి చాలాపెద్దది. దీనితో మన జీవన ప్రమాణం పెరగగలదని మనం ఆశిస్తున్నాము. వనరులను ప్రజలందరికీ సమానంగా పంపిణీ చేయటం ద్వారా దేశంలో పారిశ్రామిక, వ్యవసాయక అభివృద్ధిని వేగంగా సాధించటమే కుటుంబ నియంత్రణ కార్యక్రమం లక్ష్యమైనప్పటికీ దీన్ని వెంటనే సాధించ వీలుకాదని హెచ్చరిక చేయదలిచాను. సామాన్య ప్రజలు, వారి వైఖరి నడవడితో సంబంధమున్న కార్యక్రమాలు మంత్రవిద్యవలె పని చేయలేవు. కొన్ని సంవత్సరాల తర్వాతగాని వాటి ప్రభావం కనిపించదు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం దేశానికి నవాలు వంటిది. దేశం పిరి సంపదలతో ప్రగతిపథంలో పురోగమించటమన్నది ఈ కార్యక్రమం విజయవంతం అవటం మీదనే ఆధారపడుతుంది. ఇదే విషయమైన నాడు దుస్థితి తప్పదు. అయితే, ఈ కార్యక్రమం నిర్వహించే సిబ్బందియందు, మన దేశ ప్రజల తెలివి తేటలయందు నాకు నమ్మకముంది. ఈ కార్యక్రమంవలన దేశానికి మంచి జరగగలదు కాబట్టి, మనం దీన్ని విజయవంతం చేయగలుగుదుమనే నమ్ముతున్నాను.

శ్రీ గోవింద నారాయణ్
(కార్యదర్శి కేంద్ర నియంత్రణ నగరాభివృద్ధి శాఖ)

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల సాధన బాధలు

అది బాధ్యతలను క్రమంగా అవగాహన చేసుకొని మానవతా దృక్పథంతో వాటిని నిర్వహించేట్టుగా, ఉన్నత విద్యవలసి వుంది. అదేవిధంగా సామాన్య ప్రజలతో వ్యవహరించేప్పుడు ఈ వ్యవస్థ బాధ్యతలు గ్రహించి దయాదాక్షిణ్యాలతో నడుచుకోవాలి. అనగా ప్రజలలో ఈ కార్యక్రమాలలో ఉత్సాహం పెంపొందించి, వారికి ఈ విషయాలు బోధించే యంత్రాంగం ఈ కార్యక్రమ వ్యవస్థలో అన్ని స్థాయిలలోనూ భాగంగా తయారు కావాలి.

మానవులకూ, మానవుల మధ్య ప్రీతికి వైఖరికి ప్రవర్తనకూ సంబంధించిన ఇటువంటి కార్యక్రమాన్ని అమలు పరచటానికి రక రకాలైన కార్యకర్తలు అవసరమవుతారు. ప్రజల సంస్కృతి, విలువలు, నమ్మకాలు మొదలైనవాటిని దృష్టియందుంచుకొని వారికి వైద్య విషయాలను బోధించటానికి వైద్యులు తదితరులే కాకుండా సాంఘిక శాస్త్రవేత్తలు కూడా అవసరమవుతారు. ఈవిధంగా డాక్టర్లు, సాంఘిక శాస్త్రవేత్తలు ఒకరితో మరొకరు సహకరించుకుంటూ పని చేయవలసి వుంటుంది. అంతరంగిక క్రమ శిక్షణతో కూడుకున్న బృందాన్ని రూపొందించటానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమంక్రింద కృషి జరుగుతున్నది. మన దేశంలో ప్రజా జీవితంలో ఇది కొత్త విషయమే.

సామూహిక ప్రచార సాధనాలవలన దేశంలో నూటికి 20 వంతుల మందికి మాత్రమే సహాయం కలుగుతున్నదని తెలి

(III వ పేజీ చూడుడు)



ఉత్తరప్రదేశ్‌లోని పిలోరాగఢ్‌జిల్లా కాలికాలో గ్రామీణలకు బ్లాక్ డెవెలప్‌మెంట్ ఆఫీసరు కుటుంబనియంత్రణగురించి వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లో జనాభా పెరుగుదల నివారణకు అనతికాలంలో శీఘ్రకృషి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జనాభా 8 కోట్ల 73 లక్షలకు మించింది. 1901 లో ఈ రాష్ట్ర జనాభా 4 కోట్ల 78 లక్షలు మాత్రమేగా ఇప్పటికి దాదాపు రెట్టింపు అయ్యింది. ముఖ్యంగా గత 20 సంవత్సరాలలోనూ ఏటా జననాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. 1951—61 మధ్య 10 సంవత్సరాలలోనూ ఈ రాష్ట్ర జనాభా 6 కోట్ల 32 లక్షలనుంచి 7 కోట్ల 37 లక్షలకు పెరిగింది. 1961 నుంచి ఇప్పటివరకు జనాభా మరో కోటి 36 లక్షలు పెరిగింది. దీనినిబట్టి ఉత్తరప్రదేశ్‌లో జనాభా పెరుగుదల సమస్య ఎంత తీవ్ర రూపం దాల్చిందో స్పష్టం కాగలదు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం రెండు బృహత్తరమైన సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆర్థికాభివృద్ధి సాధన, జనాభా పెరుగుదల నివారణ సమస్యలను ఎదుర్కోవానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాల కృషి చేస్తున్నది. ఈ ప్రభుత్వం తన వనరులన్నిటిని వినియోగించి సమస్యలను పరిష్కరించడానికి వివిధ చర్యలు తీసుకుంటున్నది. ఆర్థిక రంగంలో వెంటనే అభివృద్ధి సాధించడానికాను చతుర్థ పంచవర్ష ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ ప్రణాళికను అమలు పరచడం మూలంగా ఆర్థికాభివృద్ధి క్రమంగా సాధించడానికి వీలౌతుంది. రాష్ట్ర ప్రజలు సంక్షేమ సౌభాగ్యాలతో వర్ధిల్లడానికి మరింత అవకాశం కలుగుతుంది. ప్రణాళికాబద్ధమైన కృషి మూలంగా సాధించిన ఫలితాలను వినియోగంలోకి తీసుకు రావడానికి ముఖ్యంగా జనాభా పెరుగుదలను అరికట్టవలసివుంది. అందువల్ల ఆర్థికరంగంలో సాధించిన అభివృద్ధి ఫలితాలను ప్రజల అందుబాటులోకి తీసుకు రావడానికిగాను ఆ రాష్ట్ర ప్రభుత్వం జనాభా పెరుగుదలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకున్నది. ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు

(III వ పేజీ చూడుడు)

వ్యవస్థతో సంతానం కలగడానికి లూప్‌ను వాడడాన్ని గురించి చర్చిస్తున్న గ్రామీణ స్త్రీలు.

ఉత్తరప్రదేశ్‌లోని బిజ్‌నోర్‌లోని ఒక యింట్లో ఘోషా స్త్రీలకు కుటుంబనియంత్రణ ప్రణాళిక జనాలు ఓడీ ఓక్టరు తెలుపుతున్నారు

పశ్చిమ బెంగాల్ లో

కుటుంబ నియంత్రణా కార్యక్రమాలు త్వరగా అమలు

1965 మార్చిలో ప్రయోగాత్మక పథకం ప్రకారం హుగ్లీ జిల్లాలో లూప్‌ల వాడకం ప్రారంభమైనప్పటి నుంచి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు జరపడం ప్రారంభించారు. కుటుంబ నియంత్రణ ఉపకరణం లూప్‌ల వాడకం పట్ల ప్రజల ఆదరణ ఆమోదం అధికాధికంగా పెరిగింది. ఫలితంగా ఈ కార్యక్రమం రాష్ట్ర అంతటా అమలు జరిపారు. అప్పటి నుంచి 1968 జూన్ వరకు గర్భ నిరోధం నిమిత్తం 2,61,284 మంది లూప్‌లు అమర్చడం జరిగింది. 1968 జూన్ నెలాఖరు నాటికి 3,12,499 మంది సంతానం కలగకుండా ఉండేందుకుగాను శస్త్ర చికిత్స చేయించుకున్నారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ప్రస్తుత జనాభా 4 కోట్ల 10 లక్షలు. ఈ రాష్ట్రంలో ఏటా జననాల సంఖ్య ఎక్కువ ఉండటంవల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వవలసి వచ్చింది. కుటుంబ నియంత్రణకు సంబంధించిన రంగంలో లక్ష్యాలను సాధించడానికి తీవ్ర కృషి జరిగింది. అనేక మందికి సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఇలా శస్త్ర చికిత్స చేసే నిమిత్తం ఆరోగ్య కేంద్రాలలోనూ, వైద్యాలయాలలో, పని చేస్తున్న అనేక మంది వైద్య అధికారులకు శిక్షణ ఇవ్వవలసి వచ్చింది. శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి జీతభత్యాలు నష్టం అయినందుకుగాను పరిహారం ఇచ్చేందుకు ఉద్దేశించిన పథకం కట్టుదిట్టంగా అమలు పరిచారు. ఈ రంగంలో జరిగిన తీవ్ర కృషి ఫలితంగా 1967—68 లో 2,21,472 మంది మహిళలు సంతాన నిరోధం నిమిత్తం శస్త్ర చికిత్స చేయించు కున్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక జిల్లాలలోనూ, బ్లాకులలోనూ గణనీయమైన కృషి జరిగింది. పురులియా, కలకత్తా, బంకుర జిల్లాలలో ప్రతి వెయ్యి మందిలో 9 మంది పైగా సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేయించు కున్నారు. హౌరా, బరోయ్‌పూర్, నోనార్‌పూర్, హేమ్‌తాబాద్ బ్లాకులలో ప్రతి వెయ్యి మందిలోనూ 35 నుంచి 40 వరకు సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేయించు కున్నారు.

ఈ రంగంలో కృషి ఫలితంగా కలకత్తాలో ఏటా జనాభాల సంఖ్య క్రమంగా తగ్గుతున్న సూచనలు కన్పిస్తున్నాయి. మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నుండే కలకత్తా నగరంలోని స్యామ్ బజార్‌లోని షుమారు 10 వేల మంది వ్యక్తులకు సంబంధించి జరిపిన దర్యాప్తు ఫలితంగా జననాల రేటు తగ్గిందని తెలుస్తున్నది. ఇదేవిధంగా హుగ్లీ జిల్లాలో 1966 లో జరిగిన పరిశీలన మూలంగా ఇక్కడ జననాల సంఖ్య తగ్గిందని తెలిసింది. ఇలా సత్ఫలితాలు కన్పించినప్పటి నుంచీ రాష్ట్ర మంతటా పెద్ద ఎత్తున కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు పరచటానికి తీవ్ర కృషి ప్రారంభించారు. ఫలితంగా అనేక మంది స్త్రీ పురుషులు సంతాన నిరోధం నిమిత్తం శస్త్ర చికిత్స చేయించు కున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో కుటుంబ నియంత్రణ నిమిత్తం లూప్‌ల వాడకం వల్ల ప్రజల ఆమోదం ఎక్కువగా లభించింది. అందువల్ల రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోనూ ఆరోగ్య కేంద్రాలలోనూ, వైద్యాలయాలలోనూ లూప్‌లు అమర్చడానికి, ఇంకా ఎక్కువ మంది మహిళలకు ఇందుమూలంగా ప్రయోజనం కలగచేయడానికి ఏర్పాట్లు జరిగాయి. గర్భ నిరోధం నిమిత్తం ఉపయోగించే తొడుగులు మొదలైనవి కూడా విరివిగా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ఉత్తరప్రదేశ్ లో శీఘ్ర కృషి

(11 వ పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. ఇందు నిమిత్తం అనేక మంది ఉద్యోగులను నియమించడం, వివిధములైన ప్రణాళికలను రూపొందించడం, సేవా సహకారాలను అందచేయడం జరిగింది. కుటుంబ నియంత్రణ సంస్థకు సంబంధించి వివిధ విభాగాలు ఏర్పాటైనాయి. శిక్షణ సంస్థలు నెలకొల్పబడినాయి. ఇందుకు సంబంధించిన అనేక విషయాలు ప్రజలకు తెలియజేయడానికిగాను సామూహిక ప్రచార సాధనాలను వినియోగించడం జరుగుతోంది. రాష్ట్ర, జిల్లా, బ్లాకుల స్థాయిలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు పరచడంలో స్వచ్ఛంద సంస్థలు, అనధికార సంఘాలు, సంస్థలు సహాయ సహకారాలు ప్రభుత్వానికి అందించేలా చేయడం జరిగింది. వివిధ సామూహిక ప్రచార సాధనాల మూలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన ఫలితంగా ఈ రాష్ట్రంలో మారుమూల గ్రామాలలోని ప్రజలకు కూడా కుటుంబ నియంత్రణకు సంబంధించిన అన్ని విషయాలు బాగా తెలిశాయి. వారికి పరిమిత కుటుంబంవలన కలిగే ప్రయోజనం ఏమిటో బాగా అర్థమయింది. జనాభా విపరీతంగా పెరిగిపోకుండా అరికట్టడానికిగాను ఈ రాష్ట్రప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కట్టుదిట్టంగా అమలు పరచాలని కూడా ఉద్దేశిస్తున్నారు. 1966 జనవరి 1 వ తేదీనుంచి ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచని వారికి కొన్ని ప్రత్యేక సౌకర్యాలు, సదుపాయాలు లేకుండా పోతాయి. కుటుంబాలను పరిమితం చేసుకోనివారికి ప్రభుత్వ వైద్యాలయాలలో ఉచిత వైద్య చికిత్సవంటి సౌకర్యాలు లేకుండాపోతాయి. స్వాతంత్ర్య సమరయోధులు, ఉపాధ్యాయులు, సైనికోద్యోగులు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందినవారి పిల్లలకు ఈ నియమం పాటించకపోతే ముందుగా స్కాలర్‌షిప్పులు మంజూరు చెయ్యరు. అంతకు పూర్వమే ఇచ్చి ఉన్నట్లయితే వాటిని ఉపసంహరించడం కూడా జరుగుతుంది. వివిధ ప్రయోజనాల నిమిత్తం ఆయా వ్యక్తులకు ప్రభుత్వం ఇచ్చే ఋణాలు, గ్రాంటుల విషయంలో కూడా ఈ నిబంధన దృష్ట్యా పరిశీలించడం జరుగుతుంది. భూములు, ఇండ్ల స్థలాలు, గృహాలు కేటాయించడం విషయంలో కూడా ఈ అంశం దృష్టిలో ఉంచుకుంటారు. కుటుంబాలను పరిమితం చేసుకోని వారి విషయంలో ఇంతకుముందే ఈ రాష్ట్ర ప్రభుత్వం 1967 ఆగస్టు 15 వ తేదీనుంచి ఇలా కొన్ని ప్రత్యేక సౌకర్యాలను మినహాయించడం జరిగింది.

1961 నాటి జనాభా లెక్కలనుబట్టి ఉత్తరప్రదేశ్‌లో 20—25 సంవత్సరాల మధ్య వయసుగల దంపతుల సంఖ్య కోటి 3 లక్షలవరకు ఉన్నది. వీరి సంఖ్య ప్రస్తుతం కోటి 5 లక్షలకు పెరిగింది. ఇన్ని లక్షల మందికి కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను గురించి తెలియచేసి వారు ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేలా చేయడం చాలా కష్టసాధ్యమైన విషయం. ఆ లక్ష్యాన్ని సాధించడానికి కుటుంబ నియంత్రణ యంత్రాంగాన్ని యావత్తు వినియోగించవలసి వస్తున్నది.

ఈ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ రంగంలో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. 1967 డిశంబరులో జరిగిన తీవ్ర కృషి ఫలితంగా దేశం మొత్తంమీద ఈ రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగింది. సంతానం కలగకుండా నివారించేందుకుగాను 38,559 మంది శస్త్ర చికిత్స చేయించుకున్నారు. గర్భ నిరోధం నిమిత్తం 11,552 మంది లూప్‌లు ధరించారు. సరిగ్గా రెండు వారాలలో ఇంతమందికి కుటుంబ నియంత్రణ కార్యక్రమాల మూలంగా ప్రయోజనం కలిగింది. ఇప్పటివరకు లూప్ మూలంగానూ, శస్త్ర చికిత్స మూలంగానూ 6 లక్షల 48 వేల మందికి ఈ కార్యక్రమాల మూలంగా ప్రయోజనం కలిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల 74 వేల మందికి కుటుంబ నియంత్రణ కార్యక్రమం మూలంగా ప్రయోజనం కలిగేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఉత్తరప్రదేశ్ వనితలు కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని ఉన్నత స్థాయిలో పాల్గొనడంద్వారా హృదయపూర్వకంగా సమర్థించారు.

మధ్యప్రదేశ్‌లో గణనీయమైన కృషి

(11 వ పేజీ తరువాయి)

చుకోవలసిందిగా ప్రజలకు సూచనలిస్తారు. వైద్య అధికారులు, ఇతర ఉద్యోగులు సౌకర్యవాహనాలతో ఇందునిమిత్తం గ్రామాలకు వెళ్లటం పరిపాటి అయింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఉద్యోగులకు ఇందు మూలంగా గిట్టుబాటు కూడా అభించింది. ఒక్క నెలలో ఈ రెండు జిల్లాలలోనూ ఈ రంగంలో అపూర్వమైన కృషి జరిగింది.

ఉస్మానాబాద్ జిల్లా జనాభా 1750000. ఈ జిల్లాలో 1967—68 లో సంతాన నిరోధం నిమిత్తం 12,250 మందికి శస్త్ర చికిత్స చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ జిల్లాలో సంతాన నిరోధం నిమిత్తం 19,778 మంది పురుషులు 371 మంది స్త్రీలు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మరో 4,823 మంది స్త్రీలు గర్భనిరోధం నిమిత్తం లూప్‌లు ధరించారు. భీర్ జిల్లాలో కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు శీఘ్రంగా అమలు జరిగాయి. ఈ జిల్లా జనాభా 11,83,000. ఈ జిల్లా మొత్తంమీద 8, 281 మందికి సంతానం కలగకుండా శస్త్రచికిత్స చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే లక్ష్యాన్ని అధిగమించడం జరిగింది. 12,784 మంది పురుషులూ, 377 మంది స్త్రీలు ఇటువంటి శస్త్ర చికిత్స చేయించుకున్నారు.

వైద్యశాఖాధికారులు, ఇతర సిబ్బంది నిర్విరామంగా కృషిచేసిన ఫలితంగా ఈ జిల్లాలలో కుటుంబ నియంత్రణ రంగంలో ఇటువంటి సత్ఫలితాలను సాధించడానికి వీలయింది. ఈ రెండు జిల్లాలకు రాష్ట్రం మొత్తం మీద కుటుంబ నియంత్రణ రంగంలో గణనీయమైన ఫలితాలు సాధించినందుకుగాను ప్రశస్తి అభించింది.

ఒయిల్ తుంక్రమం అలస్యమైతే?

విహారపడవడ్డు ప్రఖ్యాతిగాంచిన దేవిపిల్సు వాడండి

పూర్తికోర్సుప్యాకెట్టు 28 మాత్రలు రెండు రూపాయలు
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు ఒక్కటి రూపాయ
ప్రతి దుకాణదారుడు

దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, తమోఘముగాను పనిచేయును.
2 పస్తితిలోను తోడ్పడుటకు ఎట్టిహాని లేకుండును.

MFRS: SEENU & CO., MADRAS-21

ప్రఖ్యాత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరివద్ద లభించును.

Advt. Permitted under G.O. MS. No. 1121



ఊయలకు పని తప్పింది

రాముకు మూడేండ్లు; వాడికంటే వాడి ఊయల ఒకరోజు చిన్నది. ఇద్దరిదీ విడదీయలేని బంధం. నెమ్మదిగా రాము పెద్దవాడయ్యాడు. ఊయల లేకుండానే నిద్రపోవటం అలవాటు చేసుకున్నాడు. ఊయల వదిలేశాడు. ఊయలకు పని తప్పింది. మరికొన్ని ప్రయోజనాలకు తన పాత స్నేహితుడు పనికి వస్తాడని రాము త్వరలోనే కనుక్కున్నాడు—తన బొమ్మల పుస్తకాలు, ఆట వస్తువులు. ఇంకెన్నో ఊయలలో పెట్టుకున్నాడు. "చూడండి రాముకు ఎన్ని వస్తువులున్నాయో! వీడు చాలా ఆనందంగా వున్నాడు" అన్నది తల్లి. "ఊయలకు చాలాకాలం పని కల్గించకపోవడంలో మన మెంతో మంచి పని చేశాంకదూ" అన్నాడు తండ్రి సగర్వంగా నవ్వుతూ.

నిజమే వాళ్లిద్దరూ తెలివైన దంపతులే. తెలివైన తల్లిదండ్రులెప్పుడూ తమ కుటుంబాన్ని పరిమితం చేసుకుంటారు. కుటుంబ నియంత్రణ అంటే కేవలం తక్కువ మంది పిల్లలను కలిగి వుండటమేకాదు. పిల్లలు నిజంగా కావలసినపుడు, తల్లిదండ్రులు పిల్లలకై సిద్ధపడినపుడు మాత్రమే పిల్లలను పొందటంకూడా కుటుంబ నియంత్రణే. శిశువు జన్మించటం ఘటనకాదు; అది మీ అభీష్టమే

కుటుంబ నియంత్రణకు ధన్యవాదాలు;

ఉచిత సలహాలకు దగ్గరలోనున్న కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని సంప్రదించండి.

ఉచితం! కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి ఉచిత సాహిత్యాన్ని పొందడానికి ఈ కూపన్ పోస్టు చేయండి.

To: The Campaign Officer (Family Planning), D.A.V.P., Curzon Road, NEW DELHI-1.

దయచేసి ఉచిత సాహిత్యాన్ని నాకు పంపండి.....(స్థలము పేరు) మండి
వెలువడిన..... జిల్లా.....వార్తాపత్రిక (పేరు) మండి
ఈ కూపన్ తీసుకోండింది.
పేరు .....
ఇంటి నెంబరు.....వీధి.....పోస్టు ఆఫీసు.....
జిల్లా.....రాష్ట్రము.....

త్యాగేనైకే అమృతత్వం ఆనశుః

(1 వ పేజీ తరువాయి)

యాంధ్ర పత్రికకు మంచి ఫలమును జెప్పుటకు ఎవరు సాహసింపగలరు? అదృష్టము ద్వైధీభావము. ద్వైధీభావము సకలాభీష్ట సిద్ధికి సాధనము. మొదటి సంవత్సరాది సంచికలో విజయాఖ్య సార్థక నామధారియైన యర్జునకు సైతము యుద్ధారంభములందు విషాదాభిమానములు కలిగినవి అన్నారు. 19,6 నాటికి ఆ విషాద స్థితి తొలగినది.

సంవత్సరాది సంచికలు నాగేశ్వరుల పరోపకార పారీణతకు నిదర్శకములు. వానిలోని వ్యాసములు, చిత్ర పటములు, ఫోటోలు విశిష్టమైనవి. కాని అన్నిటికంటే నాగేశ్వరులు వ్రాసే ప్రస్తావనలు ఉత్తమమైనవి. అందులో వారు గడచిన సంవత్సరములోని ప్రపంచ చరిత్రను, భారతీయ చరిత్రను, ప్రత్యేకముగా ఆంధ్ర చరిత్రను సమగ్రముగా సమీక్షచేసేవి. అవి వారి పరిపూర్ణ శక్తిని ప్రదర్శించేవి. వారి ప్రస్తావనల స్థాయిని అందుకొన్న సంవత్సర సమీక్షలు ఇంతవరకూ మళ్లీ ఎక్కడా వెలువడలేదు.

ఇంత సంచికా ఖరీదు మొదలు అర్ధ రూపాయి. పైగా రెండు రూపాయలు చందా చెల్లించే ఆంధ్ర పత్రిక చందా దారులు కది ఉచితము.

బొంబాయిలో వారు పత్రికగా 1908లో ఆరంభించిన ఆంధ్రపత్రిక కార్యస్థానము చెన్నపట్టణమునకు 1914 లో మార్చి దిన పత్రికగా చేసినారు. సరిగా ఆ ప్రాంతములోనే మొదటి ప్రపంచ సంగ్రామము రావడములో పత్రిక ప్రచారము పెరిగినది. ఆంధ్రపత్రిక సంపాదకీయాలు నిర్భయానికీ, నిర్భయతకూ, కృష్ణమైన విషయ పరిశీలనకూ అప్పుడేకాక, ఇప్పుడూ ప్రసిద్ధి పొందినవి. వార్తా ప్రచురణములో కూడా నిర్భయమున్నది. జనాకర్షణ కోసము సందేహమైన వార్తలు ప్రచురించరు. ఈ సంప్రదాయము నాగేశ్వరులవల్ల సంక్రమించినదే.

ఇక ఆంధ్ర దిన పత్రికలకు అనుబంధంగా ప్రతి ఆదివారమూ ప్రచురించే సారస్వతానుబంధము విశిష్టమైనది. అది ఆంధ్ర కవులకూ, వ్యాసకర్తలకూ, కథకులకు, వాదోపవాదములకు ప్రయోగరంగమైనది. దానిలో ప్రచురణకు మహోన్నతస్థాయి అక్కరకు అంకురవల్ల ఎంతెంతమందినో చూడగలిగారము. దానే పొక్షివంటి అపూర్వ అగ్రనాలు నేయి పడగలువంటి ప్రసిద్ధులు ఆ సారస్వతాను బంధములోనే ప్రచురింపబడినవని గుర్తుంచుకోవలె.

ఆంధ్రుల సాహిత్య సంస్కారాలు పరిణతి పొందినవని ధైర్యము కల్గిన తరువాత వారు భారతి (1924 లో) ప్రారంభించారు. ఆంధ్ర పత్రిక ఆంధ్రులది. భారతి యావద్భారత దేశానిది. అది మొదటినుంచీ భారతీయ భాషలలో ఉత్తమ మాస పత్రికలలో తన స్థానాన్ని కొని నిలుస్తున్నది. నాగేశ్వరులు అంతలో నుంచే తీర్థయాత్రలుచేసి శ్రీశైలములు శ్రీ శృంగేరీ విరూపాక్ష శ్రీ పీఠాధిపతులైన జగద్గురు శ్రీ బోధానంద భారతీ స్వాములవారివద్ద శ్రీ విద్యాపూర్వ దీక్ష గ్రహించిన పిమ్మటనే భారతి ప్రారంభించినారు. భారతీ సంపాదకీయ యుతులే జగద్గురు సంప్రదాయము వారు. అందువల్లనే భారతీ యుత యస్తరే గురూణాం గురవ: స్మృతా:" అంటారు. గురు మంత్ర దేవతాత్మకము అజ్ఞేయము కనుక భారతి నాగేశ్వరుల గురుదేవులు, వారు ఉపదేశించిన మంత్రము, ఆ మంత్రాధిదేవత, ఆ రూపము పొందిన నాగేశ్వరులే.

భారతి 160 పేజీలు, గట్టి గేజు కాగితము, మూడు త్రివర్ణ చిత్రాలు, లెక్కలేనన్ని ఇతర చిత్రాలు, ఖరీదు అర్ధరూపాయి. భారతిని ప్రారంభిస్తూ మొదటి సంచికలో వారు వ్రాసిన మాటలు కొన్ని: "భారతి సుందరించి శుభస్థితి కల్పింపవలెనను సంకల్పము భారత హృదయములందు కలిగినది. భారతి దేశ భాషా రీతుల ననుసరించి ఎలెడల వెలయుచున్నది, ఆంధ్ర భారతియును, వంగ భారతియు, కరాట భారతియు భారతీయ స్వరూపములు. శ్రీకాకుళమునుండి నాసిక వరకు మహా వైభవ విలాసములతో పూర్వ మానందముగా నాంధ్రావనియందు విహరించిన భారతి ఇప్పుడు పరాధీనయై దైన్యము ననుభవించుచున్నది. ఆంధ్రయువజన హృదయ ముత్సాహ పూరితమైన వర్తమాన సమయమునందు భావ కర్మ రంగములందు నిర్మాణ మార్గ మవలంబించుటకు పరితపించుచున్నది. ఆ యనన్యసరములందు సఫలము చేయుటకు ఆంధ్ర ప్రపంచము పూర్వాపర సంస్కారములను సమన్వయము చేయుటకు పూనుకొనుచున్నది. ఆంధ్ర భారతియగు ఆంధ్ర ప్రవృత్తి వ్యక్తము చేయుట కవతరించినది. . విషయావగాహనమునకు సాధనములైన ప్రాచీన మందిరములు బహుద్ధ స్థానములు, తామ్ర శిలా శాసనములు, తాళపత్ర గ్రంథములు, కళా విచిత్రములు, వాఙ్మయ స్వరూపములని గూడ్చుములై ప్రకాశము నపేక్షించుచున్నవి.ఆంధ్ర వ్యక్తిత్వ ద్యోతకములైన అమరావతి సాంచి మొదలగు వస్తు రూపముల వైభవము అజ్ఞాతముగా నున్నది. శాసన పరిశోధనాలయము లందు వందలకొలది శాసనములు తుప్పు పట్టి పోవుచున్నవి. ప్రాచ్య లిఖిత భాండాగారమునందు, తంజాపూరు పుస్తక భాండాగారమునందు వ్రాత ప్రతులు లిఖితములగుచున్నవి. అజంతా యందలి చిత్రముల ప్రకాశమును గోరుచున్నవి. రసవంతమైన వాఙ్మయము పరిశీలనము కోరుచున్నది."

ఈ ఆశయాల సిద్ధికి నాగేశ్వరులు భారతి ఆంధ్ర జనోపకారము నిమిత్తమే సమర్పితత్వ నిచినారు.

లోకోపకారార్థము వారు కావించిన గ్రంథ ప్రచురణముల సంగతి క్లిష్టముగా ప్రస్తావిస్తాను.

మొదటివి వారి ఆంధ్ర గ్రంథమాలలోని ప్రచురణలు. వాటి ద్వారా ఎంతో విజ్ఞానము వెలజల్లినారు. నాగేశ్వరులు రచించిన భగవద్గీతా వ్యాఖ్య వానిలో ఎక్కువ ప్రచారము పొందినది. బహు గ్రంథకర్తలు, పండితారాధ్య చరిత్ర అపూర్వ గ్రంథాల కాని ఆ గ్రంథమాలలోని 11 వపుస్తకమైన ఆంధ్రవాఙ్మయ సూచిక విలువ కట్టడము సాధ్యము కాదు. దానిలో నాగేశ్వరులు వ్రాసిన టీకనీ ఆంధ్ర వాఙ్మయ చరిత్రయే. అందులో ఆంధ్రములో ముద్రితగ్రంథములు12,25,6 అముద్రిత గ్రంథములు 1612, గ్రంథ కర్తలు రమారమి 6,000 మందీ—వీటి వివరాల ఇచ్చారు. డెమ్మీ సైజు వీటికి 108 పేజీలుకాక గ్రంథము 506 పేజీలు వెల 2 రూపాయలు. ఎంత మందిని ఎన్ని గ్రంథాలయాలకు ఎంత ఖర్చుతో పంపి విషయ సేకరణ చేయించాలో మన మూహించుకోవలె. ఇదికాక భారతిలో కొన్నాళ్లు అముద్రిత గ్రంథాల విషయ సంగ్రహాలు ప్రచురించేవారు. ఈ గ్రంథమాలలో ప్రచురించిన గ్రంథాలుకాక సహాయము చేసి గ్రంథకర్తలచేత ప్రచురింప చేసిన గ్రంథాలకు లెక్కలేదు. ప్రసిద్ధ సంగీత విద్వాంసులైన శ్రీ అరిపిరాల సత్యనారాయణమూర్తిగారి మాటలు వినండి:

"జీవితానికి పునాదుల వేసినవారు పంతులుగారు. ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రచించిన సంగీత శిక్షణ గ్రంథాన్ని ప్రచురించడమేకాక శ్రీ సి. ఆర్. శ్రీనివాస అయ్యంగారివంటి మహా సంగీత విద్వాంసులు, విమర్శకాగ్రేసరులచేత ప్రశంస నందజేసిన మహానుభావుడు. రాష్ట్రేతర ప్రాంతాలలోనే గాక ఖండాంతరాలలో కూడా ఆ గ్రంథం గడించిన విఖ్యాతి, వ్యాప్తి నాచేత మరి మూడు గ్రంథాలు రచించ జేయడమేకాక సంగీత నిఘంటువును కూడా రచించడానికి ప్రోత్సాహం కలుగచేసింది."

ఏ విద్యలో ఉత్సాహమున్న వారికైనా వారు సర్వవిధాలా ప్రోత్సాహమిచ్చి, పైకి తెచ్చేవారు. వారి మిత్రులు, విజ్ఞానవేత్తలైన శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు ప్రారంభించి అసంపూర్ణంగా వదలిపోయిన విజ్ఞాన సర్వస్వము రెండు సంపుటాలతో పునర్ముద్రణ చేయించి రెండింటి ఖరీదు 20 రూ. పెట్టినారు. ఆ సంపుటాల కాగితాలు, అచ్చు, చిత్రపటములూ, బైండింగూ అందుకున్న ఉన్నత స్థాయిని ఇంతవరకూ ఏ ఇతర ఆంధ్ర గ్రంథమూ అందుకోలేదు. అది విశ్వవిజ్ఞానమూర్తికిని, ఆంధ్ర విజ్ఞాన ప్రపంచమునకును సమర్పితము. దాని మోటో "సహి జ్ఞానేక సర్వశం పవిత్ర మిహాదృశ్యతే" ప్రపంచ జ్ఞానములేని ఆంధ్రులకు విజ్ఞాన వికాసములు పంచి పెట్టవలెనని వారెంత తహతహ పడినారో మన మందులో దర్శిస్తాము.

స్వాతంత్ర్య సమరము ముమ్మరముగా జరుగుచుండు ఆంధ్రములో ముందు వ్యాపించినది గ్రంథాలయోద్యమము. దానికి పునాదులు వేసినది. బెజవాడలో శ్రీ నూరి నరసింహశాస్త్రిగారూ అయ్యంకి వెంకటరమణయ్యగారునూ ఆ ఉద్యమంలో భారతదేశంలో ఆంధ్రులే అగ్రగాములు. అది ప్రారంభించినదే తడవుగా దానిని అదుకొని తమ పత్రికలు, గ్రంథాల ఉచితంగానో అర్ధచందాకో ఇచ్చి వేలే విరాళాలు కూడా సమర్పించేవారు. ఎన్ని గ్రంథాలయ సభలకు అగ్రాసనాధిపత్యము వహించినారో చెప్పలేము. గ్రంథాలయోద్యమము పలే టూరి ప్రజలను కూడా అన్ని సంస్కరణలకూ స్వాతంత్ర్య సమరానికీ తయారు చేసింది. ఆ ఉద్యమం ద్వారా పారాంధులకు చేసిన ఉపకారము వర్ణింపలేము.

నాగేశ్వరుల పదే పదే ఉద్ఘాటించినది ఒకటే విషయము. ఆంధ్రరాష్ట్రము రావలె, దానితో భారతదేశము బలపడవలె, భారత దేశానికి స్వాతంత్ర్యము రావలె, దానితో ప్రపంచము శాంతితో వర్ధిల్లవలె.

ఇంత విజ్ఞాన ఖనీ కొన్ని విషయాలలో చాలా పూర్వాచార పరాయణుడు. అయన మాటి మాటికి మన జీవయాత్రను దేహయాత్రను చేయకు, దేశయాత్రను, కైలాసయాత్రను ఆత్మయాత్రనూ చేయవలెనని పరిపరి విధాల ఉద్బోధించేవారు. ప్రమాణాలు ఉపనిషత్తులలో నుంచి భగవద్గీతలో నుంచి వచ్చేవారు కాని పాశ్చాత్యుల గ్రంథాలలో నుంచి వచ్చేవారు కాదు. పాశ్చాత్య సాహిత్యాలూ రాజకీయార్థిక సిద్ధాంతాలూ ఆధునిక విజ్ఞాన పరిశోధనలూ ఎప్పటికప్పుడు వారు కృష్ణంగా పటించి జీరించుకొని వాటిని మన సంప్రదాయాలకు అనుగుణంగా అన్వయించి ప్రవర్తింపజేసి ఆదరించేవారు.

వారు కరుణాపూర్ణ హృదయులు. అప్పుడాలా ఎక్కువ అదోగతిలో ఉన్నవారు. పంచములు. మహాత్ముని హరిజనోద్యమానికిపూర్వం వాళ్ల సంగతి సరిగా పట్టించుకొన్నవారే లేరు. అంతకుముందే ఎప్పుడో నాగేశ్వరులు వారి స్వగ్రామమైన ఎలకుర్రులో రెండు యకరాల భూమిలో నాలుగు దూలాలతో ఇళ్లు తమస్వంత ఖర్చుతో నలబై కట్టించి వాటిని ఉచితంగా ఇచ్చారు. వారు స్థాపించిన శ్యామలాంబ పాఠశాలలో హరిజన విద్యార్థులకు ప్రవేశము వారే ముందు కల్పించారు. ఎంతమంది హరిజన విద్యార్థులకో వారు ద్రవ్యసహాయము చేసినారు. హరిజన ఎవతి గృహాలో గ్రంథాలయాలూ ఏర్పరచారు. బెజవాడలో హరిజన సభలేవి జరిగినా వారి దుర్గకళామందిరమిచ్చి అన్నిసర్దాట్లు చేసేవారు. ఎన్ని దేవాలయాలలోనో హరిజనప్రవేశాన్ని ముందుండి నడిపించారు. అస్పృశ్యతా నిర్మూలనము ప్రచారము చేసే "నిరుద్ధభారతము" అనే మంగిపూడి వెంకటశర్మగారి గ్రంథాన్ని తామే ప్రచురించి పరిచయ వాక్యము వ్రాశారు. అందులో ఇట్లా అన్నారు: "అతోబ్రహ్మకే సకల జనులు లును జాతిమతకుల భేధములు లేక సమానాధికారులు. హిందూమత పరమార్థమైన 'తత్త్వమసి' 'సర్వంఖల్విదం బ్రహ్మ' ఇత్యాది మహావాక్యార్థాలు విస్మరించితిమి." ప్రవృత్తి యందు సంచలనము జీవధర్మము. నిశ్చేష్టత విలయ మరణ చిహ్నము!" 1932లో ఆంధ్రరాష్ట్ర హరిజన సేవా సంఘము స్థాపింపబడినప్పుడు వారే మొదటి అధ్యక్షులైనారు. ఎన్నివేలు హరిజనోద్యమానికి వారిచ్చారో చెప్పలేము.

రాజకీయాలలో నాగేశ్వరులు మొదట మితవాది. కాని గాంధీజి రాజకీయరంగంలో అవతరించడముతో, వారికాయన సర్వాత్మనా అంకితులైనారు. 'ఉప్పుసత్యాగ్రహం'లో పాలొన్నారు. 60 ఏళ్ళు దాటిన తర్వాత రెండుసార్లు జైలులకు వెళ్లినారు. ఖద్దరు ఉద్యమానికి వేలు ఖర్చుచేశారు. ఆంధ్రరాష్ట్ర ఖద్దరు బోర్డుకు అధ్యక్షులుగా ఉండగా, ఆంధ్ర ఖద్దరు భారతదేశమంతటా వ్యాప్తి చెందినది. భారతజాతి ఐక్యతకు హిందీఅవసరమని హిందీ ఉద్యమానికి వారెంతో సహాయం చేశారు.

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము రావడానికి మూలసంధిని శ్రీ భాగ్‌పోక్కు వారు సాధించినదే. చెన్నపట్టణములో ఆంధ్రులకు పెద్ద అండగా ఉండి ఆంధ్రులకు స్థానబలము సంపాదించారు. ఆంధ్రరాజకీయ రంగంలో అంతఃకలహాలు పైకి పొక్కకుండా సరిసిపోయేట్లు చేసినది వారి ప్రభావమే.

వారికి మొదటినుంచీ ఆంధ్రదేశమంటే నిజాము రాష్ట్రములో అప్పుడుండిన భాగాలతోనే వారిచ్చే లెక్కలలో ఎప్పుడూ చెన్న రాష్ట్రములో రెండు కోట్ల మందీ, నిజాం రాష్ట్రములో 50 లక్షలమందీ ఆంధ్రులున్నారని గురు చేసే వారు.

అంతేకాదు. ఎక్కడెక్కడ ఎంతమంది ఇతర చోట్ల ఉన్నారో ఆంధ్రుల లెక్కలిచ్చేవారు. వారు రంగూను వెళ్ళినప్పుడు చేసిన ఉపన్యాసము వారికి ఆంధ్రులంటే ఎంత అభిమానమో, ఎక్కడెక్కడ ఎంత మంది ఉన్నారో ఎంత కుతూహలంగా తెలుసునో విశదము చేస్తుంది.

వారు కరుణాపూర్ణ హృదయులు. కనుకనే విశ్వదాత అని మహాత్ముని పిల్చినే ప్రపంచం పొందినారు. బాగా తెలిసిన శ్రీ అనంతపల్లి నారాయణరావుగారి మాటలు ఉదాహరిస్తాను:

"ఆంధ్రపత్రికి, భారతి, విజ్ఞాన సర్వస్వము, ఆంధ్ర గ్రంథమాల, ఆంధ్ర వాఙ్మయ సూచిక—వీటి మూలంగా వారు చేసిన అఖండ మయిన సేవను ఒక ఎత్తుగానూ, దాతలుగా అన్నదాతలుగా చేసిన సేవను ఒక ఎత్తుగానూ భావింపవలసి ఉంటుంది.

"పంతులుగారి దాతృత్వ స్వరూపాన్ని గ్రహించ దలచినట్లయితే మన దృష్టిని కాస్త బెజవాడలోని శ్రీ దుర్గా విలాసం హోటలుకు, చెన్నపట్టణములోని ఆంధ్రపత్రికా కార్యాలయము హోటలుకును తిప్పవలసి ఉంటుంది. బెజవాడలో పొద్దున పూటన చెన్నపట్టంలో పొయం త్రం పూటన పంతులుగారి దగ్గర నిలుచుంటే సరి, శాలువల కప్పుకొని కొందరు, ఖద్దరు టోపీలు పెట్టుకొని కొందరు, లాగూల వేసికొని కొందరు, పుస్తకాలు చేత బట్టుకొని కొందరు, కన్నీరు కారుస్తూ కొందరు, ఇళ్ళు కట్టుకుంటున్నామని, పెండ్లి చేసికొంటున్నామని, పుస్తకాలు అచ్చు వేసుకోవటానికి డబ్బు లేదనీ, శరణాలయాలకనీ, విద్యాలయాలకనీ, సంతర్పణలనీ, విదేశ ప్రయాణాల కనీ, పుణ్యక్షేత్రాలకనీ, స్కూలు జీతాల కనీ, ఇలా విధంగా మరి ఎందరో నున్నూ, లోకంలో ఎన్ని తరగతుల అవసరాలు కష్టాలు, దుఃఖాలు, సుఖాలు ఉన్నవో అన్నితరగతుల మనుషులునూ కనబడేవారు. ఎవరో అదృష్టహీనులు తప్ప ప్రతిమనిషీ అప్పుడు వందలుగాని ఖజానాలో ఉండే నిల్వను బట్టి వదులు వందలు పట్టుకొని పోనివారు లేరు. ఇవ్వటం అంటేను, భోజనం పెట్టడం అంటేను, పంతులు గారికి ఒక విధమైన సంతోషము. ఆ ఇవ్వటంలో ఒక పొర్మ లేదు. ఒక నిర్మయము లేదు. తడుముకోవడము లేదు. సందేహించడము లేదు. ఆ రావడము, ఆ ఇవ్వడము అంతా ఒక మహాప్రవాహము."

వారే ఒక చిత్రమైన అనుభవము చెప్పినారు: పంతులుగారు ఇంటికి వెళ్ళుతుంటే ఒక ఖద్దరువాలా వచ్చి కుర్చీలో కూర్చుండి వారిని నిలవ చేసి డబ్బు అడుగగా లేవు రమ్మన్నారుట. "రేపు ఎవరు వస్తారయ్యా, నాకు ఇదేవనా, ఆ ఇచ్చేదేదో ఇప్పుడే పారవెయ్యరాదూ—పోతాను"అని ధాష్టీకం చేసే వారు ఇంటి ఖర్చుకు తీసుకొని పోతున్న డబ్బు ఇస్తూ, "క్షమించండి!" అని మరి మాటాడక వెళ్లిపోయినారట. ఇది తలచుకొన్నప్పుడు రోమ హర్షము కలుగుతుంది.

వారి కుమార్తె వివాహ సందర్భంలో పెద్దలకు వెండి కొబ్బరికాయలు, గుప్పెళ్లలో రూపాయలు ఇచ్చినారట. అప్పుడు వారు వాడిన ఖద్దరులో ఆంధ్రదేశంలో ఉన్న ఖాదీ భాండాగారంలో ఉన్న ఖద్దరంతా ఖర్చయిపోయిందట.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు ఇన్ని చిల్లర దానాలు చేసే కంటే ఏదో ఒకదానికి చేస్తే శాశ్వతంగా ఉంటుందని సూచించగా పంతులుగారి రిచ్చిన జవాబిది:

"అదేమో కాని పెద్ద దానాలు చేయువద్దని కాదు. లక్షల పెద్ద దానాల కంటె ఈ చిన్నవే బీదల కందుతవి. ఎక్కువ బాధా నివారణము కూడాను. నాకిదే సంతోషం. ఎదట ఎంత మందో బాధపడుతుంటే అది నివారించకదేనికో అక్కలు ఇయ్యడం నాకు అంత నచ్చలేదు!"

అదీ వారి దాతృత్వ లక్షణం. వారు చాలా చాలా పెద్ద దానాలు కూడ చేశారు. అప్పులకు వడ్డీలకు భయపడకుండా దీన జనోద్ధరణకు శక్తి కొలది దానాలు చేశారు.

వారు మాటి మాటికి ఉపదేశించినది త్యాగం. వారు ఆంధ్రులకు ప్రసాదించిన సమన్వయము. ప్రపంచంలో ఆంధ్రులన ఇంతమాత్రంగా తలెత్తుకుని తిరుగుతున్నామంటే అది ముఖ్యంగా నాగేశ్వరుల సర్వతోముఖ కృషి ఫలమే. ఎవరు కోరుకోన్నట్టు ఆంధ్రులము విజ్ఞాన శక్తిసంపన్నులమై భారత భూమిని పవిత్రము చేసి విశ్వ కల్యాణానికి దోహదము చేస్తాము కాక! విశ్వదాత, దేశోద్ధారకుడు, కళాప్రపూర్ణుడు అయిన ఈ మహాపురుషుడు 1938 చైత్రశుద్ధ ద్వాదశినాడు పరమ పదించారు.

వారి స్మృతి చిహ్నంగా విగ్రహం ప్రతిష్టిస్తున్నాము. అన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయాల్లోను పతకాలు ఇవ్వబోతున్నాము. ఆంధ్రుల కెవ్వరికి ఇంతవరకు ప్రాప్తించని గౌరవమును భారతప్రభుత్వము ప్రత్యేక స్టాంపు వేసి చేస్తున్నది. మనము అంతట వారి శతవార్షిక జయంతి ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నాము. వారి ఆశయాలు సిద్ధించడానికి మనము శక్తికొలది సాధన చేయడమే వారికి ఆనందము కలిగిస్తుంది.

తాజా వార్త:

మరల లిట్‌క్విజ్ నెం. 38 పోటికి ఒక్క ఆన్ కరెక్ట్ యెంట్రీ కూడా అందలేదు ఒక్క తప్పుతో పంపిన విజేతలకు మొదటి బహుమతి పంచబడును. తేది 29-9-68 లిట్‌క్విజ్ వీక్లీలో ప్రైజ్-లిస్టు ప్రచురింపబడును.

లిట్ క్విజ్ నెం. 39 - 18 క్లూలు

1. ఏదైనా మంచి ఉద్దేశం/ఆచారం సహితం జగత్తును భక్షపరుస్తుంది అనేలంశం పట్టి కవితా కల్పనకాదు. దాని నిజంగా ఒక యదార్థ వివరణం.

2. శిక్షణ సన్యసంఘటిత జీవనం యొక్క మూల పరతులలో నొకటి.

3. దయ / సహనం లేకుండా ఏ నైతికత వుండదు, ఏ ధర్మము వుండదు, ఏ ప్రేమ వుండదు.

4. శంక నిజమైన జ్ఞానమును నష్టపరచును మరి అహంకారం అసత్యమైన విశ్వాసమును / సహనమును కలిగించును.

5. మానవ సమస్యలన్నీ ఆమూలంగా సాంస్కృతికం / నైతికం అయివుంటాయి.

6. జగత్తు విల్యాలకు చాలా గొప్పగా పెరిగిపోయింది: కనుక మనకు సాధ్యమైతే ఒక లక్షణ మాత్రమైనా మనం, మనలను మోసగించ/చిక్కులోబడ చేయజాలము, అట్లు చేయరాదుకూడ.

7. దేశయొక్క భాగ్యం / ఆర్థిక క్రమంతో ఎవరినీ జూద మాడనీయరాదు

8. శిక్షణ ధర్మంయొక్క మొదటి సూత్రం విన్రమత మరియు ఆత్మసంయమం అయి వుండవలెను.

9. ఒక సర్వమానవ్య వారసత్వపొక్కు/భాష ఐక్యతకు ఒక బలవత్తరమైన శక్తియై వుంటుంది.

10. మానవత్వం విన్రమతగా నుండుటకు ఒకరు తనకు కలిగినది అన్యుల సేవలో వినియోగ పరచవలసి వుంటుంది.

11. వైజ్ఞానికుల మరియు విద్వాంసుల సఫల సిద్ధి ఒక కొత్త సాంస్కృతిని మరియు కొత్త మానవత/నైతికతను సమర్పిస్తుంది.

12. మానవుని విశిష్టత అతని ఆదర్శవాద బుద్ధి వాదత్వమును బట్టి వుంటుంది.

13. భారతదేశం వంటి అభివృద్ధి బొందని దేశంలో నిశ్చిత ప్రాధాన్యతతో మరియు నిర్మిత మరియు సూత్రాకార మూలాధారంతో యోజనలు నియమించుట అవశ్యకం/అవ్యవహారికం అగుచున్నది.

14. సామాజిక నైతిక/సురక్ష మార్పులు సమయానుకూలంగా అవశ్యకతను బట్టి మారుతూ వుండే మార్పులు ఎడతెగక కొనసాగుతూనే వుంటాయని, అమాయకపు సామాన్య జనులకు విశద పడుట దుర్లభం.

15. సత్యం మరియు పుణ్యం శుద్ధత మూలాధారపు నైజగుణములు! న్యాయం మరియు కృప మూలాధారపు సామాజిక గుణములు.

16. రాజనీతి/లాభం ముఖ్య లక్ష్యం, అయి వుండేచోట అసలైన మానవతా విచారణ మరియు మూల్యం పుణ్యభూమిలో పరోక్షమున త్రోసివేయబడును.

17. వైజ్ఞానికాన్వేషణయందు వైషమ్యము లేక పక్షపాతము/దురభిప్రాయముకు తావులేదు.

18. జగత్తు మూఢనిశ్వాస / సంశయ తంత్రులతో చుట్టబడియున్నది.

15 భాషలు 110 ఏజెంట్లు 200 పత్రికలలో ప్రకటనలు అఖరు ముగింపు తేది: 2-10-68.

సొల్యూషన్ ఆంధ్రపత్రిక: 6-10-68

* సొలూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, సంతి అడ్రసు గల కార్డున వెంటనే పంపవలెను.

* లిట్‌క్విజ్ నిక్కి 8 పంచికలకు రు. 2/- పంపవలెను.

LitQuiZ No. 39 — Rs. 41,000
FIRST PRIZE Rs. 21000 | RUNNERS-UP UP TO 4 ERRORS Rs. 10,000 | CHARITY - Rs. 1000
MiNiQuiZ (A) ALL CORRECTS ONLY Rs. 2,500
MiNiQuiZ (B) UP TO 2 ERRORS Rs. 6,500 EVERY ALL CORRECT WILL GET A LATEST MODEL DOLPHIN'S BARREL TRANSISTOR

లిట్ క్విజ్ నెం. 39 అధికార ఎంట్రీ ఫారము

అఖరు ముగింపు తేదీ 2-10-68 బుధవారం

ADDRESS: LITQUIZ No 39 ALANKAR, BALARAM STREET BOMBAY-7. (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొటే చేయండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టి చేయండి. (3) ఎంట్రీలు మనుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M O రసీద లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 39, బొంబాయి-7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1	Re 1		2	Re 1		3	Re 1		4	Re 1	
1	CAUSE	CUSTOM	1	CAUSE	CUSTOM	1	CAUSE	CUSTOM	1	CAUSE	CUSTOM
2	CIVILISED	ORGANISED	2	CIVILISED	ORGANISED	2	CIVILISED	ORGANISED	2	CIVILISED	ORGANISED
3	COMPASSION	COURAGE	3	COMPASSION	COURAGE	3	COMPASSION	COURAGE	3	COMPASSION	COURAGE
4	CONFIDENCE	COURAGE	4	CONFIDENCE	COURAGE	4	CONFIDENCE	COURAGE	4	CONFIDENCE	COURAGE
5	CULTURAL	MORAL	5	CULTURAL	MORAL	5	CULTURAL	MORAL	5	CULTURAL	MORAL
6	DECEIVE	INVOLVE	6	DECEIVE	INVOLVE	6	DECEIVE	INVOLVE	6	DECEIVE	INVOLVE
7	DESTINY	ECONOMY	7	DESTINY	ECONOMY	7	DESTINY	ECONOMY	7	DESTINY	ECONOMY
8	EDUCATION	RELIGION	8	EDUCATION	RELIGION	8	EDUCATION	RELIGION	8	EDUCATION	RELIGION
9	HERITAGE	LANGUAGE	9	HERITAGE	LANGUAGE	9	HERITAGE	LANGUAGE	9	HERITAGE	LANGUAGE
10	HUMAN	HUMBLE	10	HUMAN	HUMBLE	10	HUMAN	HUMBLE	10	HUMAN	HUMBLE
11	HUMANITY	MORALITY	11	HUMANITY	MORALITY	11	HUMANITY	MORALITY	11	HUMANITY	MORALITY
12	IDEALISM	RATIONALISM	12	IDEALISM	RATIONALISM	12	IDEALISM	RATIONALISM	12	IDEALISM	RATIONALISM
13	IMPERATIVE	IMPRACTICAL	13	IMPERATIVE	IMPRACTICAL	13	IMPERATIVE	IMPRACTICAL	13	IMPERATIVE	IMPRACTICAL
14	MORALITY	SECURITY	14	MORALITY	SECURITY	14	MORALITY	SECURITY	14	MORALITY	SECURITY
15	PIETY	PURITY	15	PIETY	PURITY	15	PIETY	PURITY	15	PIETY	PURITY
16	POLITICS	PROFIT	16	POLITICS	PROFIT	16	POLITICS	PROFIT	16	POLITICS	PROFIT
17	PREFERENCE	PREJUDICE	17	PREFERENCE	PREJUDICE	17	PREFERENCE	PREJUDICE	17	PREFERENCE	PREJUDICE
18	SUPERSTITION	SUSPICION	18	SUPERSTITION	SUSPICION	18	SUPERSTITION	SUSPICION	18	SUPERSTITION	SUSPICION

SEND FIRST TWO COUPONS & ENTER MiNiQuiZ (A) FREE — No. 39 — SEND FOUR COUPONS & ENTER BOTH MiNiQuiZ (A & B) FREE

MiNiQuiZ (A) — 6 clues FREE COUPON

CAUSE	CUSTOM
CIVILISED	ORGANISED
COMPASSION	COURAGE
CONFIDENCE	COURAGE
CULTURAL	MORAL
DECEIVE	INVOLVE

MiNiQuiZ (B) — 12 clues FREE COUPON

DESTINY	ECONOMY	IMPERATIVE	IMPRACTICAL
EDUCATION	RELIGION	MORALITY	SECURITY
HERITAGE	LANGUAGE	PIETY	PURITY
HUMAN	HUMBLE	POLITICS	PROFIT
HUMANITY	MORALITY	PREFERENCE	PREJUDICE
IDEALISM	RATIONALISM	SUPERSTITION	SUSPICION

39 (AP) CAPITAL LETTERS

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ డిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/-. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/-. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కాల్కు జతపరుస్తున్నాను. వాటి నెం.....

NAME .....

ADDRESS .....

.....

ఈ భాగ పొమును కత్తిరించి పంపవలెను

లిట్ క్విజ్ నెం. 36 బహుమతులన్నియు పంపబడినవి.

No. 39: 18 CLUES

1. That even a good **Cause / Custom** corrupts the world is no mere poetic fancy but a true statement of fact indeed.
2. Education is one of the basic conditions of **Civilised / Organised** life.
3. Without **Compassion / Courage** there is no morality, no religion, no love.
4. Doubt destroys true perception, whereas pride produces false **Confidence / Courage.**
5. All human problems are basically **Cultural / Moral.**
6. The world has grown much too old for child's play; we cannot and ought not to **Deceive / Involve** overselves a moment too long if we can help it.
7. Nobody should be allowed to gamble with the country's **